సూర్య www.suryaa.com 18 వ వసంతంలోకి ...

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...

APPSC,TSPSC
పోటీపరీక్షల గైడెన్స్
నిపుణులైన అధ్యాపకులతో నాణ్యమైన మెటీరియల్
కరెంట్ అఫైర్స్
నమూనా ప్రశ్నాపత్రాలు
విద్యా ఉద్యోగ సమాచారం
'సూర్య' ఆన్‌లైన్ఎడిషన్
www.suryaepaper.com చూడండి.

visit us @ http://epaper.suryaa.com
సంపుటి 18 | సంచిక 180
బుధవారం | 23 ఏప్రిల్ 2025 | విజయవాడ | పేజీలు 8+8 | వెల: రూ. 6.50
Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

అనుగ్రహం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం : ఉత్తరాయణం - వసంత ఋతువు, చైత్ర బహుళ దశమి ను.11.50, ధనిష్ఠ ఉ.7.42 వరకు, వర్జ్యం మ.2.40 నుంచి 4.13 వరకు
రాహుకాలం మ.12.00 నుంచి 1.30 వరకు దుర్ముహూర్తం ఉ.11.39 నుంచి 12.27 వరకు

## సౌదీలో ప్రధాని మోడీకి
# 'జెట్స్' స్వాగతం

● ఫైటర్ జెట్స్ యుద్ధ విమానాలతో సాదర ఆహ్వానం ● విన్యాసంలో పాల్గొన్న రాయల్ సౌదీ ఎయిర్‌ఫోర్స్‌కు చెందిన ఎఫ్-15 విమానాలు ● మూడు రోజుల పాటు సాగనున్న భారత ప్రధాని సౌదీ పర్యటన ● ఇప్పటికే ఇరు దేశాల నడుమ బలమైన వ్యూహాత్మక భాగస్వామ్యం ● ప్రాంతీయ శాంతి, శ్రేయస్సు, భద్రత మరియు స్థిరత్వాన్ని పాగిస్తామన్న మోడీ

ప్రధాని నరేంద్రమోడీ మంగళవారం సౌదీ అరేబియా పర్యటనకు వెళ్లారు. ఈ సందర్భంగా అరుదైన సందర్భం చోటుచేసుకుంది. ఎన్నడూ లేనివిధంగా ఆ దేశం మోడీని ప్రత్యేకంగా స్వాగతించింది. మోదీ ప్రయాణిస్తున్న విమానం సౌదీ అరేబియా గగనతలంలోకి ప్రవేశించగానే.. రాయల్ సౌదీ ఎయిర్‌ఫోర్స్‌కు చెందిన ఎఫ్-15 విమానాలు దానిని అనుసరించి, సగౌరవంగా స్వాగతించాయి. దీనికి సంబంధించిన వీడియోను విదేశాంగశాఖ షేర్ చేసింది. రెండు దేశాల మధ్య రక్షణ సహకారాన్ని మరింత బలోపేతం చేసుకునే దిశగా అడుగులు పడతాయని ఈ ఆత్మీయ స్వాగతం చాటుతోంది.


6 లో

## ఉగ్రవాదుల పాశవిక చర్య


● పహల్గామ్‌లో పర్యాటకులపై ఉగ్రవాదుల దాడి ● ఐబీ అధికారి మనీష్ రంజన్ మృతి ● ఘటనలో 27 మంది మృతి, 20 మంది పరిస్థితి విషమం ● లష్కరే తోయిబా సంస్థకు అనుబంధంగా పనిచేస్తున్న టీఆర్‌ఎఫ్!


6 లో

## కేంద్ర మంత్రులతో చంద్రబాబు
# వరుస భేటీలు

రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రాజెక్టులకు సాయం అందించాలని కోరిన సీఎం

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఢిల్లీలో పలువురు కేంద్ర మంత్రులతో భేటీ అయ్యారు. రాష్ట్రానికి సంబంధించిన పలు ప్రాజెక్టులు, కేంద్ర పథకాలపై కేంద్ర మంత్రులతో మంగళవారం చర్చించారు. విదేశీ పర్యటన ముగించుకుని సోమవారం రాత్రి ఢిల్లీ చేరుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబు...నలుగురు కేంద్ర మంత్రులతో భేటీ అయ్యి పలు అంశాలపై చర్చించారు.


2 లో

## లాభాల్లో స్టాక్ మార్కెట్‌లు



● మార్కెట్లను ముందుండి నడిపించిన బ్యాంకింగ్ స్టాక్స్, ఎఫ్‌ఎంసీజీ ● 187 పాయింట్లు లాభపడ్డ సెన్సెక్స్ ● 41 పాయింట్లు పెరిగిన నిఫ్టీ

## పార్లమెంటే సుప్రీం


6 లో

● బిల్లుల ఆమోదం విషయంలో రాష్ట్రపతికి కూడా గడువు విధించాలన్న సుప్రీంకోర్టు ● వక్ఫ్ బోర్డు బిల్లుపై కూడా కీలక వ్యాఖ్యలు ● రాజ్యాంగపరమైన విషయాల్లో ప్రజాప్రతినిధులదే అంతిమ నిర్ణయమన్న ఉప రాష్ట్రపతి

## తెలంగాణలో ఇంటర్
# ఫలితాలు విడుదల


3 లో

● ఫలితాలను విడుదల చేసిన డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ● ఇంటర్ ఫస్టియర్ ఫలితాల్లో 66.89 శాతం ఉత్తీర్ణత ● సెకండియర్లో 71.37 శాతం ఉత్తీర్ణత

## లోకల్ బాడీ ఎమ్మెల్సీ
# ఎన్నికకు ఏర్పాట్లు పూర్తి


3 లో

హైదరాబాద్ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు పూర్తి నేడు 8 గంటల నుంచి సాయంత్రం 4 వరకు పోలింగ్

## పకడ్బందీగా
# భూభారతి



● ధరణితో నష్టపోయిన రైతులందరికీ న్యాయం ● చందంపేటను పైలెట్ మండలంగా ఎంపిక చేస్తాం ● మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

వివరాలు-3లో

## బ్రోకర్ల వలలో పడి యువత
# మోసపోవద్దు

● బ్యాంకాక్‌లో ఉద్యోగాలిప్పిస్తామని ఎర ● సైబర్ నేరగాళ్ల వలలో థాయ్ లాండ్‌లో బందీగా రంగారెడ్డి యువత ● కేంద్ర మంత్రి బండి సంజయ్ జోక్యం ● 4 మంది బందీలకు విముక్తి ● త్వరలోనే మరికొందరిని రప్పిస్తామన్న బండి సంజయ్


3 లో

బ్యాంకాక్‌లో మంచి ఉద్యోగం ఇప్పిస్తామని ఆశ చూపి మయన్మార్ కేంద్రంగా సైబర్ ఫ్రాడ్ కేఫ్ లో బందీలుగా మారి బలవంతంగా సైబర్ వెట్టిచాకిరికి గురవుతున్న తెలంగాణకు చెందిన యువతకు విముక్తి లభించింది.

## నిరాధార ఆరోపణలు
# సహించం

వింగ్ కమాండర్ కేసుపై సిద్ధరామయ్య

తనపై కొందరు వ్యక్తులు దాడి చేశారని భారత వైమానిక దళానికి చెందిన వింగ్ కమాండర్ ఆరోపించిన విషయం తెలిసిందే.


6 లో


## శనివారం పోప్ ఫ్రాన్సిస్
# అంత్యక్రియలు


6 లో

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

## అంతా ఇంతే!



అమిత్ షాజీ, ఛత్తీస్‌గఢ్ కాదు జమ్మూ మీద దృష్టి పెట్టండి

## దేశవ్యాప్త కులగణనకై చేపట్టిన
# ఆమరణ దీక్ష విరమణ

● కార్యక్రమంలో పాల్గొన్న విపక్ష నేతలు ● దీక్ష విరమింప చేసిన బీపీ మండల్ మనవడు సూరజ్ మండల్ ● హాజరైన కాంగ్రెస్ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ● కుల గణన సాధించే వరకు పోరాడుతాం ● బీసీ ఆజాది ఫెడరేషన్ అధ్యక్షుడు జక్కని సంజయ్, బత్తుల సిద్ధేశ్వర్ పటేల్

దేశవ్యాప్తంగా కుల గణన చేపట్టాలని, తెలంగాణ బీసీ బిల్లును తొమ్మిదో షెడ్యూల్లో చేర్చాలని డిమాండ్ చేస్తూ గత 22 రోజులుగా ఢిల్లీలో బీసీ ఆజాది ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్న బత్తుల సిద్దేశ్వర్ ఆరోగ్యం క్షీణించింది, మంగళవారం తెలంగాణ భవన్ వద్ద బీసీ అజాది ఫెడరేషన్ జాతీయ అధ్యక్షులు జక్కని సంజయ్ కుమార్ అధ్యక్షతన దీక్ష విరామ సదస్సు జరిగింది.



7 లో

## కసిరెడ్డి ఎవరు?


2 లో

● అతను చేసిన మద్యం స్కాం వివరాలేమిటి? ● జగన్‌తో అతనికున్న బంధుత్వంపై ఆరా ● ప్రభుత్వానికి ఎలా నష్టం కలిగించారు ● ఇదే ప్రస్తుతం రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్

## అపార్ట్‌మెంట్లు, మాల్స్‌ను
# తనిఖీ చేయాలి

● ఎన్‌ఓసికి విరుద్ధంగా నిర్మాణాలు ఉంటే చర్యలు తప్పవు ● గ్రామాల్లో, పట్టణాల్లో అగ్నిప్రమాద నివారణ కమిటీలు ఏర్పాటు చేయాలి ● కమిటీల వారితో కనీసం మూడు నెలలకు ఒక సారి సమీక్ష సమావేశాలు నిర్వహించాలి ● రాష్ట్ర హోమ్, విపత్తు నిర్వహణ శాఖమంత్రి అనిత

రాష్ట్రవ్యాప్తంగా అగ్నిప్రమాదాలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని, వేసవి కాలంలో అగ్నిమాపక శాఖ సిబ్బంది మరింత అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర హోం, విపత్తు నిర్వహణ శాఖ మంత్రి వంగలపూడి అనిత చెప్పారు.


2 లో

# 3.5 ఎకరాలకు అధిక రేటు... ఒకో ఎకరాకు రూ.1.50 కోట్లు





ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి ఉర్సా...ఇప్పుడు ఏపీలో చర్చగా మారిన పేరు. రాజకీయ రచ్చ సాగుతున్న పేరు. తాజాగా జరిగిన మంత్రివర్గ సమావేశంలో ఈ ఉర్సా సంస్థ పెట్టుబడులకు ఆమోదం లభించింది. ప్రభుత్వం భూములు కేటాయించింది. అయితే, ఉర్సా సంస్థ పెట్టుబడులు... ప్రభుత్వ ప్రోత్సాహకాల గురించి పెద్ద ఎత్తున వ్యతిరేక ప్రచారం సాగుతోంది. ప్రభుత్వం అసలు ఈ సంస్థ పూర్వా పరాలు తెలుసు కోకుండానే ఆమోదం ఇచ్చిందా. కేశినేని నాని ఆరోపణల్లో నిజం ఉందా. అసలు ఈ ఉర్సా సంస్థ ఎవరిది. తెలుగు రాష్ట్రాల్లో వారి లక్ష్యం ఏంటి. తెర వెనుక ఏం జరుగుతోంది..

**ఉర్సాపై విష ప్రచారం :** ఏపీ వాణిజ్య నగరం విశాఖ తీరాన్ని ఐటీ సిటీగా మార్చేందుకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోంది. ఇందులో భాగంగా టీసీఎస్ కు ప్రభుత్వం అతి తక్కువ ధరకే భూములు కేటాయించింది. దీని ద్వారా ఐటీ ఆధారిత పరిశ్రమలను ఆహ్వానించటం అసలు లక్ష్యం. అందులో భాగంగానే ఏపీలో రూ 5,728 కోట్ల పెట్టుబడి తో ఉపాధి కల్పించేందుకు అమెరికా బేస్ట్ కంపెనీ ఉర్సా క్లస్టర్స్ ఏపీ ప్రభుత్వంతో చర్చలు చేసింది. ఈ సంస్థ ప్రతిపాదనల మేరకు ప్రభుత్వం అన్నీ పరిశీలన చేసిన తరువాత ఐటీ పార్కులో 3.5 ఎకరాలు, కావులుప్పాడ వద్ద 56.36 ఎకరాలు భూములు ఇచ్చేలా నిర్ణయం తీసుకుంది. ఇప్పుడు ఈ సంస్థ గురించి వైసీపీతో పాటుగా మరి కొంత మంది ప్రచారం మొదలు పెట్టారు. సంస్థ పూర్వా పరాలు తెలియకుండా ఈ తరహా ప్రచార జోరు పెంచారు. తాము ఎకరా భూమిని 99 పైసలకు కొనుగోలు చేయలేదని, 3.5 ఎకరాలకు ఎకరం చొప్పున రూ.1.5 కోట్లు, మిగతా 56 ఎకరాలకు ఎకరానికి రూ.50 లక్షలు చెల్లించేందుకు ముందుకొచ్చామని ఉర్సా సహ వ్యవస్థాపకులు సతీష్ అబ్బూరి క్లారిటీ ఇచ్చారు.ఇక తమ సంస్థను స్థాపించే సమయంలో ఇండస్ట్రీ నిపుణులు పలువురు సర్టిఫై చేశారని, అదే సమయంలో ప్రభుత్వ సంస్థలు కూడా అన్ని గైడ్ లైన్స్ సక్రమంగా ఉన్నాయా లేదా అని చెక్ చేశాకే అనుమతులు ఇచ్చిందన్న విషయాన్ని గుర్తు చేశారు. తమ కంపెనీ డొల్ల కంపెనీ కాదని చెబుతూ వారి టీమ్ గురించి సతీష్ అబ్బూరి విడుదల చేసిన ప్రెస్ నోట్‌లో వివరించారు.

# కేంద్ర మంత్రులతో చంద్రబాబు వరుస భేటీలు

### రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రాజెక్టులకు సాయం అందించాలని కోరిన సీఎం





ఢిల్లీ, ఏప్రిల్ 22 :- ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఢిల్లీలో పలువురు కేంద్ర మంత్రులతో భేటీ అయ్యారు. రాష్ట్రానికి సంబంధించిన పలు ప్రాజెక్టులు, కేంద్ర పథకాలపై కేంద్ర మంత్రులతో మంగళవారం చర్చించారు. విదేశీ పర్యటన ముగించుకుని సోమవారం రాత్రి ఢిల్లీ చేరుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబు...నలుగురు కేంద్ర మంత్రులతో భేటీ అయ్యి పలు అంశాలపై చర్చించారు. ముందుగా కేంద్ర జల్ శక్తి మంత్రి సి.ఆర్.పాటిల్ తో భేటీ అయిన చంద్రబాబు జల్ జీవన్ మిషన్ పథకానికి కేంద్ర నిధుల మంజూరుపై చర్చించారు. కేంద్ర పథకమైన జల్ జీవన్ మిషన్ ను రాష్ట్రంలో విస్తృతస్థాయిలో ఉపయోగించుకోవాలని భావిస్తున్న ముఖ్యమంత్రి....ఈ పథకానికి నిధుల విడుదలపై కేంద్ర మంత్రితో చర్చించారు. అదే విధంగా రాష్ట్రాన్ని కరువు రహితంగా మార్చేందుకు ప్రతిపాదించిన పోలవరం-బనకచర్ల లింక్ ప్రాజెక్టుపైనా కేంద్ర జలశక్తి మంత్రికి వివరించి...ఈ ప్రాజెక్టుకు సాయం చేయాలని కోరారు. ఈ ప్రాజెక్టు పూర్తి చేస్తే కలిగే ప్రయోజనాలు ముఖ్యమంత్రి కేంద్ర మంత్రికి వివరించారు. అదే విధంగా కేంద్ర అటల్ భూజల్ యోజన్ కార్యక్రమంపై భేటీలో చర్చించారు. భూగర్భ జలాల వృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను వివరించిన సిఎం...ఈ కార్యక్రమానికి నిధులు మంజూరు చేయాలని కోరారు. అనంతరం న్యాయ శాఖా మంత్రి అర్జున్ రామ్ మేఘవాల్ తో ముఖ్యమంత్రి సమావేశం అయ్యారు. కర్నూలులో హై కోర్టు బెంచ్ అంశంపై ఆయనతో చర్చించారు. బెంచ్ ఏర్పాటుకు అవసరమైన కార్యాచరణ అమలు చేసి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం వాణిజ్య, పరిశ్రమల శాఖా మంత్రి పీయూష్ గోయల్ తో భేటీ అయిన ముఖ్యమంత్రి చంద్రబాబు...అమెరికా సుంకాల కారణంగా రాష్ట్రంలో ఆక్వా రంగంలో నెలకొన్న సమస్యలపై చర్చించారు. భారతదేశ సీ ఫుడ్స్ పై విధించిన 26 శాతం సుంకాలు ఏపీలోని ఆక్వా రంగానికి తీవ్ర నష్టం చేస్తున్నాయని సిఎం వివరించారు. ఈ విషయంలో అమెరికాతో చర్చించి ఆక్వా రైతులు నష్టపోకుండా చూడాలని కోరారు. దీని కోసం తీసుకోవాల్సిన స్వల్ప కాలిక, మధ్యస్థ, దీర్ఘకాలిక చర్యల గురించి పలు ప్రతిపాదనలు సూచించారు. అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబు కేంద్ర హోం మంత్రి అమిత్ షాతో భేటీ అయ్యారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న పలు కార్యక్రమాలను అమిత్ షాకు సీఎం చంద్రబాబు వివరించి మద్దతుగా నిలవాలని కోరారు. ఈ భేటీ లలో కేంద్ర మంత్రులు కింజరావు రామ్మోహన్ నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్, ఎంపీలు పాల్గొన్నారు.

## నేను మద్యం కుంభకోణంలో విజిల్ బ్లోయర్



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : వైసీపీ మాజీ ఎంపీ, రాజకీయాల నుంచి తప్పుకుని వ్యవసాయం చేసుకుంటానంటూ ప్రకటించి తాజాగా తిరిగి రాజకీయాలు మాట్లాడుతున్న విజయసాయిరెడ్డికి ఇవాళ పెద్ద ఎదురుదెబ్బ తగిలింది. ఇన్నాళ్లూ తన మాజీ పార్టీ వైసీపీలో కోటరీ రాజకీయాలపైనే విమర్శలు ఎక్కుపెడు తున్న ఆయన మద్యం కుంభకోణం విషయంలో తాను విజిల్ బ్లోయర్ గా వ్యవహరిస్తానంటూ ప్రకటించారు. మద్యం స్కాంలో మిగిలిన నిందితుల బట్టలు విప్పేందుకు సహకరిస్తానన్నారు. ఈ ప్రకటనపై వైసీపీతో పాటు టీడీపీ కూడా మండిపడ్డాయి. విజయసాయిరెడ్డి మద్యం కుంభకోణంలో పేర్లన్నీ బయటపెడతానంటూ చేస్తున్న హెచ్చరికలపై వైసీపీ నేత అంబటి రాంబాబు ఇవాళ తీవ్రంగా స్పందించారు. తమ పార్టీ నుంచి బయటకు వెళ్ళిన విజయసాయిరెడ్డి ఇప్పుడు చంద్రబాబు చేతుల్లో ఉన్నారని అంబటి ఆరోపించారు. అందుకే ఆయన అలా మాట్లాడుతున్నారన్నారు. మూడున్నరేళ్ళ పదవీకాలాన్ని విజయసాయిరెడ్డి వదులుకున్నారని, కూటమి కోసం తన పదవిని వదిలేశారని గుర్తుచేశారు. కూటమికి లాభం చేసే నిర్ణయం తీసుకున్నారన్నారు. ఇలాంటి వ్యక్తి మాటలకు, సాక్ష్యాలకు విశ్వసనీయత ఏముంటుందన్నారు. వారి మాటలకు, వాదనలకు విలువ ఏముంటుందని ప్రశ్నించారు.

## విద్యుత్ రంగం బలోపేతానికి
# తక్షణ ఆర్థిక సాయం అవసరం



విజయవాడ: ఆంధ్రప్రదేశ్ విద్యుత్ రంగం బలోపేతానికి ఆర్థికంగా సాయం చేయాలని ఏపీ విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ కేంద్రాన్ని కోరారు. విద్యుత్ శాఖ మంత్రుల సమావేశానికి హాజరైన కేంద్ర విద్యుత్ శాఖ సహాయ మంత్రి శ్రీపాద యస్సో నాయక్ కు మెమోరాండాన్ని అందజేశారు. ఏపీ పెద్ద ఎత్తున పునరుత్పాదక విద్యుత్ ను ప్రోత్సహిస్తోందని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ తెలిపారు. రాష్ట్రంలో ఉత్పత్తి చేస్తున్న పునరుత్పాదక ఇంధన మౌలిక సదుపాయాల కోసం గ్రీన్ ఎనర్జీ కారిడార్ ప్రాజెక్టుకు తక్షణ ఆర్థిక సాయం కేంద్రం అందించాలని కోరారు. జాతీయ క్లీన్ ఎనర్జీ లక్ష్యాలకు అనుగుణంగా పునరుత్పాదక విద్యుత్ ను జాతీయ గ్రిడ్ కు సమర్థవంతంగా కలిపేందుకు గ్రీన్ ఎనర్జీ కారిడార్ ఎంతో కీలకమని కేంద్ర మంత్రికి మంత్రి గొట్టిపాటి వివరించారు. అంతేగాకుండా రాష్ట్రంలో రెన్యూవబుల్ ఎనర్జీ మేనేజ్మెంట్ జోన్ () ఏర్పాటు కోసం సమగ్ర ఆర్థిక, సాంకేతిక సహకారం అవసరమని పేర్కొన్నారు. ద్వారా గ్రీన్ ఎనర్జీ వనరుల అంచనా, షెడ్యూలింగ్, గ్రిడ్ నిర్వహణను మెరుగుపరచగలమని విశ్వాసం వ్యక్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఉత్పత్తి అవుతున్న పునరుత్పాదక విద్యుత్ వినియోగాన్ని గణనీయంగా మెరుగుపరచవచ్చని మంత్రి వివరించారు. ఆంధ్రప్రదేశ్‌కు వ్యూహాత్మకంగా ఎంతో ప్రాధాన్యత కలిగిన ఎన్.పీ కుంట సోలార్ పార్క్ నుంచి ఉత్పత్తి అయ్యే పునరుత్పాదక విద్యుత్ పై జనరల్ నెట్‌వర్క్ యాక్సెస్ () ఛార్జీల నుండి మినహాయించాలని కేంద్ర మంత్రి నాయక్ కు మంత్రి గొట్టిపాటి విజ్ఞప్తి చేశారు. ఈ పార్క్ ద్వారా ఉత్పత్తి అయ్యే విద్యుత్.. వినియోగదారులకు అందుబాటు ధరలో ఉండాలంటే మినహాయింపు అత్యంత అవసరమని మంత్రి గొట్టిపాటి వివరించారు. మంత్రి గొట్టిపాటి రవి కుమార్ పేర్కొన్న వివిధ అంశాలపై కేంద్ర విద్యుత్ శాఖ మంత్రి సానుకూలంగా స్పందించారు.

# కసిరెడ్డి ఎవరు?



- అతను చేసిన మద్యం స్కాం వివరాలేమిటి?
- జగన్‌తో అతనికున్న బంధుత్వం పై ఆరా
- ప్రభుత్వానికి ఎలా నష్టం కలిగించారు
- ఇవీ ప్రస్తుతం రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : చాలా మంది రాజకీయ వేత్తలు ఢిల్లీ మద్యం స్కాం కంటే ఏపీ మద్యం స్కాం పెద్దదని ఎప్పటి నుంచో చెబుతున్నారు. కూటమి ప్రభుత్వం దీనిపై దృష్టి పెట్టేంత వరకు, సిట్ విచారణ చేపట్టేంత వరకు వాటిని పట్టించుకోలేదు. ఇవి కేవలం రాజకీయ పరమైన విమర్శలే అని భావించారు. అయితే కసిరెడ్డి రాజశేఖర్ రెడ్డి చుట్టూ కుంభకోణం తిరుగుతుండటంతో దీనిలో ఏదో ఉందని భావించారు. ఇటీవల విజయసాయి రెడ్డి, కసిరెడ్డిలు ఒకరిపై మరొకరులు ఆరోపణలు చేసుకున్న తరువాత ఈ స్కాం దేశ రాజధాని కంటే పెద్దదే అయి ఉండవచ్చని నమ్ముతున్నారు. అసలు కసిరెడ్డి ఎవరు? అతను చేసిన నేరం ఏమిటీ? మద్యం కుంభకోణం ఎలా జరిగిందీ అనే విషయాలను ఆసక్తిగా తెలుసుకుంటున్నారు. కొందరి సందేహాలకు సమాధానాలివి. కసిరెడ్డి రాజశేఖర్ రెడ్డి ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో ఒక వివాదాస్పద వ్యక్తిగా మిగిలిపోయారు. ఐటీ సలహాదారుగా, సినీ నిర్మాతగా, వైఎస్సార్సీపీ నాయకుడిగా ఆయన ప్రస్థానం ఎన్నో మలుపులతో నిండి ఉంది. మద్యం కుంభకోణం కేసులో అరెస్ట్ కావడం ఆయన జీవితంలో కీలక మలుపుగా నిలిచింది. సాధారణంగా రాజ్ కసిరెడ్డిగా పిలవబడే ఈ వ్యక్తి ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీతో సంబంధం ఉన్న వ్యక్తిగా ప్రసిద్ధి చెందారు. ఈయన వైఎస్సార్సీపీ ప్రభుత్వంలో ఐటీ సలహాదారుగా పనిచేయడం, మద్యం కుంభకోణంలో ఆరోపణలు ఎదుర్కోవడం, సినిమా నిర్మాణంలో పాల్గొనడం వంటి వివిధ కారణాలతో వార్తల్లో నిలిచారు.

**కడప జిల్లా :**

రాజ్ కసిరెడ్డి కడప జిల్లాకు చెందిన వారు. తల్లిదండ్రులతో పాటు రాజ్ కూడా హైదరాబాద్ లోనే ఉంటున్నారు. అక్కడే వ్యాపార, రాజకీయ కార్యకలాపాలను నిర్వహిస్తున్నారు. ఇతను సాఫ్ట్ వేర్ డెవలపర్, ఇంజనీరింగ్ గ్రాడ్యుయేషన్ పూర్తి చేశారు. రాజశేఖర్ రెడ్డి తండ్రి ఉపేందర్ రెడ్డి రెండు రోజుల క్రితం సిట్ విచారణకు హాజరయ్యారు.జగన్ అధికారంలో ఉన్నప్పుడు లిక్కర్ పాలసీలో పెద్ద కుంభకోణం జరిగిందని, వేల కోట్ల రూపాయలను వైసీపీ నేతలు దోచుకున్నారని టీడీపీ ఆరోపించింది. తాము ధికారంలోకి వస్తే లిక్కర్ స్కాంపై విచారణ జరిపిస్తామని అప్పట్లో ప్రకటించింది. అందుకు తగ్గట్టుగానే కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత లిక్కర్ లావాదేవీల్లో చోటుచేసుకున్న అక్రమాలపై కేసు నమోదు చేసి విచారణ చేపట్టింది. ఇందులో వైసీపీ అగ్రనేతల పాత్ర ఉన్నట్టు గుర్తించింది. ఎంపీ మిథున్ రెడ్డి అప్పటి ఏపీబీసీఎల్ ఎండీ వాసుదేవ రెడ్డి కీలకపాత్ర పోషించినట్లు భావిస్తోంది. వీళ్లకు ఇప్పటికే నోటీసులు కూడా జారీ చేసింది. అయితే ఇప్పుడు కసిరెడ్డి రాజశేఖర రెడ్డి పేరును విజయసాయి రెడ్డి బయటపెట్టడంతో అందరి చూపూ అటువైపు మళ్లింది. కసిరెడ్డి రాజశేఖర రెడ్డిని అందరూ రాజ్ కసిరెడ్డి అని పిలుస్తూ ఉంటారు. ఆయన్ను జగన్ ఐటీ సలహాదారుగా నియమించుకున్నారు. విదేశాల్లో ఆయనకు పలు వ్యాపారాలు ఉన్నాయని సమాచారం. ముఖ్యంగా లిక్కర్ కంపెనీలు ఉన్నాయని తెలుస్తోంది. ఆ అనుభవంతో జగన్ కు బాగా దగ్గరయ్యాయని, లిక్కర్ స్కాంలో కీలకపాత్ర పోషించారనే ఆరోపణలున్నాయి. ఇప్పుడు విజయసాయి రెడ్డి కూడా కసిరెడ్డి రాజశేఖర రెడ్డి అన్నీ తానై వ్యవహరించారని చెప్పారు.

**వైఎస్సార్సీపీలో ఎప్పుడు చేరారు?**

రాజ్ కసిరెడ్డి 2019 ఎన్నికలకు ముందు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సమక్షంలో చేరారు. వైఎస్సార్సీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత రాజ్ కసిరెడ్డి ప్రభుత్వ ఐటీ సలహాదారుగా నియమితులయ్యారు. అంతకుముందు. ఈయన వైఎస్సార్సీపీ ఎన్ఆరి విభాగం కన్వీనర్ పనిచేశారు. 2019 ఎన్నికల ముందు ఈయన పార్టీలో చురుకైన పాత్ర పోషించారు.

**వైఎస్ జగన్ మోహన్ రెడ్డితో బంధుత్వం?**

రాజ్ కసిరెడ్డి మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి దూరవు బంధువుగా చెబుతున్నారు. అయితే అందుకు సంబంధించిన ఆధారాలు లేవు. వార్తా సంస్థలు ఈయనను జగన్ సన్నిహిత సంబంధం కలిగిన వ్యక్తిగా వర్ణించాయి. ఈ సంబంధం రాజకీయ, వ్యాపార సహకారంతో ముడిపడి ఉండవచ్చు.

**మద్యం కుంభకోణంలో అరెస్ట్**

2025 ఏప్రిల్ 21న ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాజ్ కసిరెడ్డిని వైఎస్సార్సీపీ హయాంలో జరిగిన కోట్ల మద్యం కుంభకోణంలో నిందితునిగా పేర్కొంటూ అరెస్ట్ చేసింది. స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీమ్ (సిట్) ఆధ్వర్యంలో ఈ కేసు దర్యాప్తు జరుగుతోంది. రాజ్ కసిరెడ్డి మద్యం షావుల సరఫరా, బేవరేజెస్ కంపెనీలతో లంచాల నెట్ వర్క్ నిర్వహణలో కీలకంగా వ్యవహరించారని ఆరోపణలు ఉన్నాయి. ఈయన నిర్ణయాల ఆధారంగా ఏ బ్రాండ్ల మద్యం ఎంత మేరకు కొనుగోలు చేయాలి, ఏ రోజు ఏ బ్రాండ్లు విక్రయించాలి అనే విషయాలు నిర్ణయించబడ్డాయని సిట్ దర్యాప్తులో తేలింది. ఈ కుంభకోణం ద్వారా రూ.3000 కోట్లకు పైగా లంచాలు సేకరించి, ప్రభుత్వ ఆదాయాన్ని నష్టపరిచినట్లు ఆధారాలు సెట్ సేకరించినట్లు మీడియా ద్వారా తెలుస్తోంది. సిట్ మాత్రం ఈ వివరాలు వెల్లడించలేదు. సిట్ ఈయనకు మూడుసార్లు నోటీసులు జారీ చేసినప్పటికీ విచారణకు హాజరు కాకుండా సాకులు చెప్పారని, హైకోర్టులో నోటీసులను సవాలు చేసినా ఆ పిటిషన్ ను కోర్టు తోసివచ్చినట్లు పోలీసులు తెలిపారు. ఈ కేసులో ఈయన హైదరాబాద్ జూబ్లీహిల్స్ లో ప్రత్యేక కార్యాలయం ఏర్పాటు చేసుకొని, వైఎస్సార్సీపీ నాయకులతో కలిసి ఈ దందాను నిర్వహించినట్లు ఆరోపణలు ఉన్నాయి.

**రాజశేఖర్ బాబు నేతృత్వంలో సిట్**

ఆంధ్రప్రదేశ్ లో 2019-2024 మధ్య వైఎస్సార్సీపీ ప్రభుత్వ హయాంలో జరిగిన మద్యం కుంభకోణంపై దర్యాప్తు చేస్తున్న స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీమ్ (సిట్) 2024 నవంబర్ లో ఏర్పాటు చేశారు. ఈ టీము విజయవాడ పోలీస్ కమిషనర్ ఎస్ వి రాజశేఖర్ బాబు నేతృత్వం వహిస్తున్నారు.

## నియోజకవర్గ స్థాయిలో
# ఇకపై ప్రతి శుక్రవారం గ్రీవెన్స్

- ప్రతి సమస్య పరిష్కరించే దిశగా కూటమి అడుగులు
- టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు




ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు, అన్ని నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేలు, ఇన్ చార్జ్ లు ప్రతి బుధవారం నిర్వహించే గ్రీవెన్స్ ను ఎమ్మెల్యేల అభ్యర్థన మేరకు శుక్రవారానికి మార్చడం జరిగింది. నియోజవర్గాల్లో స్వీకరించిన వినతులను.. అలాగే పరిష్కరించిన సంఖ్య తదుపరి వారం నివేదికను టీడీపీ కేంద్ర కార్యాలయానికి తెలిజేయాలని టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస రావు తెలిపారు. ఈ సమావేశాల లక్ష్యం కార్యకర్తల సమస్యలు, ఫిర్యాదుల స్వీకరణ, పార్టీ సంస్థాగత నిర్మాణం బలోపేతం, వివిధ విభాగాల్లో ఉత్తమ పనితీరు కనబరిచిన వారిని అభినందించడం. నియోజకవర్గంలో బూత్ స్థాయి నుంచి సంస్థాగత పదవుల్లో ఉన్న ప్రతి ఒక్కరినీ ఈ సమావేశానికి తప్పనిసరిగా ఆహ్వానించాలని ఆదేశాలు జారీ చేశారు. సమావేశానికి హాజరైన, హాజరు కాని వారి వివరాలను, అలాగే సమావేశం యొక్క ముఖ్యమైన మినిట్స్‌ను కేంద్ర కార్యాలయానికి పంపించాలని. కార్యకర్తల సమస్యల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు ఆదేశించారు.

# టీడీపీ కార్యాలయానికి అధిక సంఖ్యలో తరలివచ్చిన అర్జీదారులు

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : అర్జీలు స్వీకరించి సమస్యల పరిష్కారానికి కృషి చేసిన ఏపీ హౌసింగ్ బోర్డు చైర్మన్ బత్తుల తాతయ్య బాబు ప్రకాశం జిల్లా ఒంగోలుకు చెందిన వువ్వాడ వెంకట సుబ్బయ్య నేడు టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్ లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. తన భార్య పేరు మీద ఉన్న ఆస్తికి ఫోర్జరీ డాక్యుమెంట్లు సృష్టించిన అధికారులు, వ్యక్తులపై చర్యలు తీసుకోమని ఎన్నో సార్లు అర్జీలు పెట్టినా అధికారులు పట్టించుకోవడం లేదని ఫిర్యాదు చేశాడు. అర్జీని స్వీకరించిన ఏపీ హౌసింగ్ బోర్డు చైర్మన్ బత్తుల తాతయ్య బాబు విచారణ జరిపించి న్యాయం జరిగేలా చూస్తామని అర్జీదారునికి హామీ ఇచ్చారు. వచ్చిన అర్జీ దారుల నుండి వినతులు స్వీకరించి వారి సమస్యల పరిష్కారానికి తాతయ్య బాబు కృషిచేశారు. అన్నమయ్య జిల్లా సంబేపల్లికి చెందిన ముంగర జ్యోతిర్మయి గ్రీవెన్స్ లో నేతలకు అర్జీఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. పబ్లిక్ రోడ్డును పెద్ద రెడ్డయ్య అనే వ్యక్తి ఆక్రమించుకుంటే.. ఆక్రమణ తొలగించాలని కోర్టు ఆదేశించినా అధికారులు పట్టించుకోకపోవడమే కాకా.. ఆక్రమించుకున్న రోడ్డు స్థలానికి జగనన్న గృహాలకోసం డాక్యుమెంట్లు ఇవ్వడం విడ్డూరంగా ఉందని.. అధికారులు వెంటనే ఆక్రమణలను తొలగించేలా చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశారు

అనంతపురం జిల్లా కంబదూరు మండలం ఎగువపల్లి గ్రామానికి చెందిన . లోకన్న గ్రీవెన్స్ లో అధికారులకు అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. తమ గ్రామంలో గత ప్రభుత్వంలో చేపట్టిన భూ సర్వే రైతులను సంప్రదించకుండా చేయడం వలన చాలా మంది రైతులు హద్దులు, దారుల సమస్యలతో ఇబ్బంది పడుతున్నారని ఫిర్యాదు చేశాడు. పశ్చిమ గోదావరి జిల్లా భీమవరానికి చెందిన మేళం శివాజీ గ్రీవెన్స్ లో నేతలకు అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ. తన భార్య నాగ సుభాషిణి సెర్ప్ డిపార్ట్ మెంట్ లో గత 18 సంవత్సరాల నండి పనిచేస్తూ..2020లో తన తోటి ఉద్యోగస్తులతో వెళ్తుండగా కారు ప్రమాదంలో మరణించిందని.. తనకు ఇద్దరు పిల్లలు ఉన్నారని తన కుటుంబం ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉందని.. ఉద్యోగం ఇప్పించి ఆదుకోవాలని అభ్యర్థించారు. కడప జిల్లా జమ్మలమడుగు మండలం దేవగుడి గ్రామానికి చెందిన డి. రామ్ మోహన్ గ్రీవెన్స్ లో నేతలకు ఫిర్యాదు చేస్తూ.. పెద్ద దండ్లూరు గ్రామ పంచాయితీలోని సర్వే నెంబర్ 313,314,316 లకు ఎటువంటి డాక్యుమెంట్ లేకుండా అక్రమంగా కొంతమంది ఆన్ లైన్ చేసుకున్నారని.. దాన్ని డిస్ప్యూట్ ల్యాండ్ గా పెట్టాలని ఇది వరకు అధికారులకు అర్జలు పెట్టినా పట్టించుకోలేదన్నారు.

## కూటమివి కక్ష రాజకీయాలు : జగన్



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : రాష్ట్రంలో కూటమి పాలనలో వ్యవస్థలన్నీ దిగజారుస్తున్నారని.. దుష్ట సంప్రదాయాలకు తెర లేవుతున్నారని వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. తాడేపల్లి కేంద్ర కార్యాలయంలో నేడు జరిగిన పార్టీ పీఏసీ సమావేశంలో ఆయ్న మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వ కక్ష రాజకీయాలు చేస్తున్నాి అన్నారు. ముంబై నటి జత్వానీని వేధించారంటూ సీనియర్ ఐపీఎస్ అధికారి పీఎస్ఆర్ ఆంజనేయుల్ని కూటమి ప్రభుత్వం అరెస్ట్ చేసిన నేపథ్యంలో స్పందించిన జ్గ్న రాష్ట్రంలో భయానక వాతావరణం సృష్టిస్తున్నారన్నారు. ప్రజా సమస్యలు, అన్యాయాలు, అక్రమాలు, అవినీతి ప్రనజల్లోకి వెళ్లకుండా డైవర్షన్ చేస్తున్నారు. సీనియర్ ఐపీఎస్ అధికారి ఆంజనేయులును అరెస్ట్ చేయడం కూటమి కక్ష రాజకీయాలకు పరాకాష్ట అని అన్నారు. ఇదే కేసులో మరో ఇద్దరు పోలీస్ అధికారుల పట ప్రభుత్వ తీరును కోర్టు తప్పుబట్టిందన్నారు జ్గ్న. మొదటి సారి ఇలాంటి దుర్మార్గాలు చూస్తున్నా. ఒక వ్యక్తిని ఇరికించడానికి కేసులు క్రియేట్ చేస్తున్నారు. తప్పుడు సాక్ష్యాలు సృష్టిస్తున్నారు. రాష్ట్రం ఎటువైపు వెళ్తుందో అర్థం కావడం లేదు. రాష్ట్రంలోని వ్యవస్థలను దిగజారస్తున్నారు. దుష్ట సంప్రదాయాలకు తెర లేవుతున్నారు. ప్రభుత్వం ఇలా పోతే రాష్ట్రంలో అరాచకం తప్ప ఏం మిగలదని పేర్కొన్నారు. ఎంపీ మిథున్ రెడ్డిని కూడా టార్గెట్ చేశార్ని, ఎలాగైనా మిథున్‌రెడ్డిని ఇరికించాలని చూస్తున్నార్నారు జ్గ్న. కాలేజీ రోజుల్లో చంద్రబాబును పెద్దిరెడ్డి ఎదురించారు. కాబట్టే పెద్దిరెడ్డి కుటుంబంపై చంద్రబాబు కక్ష పెంచుకున్నారు. లేని ఆరోపణలు, తప్పుడు సాక్ష్యాలు సృష్టించి పెద్దిరెడ్డి కుటుంబాన్ని ఇబ్బంది పెడుతున్నార్ని ఆర్పోంచారు. బాబు హయాంలో లిక్కర్ స్కాంపైనా గతంలో సీఐడీ కేసు పెట్టింద్ని గుర్తు చేశారు. . మనం తెచ్చిన లిక్కర్ పాలసీ విప్లవాత్మకమైంద్ని, ప్రైవేట్ దుకాణాలు తీసేసి ప్రభుత్వమే నిర్వహించింద్ని చెప్పారు. లిక్కర్ అమ్మకాలు తగ్గిస్తే లంచాలు ఇస్తారా? అమ్మకాలు పెంచితే లంచాలు ఇస్తారా? ఈ అంశాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలి అని పీఏసీ సభ్యులను ఉద్దేశించి జగన్ వ్యాఖ్యానించారు.

## మే 1 నుంచి ఆంధ్రప్రదేశ్
# గ్రామీణ బ్యాంక్

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఒక రాష్ట్రం ఒక గ్రామీణ బ్యాంక్ విధానానికి అనుగుణంగా చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంక్, సప్తగిరి గ్రామీణ బ్యాంక్, ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్, ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకు లు విలీనం అయ్యాయి. దీనికి సంబంధించి భారత ప్రభుత్వ ఆర్థిక వ్యవహారాల విభాగం గెజిట్ నోటిఫికేషన్ జారీ చేసింది. ఇది మే 1 నుంచి అమలులోకి రానున్నది. విలీనం తరువాత ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ అనే పేరుతో, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా స్పాన్సర్‌షిప్‌లో కార్యకలాపాలు కొనసాగుతాయి. ఈ మార్పును ఖాతాదారులు, ప్రజలు పరిగణనలోకి తీసుకోవాలని బ్యాంకు అధికారులు చెబుతున్నారు. యధావిధిగానే అన్ని సేవలు కొనసాగుతాయి. ఖాతాదారులకు ఎలాంటి అంతరాయం కలగకుండా అన్ని సేవలు అందుబాటులో ఉంటాయి. ఖాతాదారులు తమకు అవసరమైన సమాచారం కోసం తమ సమీప శాఖను సంప్రదించవచ్చు. బ్యాంక్ అధికారుల నుండి పూర్తి సహాయం లభిస్తుంది.

## విజయసాయిరెడ్డిపై అంబటి రాంబాబు తీవ్ర విమర్శలు

ఆంధ్రప్రదేశ్‌లో టీడీపీ ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతోందని, ప్రభుత్వ వైఫల్యాల నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకే అరెస్టుల పర్వానికి తెరలేపిందని వైసీపీ నేత, మాజీ మంత్రి అంబటి రాంబాబు మండిపడ్డారు. తమ పార్టీ నుంచి వెళ్లిపోయి తమపైనే విమర్శలు చేస్తున్న విజయసాయిరెడ్డి వంటి వారిని చూసి భయపడేది లేదని, ఆయన చంద్రబాబు చేతిలోకి వెళ్లారని దుయ్యబట్టారు. తాడేపల్లిలో మీడియాతో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. నిజాయతీగా పనిచేసిన ఐపీఎస్ అధికారి పీఎస్ఆర్ ఆంజనేయులును అన్యాయంగా అరెస్ట్ చేశారని అంబటి మండిపడ్డారు. డీజీపీ స్థాయికి వెళ్లాల్సిన అధికారిని ఇలా అరెస్ట్ చేయడం దారుణ మన్నారు. చంద్రబాబును గతంలో అరెస్ట్ చేశారన్న కక్షతోనే ఇప్పుడు పీఎస్ ఆర్‌ను అరెస్ట్ చేశారని ఆయన ఆరోపించారు. అదే విధంగా, రాజ్ కసిరెడ్డిని కేవలం కక్ష సాధింపుతోనే అరెస్ట్ చేశారని అన్నారు. సినీ నటి జత్వాని అరెస్టు చట్ట ప్రకారమే జరిగిందని, ఆమె ఒక బ్లాక్ మెయిలర్ అని, ఈ విషయం ముంబైలో అందరికీ తెలుసని చెప్పారు.

# అపార్ట్‌మెంట్లు, మాల్స్‌ను తరుచూ తనిఖీ చేయాలి

- ఎన్ ఓ సి కి విరుద్ధంగా నిర్మాణాలు ఉంటే చర్యలు తప్పవు
- గ్రామాల్లో, పట్టణాల్లో అగ్నిప్రమాద నివారణ కమిటీలు ఏర్పాటు చేయాలి
- కమిటీల వారితో కనీసం మూడు నెలలకు ఒక సారి సమీక్ష సమావేశాలు నిర్వహించాలి
- రాష్ట్ర హోమ్, విపత్తు నిర్వహణ శాఖమంత్రి అనిత



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : రాష్ట్రవ్యాప్తంగా అగ్నిప్రమాదాలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని, వేసవి కాలంలో అగ్నిమాపక శాఖ సిబ్బంది మరింత అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర హోం, విపత్తు నిర్వహణ శాఖ మంత్రి వంగలపూడి అనిత చెప్పారు. అగ్నిప్రమాదాల నివారణ, ముందస్తు చర్యల్లో భాగంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తు ప్రతిస్పందన మరియు అగ్నిమాపక సేవల రాష్ట్ర కార్యాలయంలో హోం శాఖామాత్యులు వంగలపూడి అనిత మంగళవారం ఆ శాఖాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. అనంతరం విలేకరుల సమావేశంలో హోం శాఖామాత్యులు వంగలపూడి అనిత మాట్లాడుతూ ఇటీవల అనకాపల్లి లో జరిగిన ఫైర్ వర్క్స్ వంటి అగ్నిప్రమాదం పునరావృతం కాకుండ చూడాలన్నారు. అనకాపల్లిలో మొత్తం 45 ఫైర్ వర్క్స్ ఉండగా వాటిలో 25 ఫైర్ వర్క్స్ కు కు మాత్రమే పర్మిషన్స్, రెన్యూవల్స్ ఉన్నాయని గుర్తించామన్నారు. రాష్ట్రంలో ఇలాగే గుర్తింపులేని ఫైర్ వర్క్స్ తయారీ కేంద్రాలు ఉన్నాయని వాటిని గుర్తించాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చామన్నారు. నిబంధనల మేరకు వారిపై చర్యలు తప్పవన్నారు. ఎన్ బి సి నిబంధనల ప్రకారం ఫైర్ డిపార్ట్ మెంట్ ఎన్ ఓ సీ ఇవ్వాలన్నారు. అపార్ట్ మెంట్లు, పాఠశాలలు, ఆసుపత్రులు, ఇండస్ట్రీస్ అన్నింటికి ఫైర్ ఎన్ ఓ సి ఖచ్చితంగా ఉండాలన్నారు. ఇకపై సెల్ఫ్ డిక్లరేషన్ పై ఎన్ ఓ సీ లు జారీ చేయవద్దు అని మంత్రి అనిత ఆదేశించారు. ఫైర్ అధికారులు ఖచ్చితంగా ప్రత్యక్ష పరిశీలన చేసి ఎన్ ఓ సీ జారీ చేయాలన్నారు. అలాగే అపార్ట్ మెంట్లు, పాఠశాలలు, ఆసుపత్రులు, ఇండస్ట్రీస్ వంటి వాటిని తరుచూ పర్యవేక్షణ జరపాలన్నారు. ఎన్ ఓ సి కి విరుద్ధంగా నిర్మాణాలు ఉంటే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. 2014-19 మధ్య కాలంలో అధికారంలో ఉన్న ప్రభుత్వం రాష్ట్ర సెక్రటేరియట్ ను వార్షిక పర్యవేక్షణ లో భాగంగా అగ్నిమాపక శాఖ వారు ప్రతి ఆరు నెలలకు ఒక సారి వచ్చి పరిశీలన చేసేవారు. అయితే గత ప్రభుత్వ హాయాంలో కనీస పర్యవేక్షణ కూడా చేయలేదని ఆరోపించారు. గ్రామాల్లో, పట్టణాల్లో అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో ఒక కమిటీని ఏర్పాటు చేయాలన్నారు. కమిటీలో ఫైర్, రెవెన్యూ, పోలీస్, లేబర్, ఇండస్ట్రీస్ తదితర విభాగాల అధికారులతో ఒక కమిటీ ఏర్పాటు చేయాలని, కనీసం ప్రతి మూడు నెలలకు ఒక సారి సమీక్ష సమావేశాలు జరిగే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. పరిశ్రమల్లో తరుచూ అగ్ని ప్రమాదాలు జరుగుతున్నాయని, అవి కూడా జరగకుండా చూసుకోవాలని ఆదేశించారు. అలాగే ఉదాహరణకు విజయవాడ తీసుకుంటే నగరంలో ఎత్తైన భవనం ఎక్కడ ఉంది, ఎదైన ప్రమాదం జరిగితే తక్షణ సహాయం అందించే చర్యలపై అవగాహన కలిగిఉండాలని ఇప్పటికే అధికారులకు అదేశాలు ఇచ్చామన్నారు. అగ్నిమాపక శాఖలో పనిచేసే సిబ్బంది ప్రాణాలను పణంగా పెట్టి మరీ ప్రజల ఆస్తి, ప్రాణ నష్టం ఎక్కువగా జరగకుండ విధి నిర్వహణ చేస్తున్నారని, వారి సంక్షేమమే మా ప్రభుత్వ లక్ష్యమన్నారు. కార్యక్రమంలో అగ్నిమాపక శాఖ రాష్ట్ర స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## లోకల్ బాడీ ఎమ్మెల్సీ ఎన్నికకు ఏర్పాట్లు పూర్తి



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: హైదరాబాద్ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు పూర్తి అయ్యాయి. రేపు (బుధవారం) ఉదయం ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 వరకు పోలింగ్ జరుగనుంది. బ్యాలెట్ పద్ధతిలో ఎన్నికల జరుగనుంది. ఏప్రిల్ 25న (శుక్రవారం) కౌంటింగ్ జరుగనుంది. జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలోనే పోలింగ్, కౌంటింగ్ నిర్వహించనున్నారు. కౌంటింగ్ కోసం ఓ మైక్రో అబ్జర్వర్, ఓ కౌంటింగ్ సూపర్‌వైజరు, ఇద్దరు సహాయకులతో ఓ బృందాన్ని నియమించారు. ఎన్నికల కోసం జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో రెండు పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఒకటి కార్పొరేటర్లకు, మరొకటి ఎక్స్ ఆఫీషియో సభ్యులకు పోలింగ్ బూత్‌లను ఏర్పాటు చేశారు. హైదరాబాద్ స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎంఐఎం, బీజేపీ పార్టీలు పోటీలో ఉన్నాయి. ఎంఐఎం అభ్యర్థిగా మీర్జా రియాజ్ ఉల్ హసన్, బీజేపీ అభ్యర్థి గా గౌతమ్ రావు బరిలో ఉన్నారు. హైదరాబాద్ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటర్లుగా హైదరాబాద్ జిల్లాకు చెందిన జీహెచ్ఎంసీ కార్పొరేటర్లు, ఎక్స్ ఆఫీషియో మెంబర్స్‌గా జిల్లాలోని ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. మొత్తం ఓటర్లు 112, కార్పొరేటర్లు 81,ఎక్స్ ఆఫీషియో సభ్యులు 31 మంది ఓటు వేయనున్నారు. పార్టీల బలాబలాలు ఈ ఎన్నికల్లో పోటీ చేయబోయే పార్టీ బలాబలాను ఇప్పుడు చూద్దాం. ఎంఐఎం పార్టీకి 41 కార్పొరేటర్లు, 9 ఎక్స్ ఆఫీషియో సభ్యులు కలిపి మొత్తం 50 మంది ఉన్నారు. అలాగే బీజేపీకి 18 మంది కార్పొరేటర్లు, 6గురు ఎక్స్ ఆఫీషియో సభ్యులతో కలిపి మొత్తం 24 మంది ఉన్నారు. ఇటు కాంగ్రెస్‌కు ఏడుగురు కార్పొరేటర్లు, ఏడుగురు ఎక్స్ ఆఫీషియో సభ్యులు సహా మొత్తం 14 మంది ఉన్నారు. బీఆర్ఎస్‌కు 15 మంది కార్పొరేటర్లు, 9 మంది ఎక్స్ ఆఫీషియో సభ్యులు కలిపి మొత్తం 24మంది ఉన్నారు. సరిపడా సంఖ్యా బలం లేకపోయినప్పటికీ హైదరాబాద్ స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ తొలిసారి బరిలో నిలిచింది. ఇరవై రెండేళ్లుగా ఏకగ్రీవం అవుతున్న హైదరాబాద్ జిల్లా ఎమ్మెల్సీ ఎన్నికలు ఏకగ్రీవం అవుతున్న విషయం తెలిసిందే.

# పకడ్బందీగా భూభారతి అమలు

- ధరణితో నష్టపోయిన రైతులందరికీ న్యాయం
- చందంపేటను పైలెట్ మండలంగా ఎంపిక చేస్తాం
- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: భూభారతి చట్టాన్ని పకడ్బందీగా అమ లు చేస్తామని, ధరణితో నష్టపోయిన రైతులందరికీ న్యాయం చేస్తామని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివ్సారెడ్డి అన్నారు. సోమవారం చందంపేట మండల కేంద్రంలో భూభారతి చట్టంపై నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలోని నాలుగు మం డలాలను పైలెట్ ప్రాజెక్టుగా తీసుకొని జూన్ 2 నుంచి ఇక్కడి భూసమస్యలన్నీ శాశ్వతంగా పరిష్కరిస్తామన్నారు. చందంపేటను పైలెట్ మండలంగా ఎంపిక చేస్తామన్నారు. సాగు చేసుకుంటున్న భూములకు పట్టాలు ఇవ్వలేదని కంభాలపల్లి, పొగిళ్ల, తెల్దేవరపల్లి గ్రామాలకు చెందిన నిర్వాసితులు, రైతులు మంత్రి దృష్టికి తీసుకురాగా, బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో ధరణితో మోసం చేసిందన్నారు. భూభారతితో సమస్యలన్నీ పరిష్కారం అవుతాయని మంత్రి హామీ ఇచ్చిరు. గతంలో పట్టాలు ఇచ్చిన డీలిమిటేషన్ ఫారెస్ట్ భూములను పరిశీలించి సాగులో ఉన్న రైతులకు పట్టాలు ఇస్తామన్నారు. అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. దేవరకొండ ఆర్డీవో రమణారెడ్డి అవగాహన పెంచుకొని రైతుల సమస్యలు పరిష్కరించాలన్నారు. ఈ సదస్సులో అదనపు కలెక్టర్ శ్రీనివాస్, ఎస్పీ శరత్చంద్రపవార్, ఏఎస్పీ మౌనిక, తదితరులు పాల్గొన్నారు.

**ప్రతీ మండలానికి సర్వేయర్ను నియమించాలి : ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం**

ప్రతీ మండలానికి ఒక సర్వేయర్ను నియమించాలని ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ధరణిని ప్రారంభించడంతో రైతులు అనేక సమస్యలు ఎదుర్కొన్నారని గుర్తు చేశారు. కొన్ని గ్రామాలు ధరణిలో బ్లాక్ చేశారన్నారు. క్షేత్రస్థాయిలో భూములు ఉన్నవారికి పట్టాలు ఇవ్వడం, ఆన్లైన్లో నమోదు వంటివి పూర్తిచేసి సమస్యలన్నీ పరిష్కరించాలన్నారు.

**డీఫారెస్ట్ భూములు ఇచ్చారు, పాస్పుస్తకాలు ఇవ్వలేదు: శేఖర్రెడ్డి, రైతు కంభాలపల్లి**

నాగార్జునసాగర్లో ముంపునకు గురికాగా, చందంపేట మండలంలోని కంభాలపల్లిలో అప్పటి ప్రభుత్వం ఐదు ఎకరాల భూమిని ఇచ్చింది. అప్పటి నుంచి భూమిని సాగు చేసుకుంటున్నాం. కానీ అటవీశాఖ అధికారులు భూమిని సాగు చేసుకోనివ్వడంలేదు. భూమిపై హక్కులు, పత్రాలు, పాస్పుస్తకాలు అందజేసి న్యాయం చేయాలి. భూభారతితో సమస్య పరిష్కారం అవుతుందని ఆశతో ఉన్నాం.

**గిరిజనుల సంక్షేమానికి కాంగ్రెస్ కృషి : ఎమ్మెల్సీ శంకర్నాయక్**

గిరిజనుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోందని ఎమ్మెల్సీ శంకర్నాయక్ అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ధరణిని ఏర్పాటు చేసి రైతులను మోసం చేసిందన్నారు. ముఖ్యమంత్రి రేవంతడ్డి, మంత్రి పొంగులేటి శ్రీనివ్సారెడ్డి ఆధ్వర్యంలో భూభారతి చట్టాన్ని తీసుకువచ్చి భూసమస్యలన్నీ పరిష్కరించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు.

**బ్లాక్లో ఉన్న ఆరు గ్రామాల్లో సమస్యల పరిష్కారం : నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**

2027లో వచ్చిన ధరణి లో చందంపేట మండలంలోని ఆరు గ్రామాలు బ్లాక్ లో ఉన్నాయని, దీంతో రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, భూభారతితో ఈ సమస్యకు పరిష్కారం చూపుతున్నామని కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. భూభారతి ద్వారా తహసీల్దార్ మండల కేంద్రంలోనే అన్ని సమస్యలు 70శాతం పూర్తవుతాయని అన్నారు. పెండింగ్లో ఉన్న సమస్యలన్నీ పరిష్కరించుకోవాలని రైతులను కోరారు.

**భూసమస్యలన్నీ పరిష్కరించాలి : ఎమ్మెల్యే బాలునాయక్**

చందంపేట మండలాన్ని పైలెట్ ప్రాజెక్టుగా ఎంపికచేసి భూసమస్యలన్నీ పరిష్కరించాలని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లలో రైతుల సమస్యలను పట్టించుకోలేదన్నారు. భూభారతితో డీఫారెస్ట్, అసైన్డ్ భూముల సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు. ఎస్ఎల్బీసీ సొరంగమార్గం పూర్తయితే దేవరకొండ నియోజకవర్గంలోని 1.50లక్షల ఎకరాలకు సాగునీరు అందుతుందన్నారు. రూ.1,800కోట్లను డిండి ప్రాజెక్టు నిర్మాణ పనులకు ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందన్నారు.

## ఇంటర్ ఫలితాలు విడుదల



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాలు మంగళవారం మధ్యాహ్నం 12 గంటలకు విడుదల అయ్యాయి. ఇంటర్ ఫస్ట్..సెకండ్ ఈయర్ ఫలితాలను రాష్ట్ర డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి పొన్నం ప్రభాకర్ ఇంటర్మీడియట్ బోర్డు కార్యాలయంలో ఫలితాలను విడుదల చేశారు. ఇంటర్మీడియట్ పరీక్షా ఫలితాలు విడుదల అయ్యాయి. ఇంటర్ ఫస్ట్, సెకండ్ ఇయర్ ఫలితాలను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మంగళవారం మధ్యాహ్నం 12 గంటలకు ఇంటర్మీడియట్ బోర్డు కార్యాలయంలో విడుదల చేశారు. విద్యార్థులు ఇంటర్ ఫస్టియర్‌లో 66.89 శాతం, సెకండియర్‌లో 71.37 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు డిప్యూటీ సీఎం తెలిపారు. ఇంటర్ ఫలితాల్లో గతేడాది కంటే పాస్ పర్సంటేజ్ పెరిగిందని భట్టి చెప్పారు. ఈ ఏడాది ఫలితాల్లో అమ్మాయిలదే పైచేయని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. ఇంటర్ ఫస్టియర్‌లో బాలికలు 73 శాతం, ఇంటర్ సెకండియర్‌లో 77.73 శాతం ఉత్తీర్ణత సాధించారని వెల్లడించారు. మే 22 నుంచి ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు ఉంటాయని.. రీకౌంటింగ్, రీవెరిఫికేషన్‌కు ఇంటర్ బోర్డు వారం గడువు ఇచ్చినట్లు పేర్కొన్నారు. పాసైన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. అలాగే ఫెయిల్ అయిన విద్యార్థులు అధైర్య పడొద్దని ధైర్యం చెప్పారు. కాగా, ఇంటర్ మొదటి, రెండో సంవత్సరం పరీక్షలకు మొత్తం 9,97,012 మంది విద్యార్థులు హాజరయ్యారు. విద్యార్థులు తమ ఫలితాలను తెలంగాణ ఇంటర్మీడియట్ బోర్డు అధికారిక వెబ్‌సైట్ లో చూసుకోవచ్చని బోర్డు అధికారులు తెలిపారు. అలాగే ఈసారి ప్రతీ విద్యార్థి మొబైల్ ఫోన్‌కు ఫలితాల లింక్ పంపనున్నట్లు వెల్లడించారు. లింక్‌పై క్లిక్ చేసి హాల్ టికెట్ వివరాలు నమోదు చేసి ఫలితాలు పొందవచ్చని చెప్పారు. గతంలో సర్వర్ డౌన్ లాంటి సమస్యలు ఎదురైన అనుభవాల నేపథ్యంలో ఈసారి అలాంటి సాంకేతిక సమస్యలు ఎదురవకుండా సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్ (సీజీజీ) ప్రత్యేక చర్యలు తీసుకుందని తెలిపారు. కాగా, ఈ కార్యక్రమంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ఇంటర్ బోర్డు సభ్యులు పాల్గొన్నారు. ఫలితాల నేపథ్యంలో ఇంటర్ విద్య కార్యదర్శి కృష్ణ ఆదిత్య సోమవారం విద్యార్థుల మొబైల్ ఫోన్లకు సంక్షిప్త సందేశం (ఎస్ఎంఎస్) పంపారు. పరీక్షల్లో జయాపజయాలు సహజం. ఫెయిలయ్యారనో, ఆశించిన విధంగా మార్కులు రాలేదనో నిరుత్సాహ పడవద్దు. మరింత శ్రమించండి.. రెట్టింపు పట్టుదలతో పోరాడండి. విజయం మీ బానిస అవుతుంది అంటూ స్ఫూర్తిదాయక సందేశాన్ని పంపారు.

# బ్రోకర్ల వలలో పడి యువత మోసపోవద్దు

- బ్యాంకాక్‌లో ఉద్యోగాలిప్పిస్తామని ఎర
- సైబర్ నేరగాళ్ల వలలో థాయ్ లాండ్ లో బందీగా రంగారెడ్డి యువత
- కేంద్ర మంత్రి బండి సంజయ్ జోక్యం
- 4 మంది బందీలకు విముక్తి
- బండి సంజయ్ కు థ్యాంక్స్ చెప్పిన బాధితులు
- త్వరలోనే మరికొందరిని రప్పిస్తామన్న బండి సంజయ్



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: బ్యాంకాక్ లో మంచి ఉద్యోగం ఇప్పిస్తామని ఆశ చూపి మయన్మార్ కేంద్రంగా సైబర్ ఫ్రాడ్ కేఫ్ లో బందీలుగా మారి బలవంతంగా సైబర్ వెట్టిచాకిరికి గురవుతున్న తెలంగాణకు చెందిన యువతకు విముక్తి లభించింది. వీరిలో ముగ్గురు తెలంగాణకు చెందిన వారు కాగా, మరొకరు ఏపీకి చెందిన వ్యక్తి. కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా ఆదేశాల మేరకు కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ ప్రత్యేక చొరవ తీసుకుని వీరిని స్వదేశానికి రప్పించారు. వివరాల్లోకి వెళితే బ్యాంకాక్ లో మంచి జాబ్ ఉందని, ప్రతినెలా లక్షల రూపాయల జీతం వస్తుందని బ్రోకర్ ఆశ చూపడంతో వీరంతా నిజమేనని నమ్మి మోసపోయారు. ఇదే విషయంపై రంగారెడ్డి జిల్లా హయత్ నగర్ మండలం కోహెడకు చెందిన మయన్మార్ బాధితుడు రాకేష్ రెడ్డి మాట్లాడుతూ మా ఏరియాలో ఉండే యశ్ నాథ్ గౌడ్ అనే వ్యక్తి బ్యాంకాక్ లో మంచి ఉద్యోగం ఉందని ఆశ చూపడంతో నిజమేనని నమ్మిన. జగిత్యాలలోని బ్రోకర్ల ఏజెంట్ ( టీం లీడర్) వంశీక్రిష్ణ వద్దకు తీసుకుపోయిండు. వంశీక్రిష్ణే నన్ను ఇంటర్వ్యూ చేసిండు. బ్యాంకాక్ కు 200 కి.మీల దూరంలోనే జాబ్ అని చెప్పి తీసుకుపోయారు. తీరా అక్కడికిపోతే రోజుకు 16 గంటల పని అప్పగించారు. ఆ పని ఏందంటే సైబర్ క్రైమ్. ఆ పని చేయకపోతే భోజనం కూడా పెట్టకపోయేవాళ్లు. 5 నెలలు ఆ కంపెనీలో పనిచేసిన. అట్లాంటి పనిచేయడం నాకిష్టం లేక మొండికేసిన. దీంతో అక్కడున్న చైనీస్ వాళ్లు నా పాస్ పోర్టు గుంజుకున్నరు. అన్నం కూడా పెట్టకుండా హింసించారు. అయినా వినకపోవడంతో వాళ్లు అక్కడున్న ఆర్మీ వాళ్లకు చెప్పి మేం దొంగతనంగా ఆ దేశానికి వచ్చామని చెప్పి ఆర్మీ వాళ్లకు పట్టించారు. వాళ్లు మమ్ముల్ని జైల్లో వేశారుఅని వాపోయారు. ఇటీవల మయన్మార్ నుండి వందలాది మంది తనలాంటి బాధితులను కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ స్వదేశానికి రప్పించారని తెలుసుకుని కుటుంబ సభ్యులకు సమాచారమిచ్చానని రాకేష్ రెడ్డి తెలిపారు. మా నాన్న యాదిరెడ్డి బండి సంజయ్ సార్ కు లెటర్ రాసిన వెంటనే స్పందించి విదేశాంగ శాఖకు లేఖ రాయడంతోపాటు వెంటనే మమ్ముల్ని స్వదేశానికి రప్పించేందుకు అన్ని రకాల చర్యలు తీసుకున్నారు. బండి సంజయ్ సార్ కు మా కుటుంబమంతా రుణపడి ఉంటది అని పేర్కొన్నారు. రాకేశ్ రెడ్డితోపాటు కోహెడకు చెందిన ఏ.శివశంకర్, కరీంనగర్ జిల్లాకు చెందిన కనూరి గణేశ్ తోపాటు ఆంధ్రప్రదేశ్ కు చెందిన ఆకుల గురు యువ కిశోర్ బ్రోకర్ల బారిన పడి మయన్మార్ లో సైబర్ క్రైం వెట్టి చాకిరి చేస్తూ తీవ్రమైన హింసలకు గురయ్యారు. వీరంతా బండి సంజయ్ కార్యాలయ చొరవతో స్వదేశానికి తిరిగి రావడం గమనార్హం. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ మయన్మార్ లో పలువురు తెలుగు రాష్ట్రాల యువతతోపాటు వందలాది మంది భారతీయులు సైబర్ క్రైమ్ వెట్టి చాకిరి చేస్తున్నట్లు తమకు సమాచారం ఉందని, త్వరలోనే వారందరినీ స్వదేశానికి రప్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు.

## ముగిసిన కసిరెడ్డి విచారణ

### కీలక అంశాలు రాబట్టిన సిట్ అధికారులు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఏపీ లిక్కర్ స్కాంలో ప్రధాన నిందితుడు రాజ్ కసిరెడ్డి విచారణ ముగిసింది. సిట్ కార్యాలయంలో దాదాపు 12 గంటల పాటు విచారణ సాగింది. ఈ కేసుకు సంబంధించి సిట్ సేకరించిన ఆధారాలను చూపించి రాజ్ కసరెడ్డిని అధికారులు ప్రశ్నించారు. కొన్ని అంశాలు తనకు తెలియదని, సంబంధం లేదని కసిరెడ్డి చెప్పినట్లు సమాచారం. మద్యం కుంభకోణంలో కసిరెడ్డి నుంచి సిట్ బృఎందం కీలక సమాచారం రాబట్టినట్లు తెలుస్తోంది. విచారణ ముగిసిన తర్వాత వైద్య పరీక్షల నిమిత్తం రాజ్‌ను ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. అనంతరం కసిరెడ్డిని విజయవాడ కోర్టులో సిట్ అధికారులు హాజరుపర్చనున్నారు. గత ప్రభుత్వ హయాంలో మద్యం కుంభకోణానికి సంబంధించి రాజ్ కసిరెడ్డి కీలక సూత్రధారిగా సిట్ అధికారులు గుర్తించారు. ఈ నేపథ్యంలో పలుమార్లు రాజ్‌కు నోటీసులు ఇచ్చినప్పటికీ దుమ్మాకొట్టేశారు. సిట్ అధికారులకు సహకరించకుండా తప్పించుకుని తిరుగుతుండటంతో అతడిపై ప్రత్యేక నిఘా పెట్టారు. ఈ క్రమంలో నిన్న శంషాబాద్ ఎయిర్‌పోర్టులో కసిరెడ్డిని అరెస్ట్ చేశారు పోలీసులు. రాత్ర సమయంలో హైదరాబాద్ నుంచి విజయవాడ సిట్ కార్యాలయానికి తీసుకొచ్చారు. ఈరోజు తెల్లవారుజామున నాలుగు గంటల వరకు కసిరెడ్డిని సిట్ అధికారులు ప్రశ్నించారు. మద్యం కుంభకోణానికి సంబంధించి వివిధ రూపాల్లో రాజ్‌ను విచారించారు. విచారణలో భాగంగా సాంకేతికపరమైన అంశాలతో పాటు మద్యం లావాదేవీలపై కూడా, డిస్టరీ కంపెనీలకు అనుమతులు ఏ విధంగా ఇచ్చారు అనే దానిపై ప్రశ్నించినట్లు తెలుస్తోంది. ఇప్పటికే ఈ కేసులో పలువురి వద్ద నుంచి సేకరించిన స్టేట్‌మెంట్లను కసిరెడ్డి ముందు ఉంచి విచారించారు సిట్ అధికారులు. కొన్ని మంతనాలు చేసినట్టు కసిరెడ్డి ఒప్పుకున్నప్పటికీ మరికొన్నింటిలో తనకు ఎటువంటి సంబంధం లేదని చెప్పినట్లు తెలుస్తోంది. మరోవైపు మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి, ఎంపీ మిథున్ రెడ్డి, మరికొంత మంది నుంచి సేకరించిన స్టేట్‌మెంట్ల ఆధారంగా మరికొన్ని ప్రశ్నలు సంధించినప్పటికీ కసిరెడ్డి తనకు తెలియదు అనే సమాధానం ఇచ్చినట్లు తెలుస్తోంది. ఈక్రమంలో మరోసారి ఈరోజు ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు రెండో విడతగా విచారణ జరిపారు. పదే పదే అనేక అంశాలు ప్రస్తావించినప్పటికీ కూడా కసిరెడ్డి పూర్తి స్థాయిలో సమాచారం ఇవ్వనట్లు తెలుస్తోంది. ఇక నిన్న సాయంత్రం 6 గంటల ముందే ఆయనను అదుపులోకి తీసుకున్న నేపథ్యంలో ఈరోజు సాయంత్రం ఆరు గంటలలోపు కోర్టులో హాజరుపర్చాల్సి ఉంది . దీంతో విచారణను ముగించి కసిరెడ్డి నేరుగా విజయవాడ ప్రభుత్వాస్పత్రికి తరలించారు. వైద్య పరీక్షల అనంతరం నేరుగా విజయవాడ కోర్టులో హాజరుపర్చనున్నారు. కసిరెడ్డికి న్యాయమూర్తి రిమాండ్ విధించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

# దేశవ్యాప్త కులగణనకై చేపట్టిన ఆమరణ దీక్ష విరమణ




- కార్యక్రమంలో పాల్గొన్న విపక్ష నేతలు
- విరమింప చేసిన బీపీ మండల్ మనవడు సూరజ్ మండల్
- హాజరైన కాంగ్రెస్ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న
- కుల గణన సాధించే వరకు పోరాడుతాం
- బీసీ ఆజాది ఫెడరేషన్ అధ్యక్షుడు జక్కుని సంజయ్ బత్తుల సిద్దేశ్వర్ పటేల్

దేశవ్యాప్తంగా కుల గణన చేపట్టాలని, తెలంగాణ బీసీ బిల్లును తొమ్మిదో షెడ్యూల్లో చేర్చాలని డిమాండ్ చేస్తూ గత 22 రోజులుగా ఢిల్లీలో బీసీ ఆజాది ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్న బత్తుల సిద్దేశ్వర్ ఆరోగ్యం క్షీణించింది, మంగళవారం తెలంగాణ భవన్ వద్ద బీసీ అజాది ఫెడరేషన్ జాతీయ అధ్యక్షులు జక్కని సంజయ్ కుమార్ అధ్యక్షతన దీక్ష విరామ సదస్సు జరిగింది.

దీక్షపరుడు బత్తుల సిద్దేశ్వర్ కు ఆమ్ ఆద్మీ పార్టీ పార్లమెంటరీ నేత సంజయ్ సింగ్, ఏఐసిసి ఓబీసీ సెల్ చైర్మన్ అనిల్ జైహింద్, బీపీ మండల్ మనవడు ప్రొఫెసర్ సూరజ్ మండల్, యంఎల్సి తీన్మార్ మల్లన్న, సుప్రీంకోర్టు న్యాయవాదులు డాక్టర్ కే.ఎస్ చౌహన్, ఎక్కా, బీసీ ఇంటలెక్చువల్ ఫోరం జాతీయ అధ్యక్షులు ఆళ్ల రామకృష్ణ, బీసీ ఆజాది ఫెడరేషన్ జాతీయ అధ్యక్షులు జక్కని సంజయ్ కుమార్ లు నిమ్మరసం తాగించి దీక్ష విరమింప చేశారు. ఈ సందర్భంగా సంజయ్ సింగ్ మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా కుల గణన చేయాలని గత 2018 నుంచి పోరాటం చేస్తున్నామని, 2018లో పార్లమెంట్ లో రాజ్ నాథ్ సింగ్ 2021 జనాభా గణనలో కుల గణన చేస్తామని హామీ ఇచ్చారని కానీ నేటికీ జన గణననే చేయలేదని ప్రభుత్వం వెంటనే జన గణన ప్రక్రియ చేపట్టాలని జన గణనలో కుల గణన చేయాలని డిమాండ్ చేశారు. ఏఐసిసి ఓబిసి సెల్ చైర్మన్ అనిల్ జైహింద్ యాదవ్ మాట్లాడుతూ కుల గణనకు కాంగ్రెస్ పార్టీ మద్దతు తెలుపుతుందని ప్రభుత్వం కుల గణన విషయంలో వారి వైఖరిని స్పష్టం చేయాలని కోరారు, కేంద్ర ప్రభుత్వంలో బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు, మహిళా బిల్ లో బీసీ కోటాను ప్రకటించాలని డిమాండ్ చేశారు, ప్రభుత్వానికి బిసిలపై చిత్త శుద్ధి ఉంటే బీసీలకు బడ్జెట్ కేటాయింపులు చేయాలని డిమాండ్ చేశారు. బీపీ మండల్ మనువడు ప్రొఫెసర్ సూరజ్ మండల్ మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా బీసీల పోరాటాన్ని బలోపేతం చేస్తామని, మెమెంతో మాకంత వాటా కోసం దేశ వ్యాప్తంగా బీసీ ఆజాది పోరాటం చేస్తామని అన్నారు, ఈ పోరాటంతో బీసీల హక్కులను సాధిస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు. యంఎల్ఎల్సి తీన్మార్ మల్లన్న మాట్లాడుతూ తెలంగాణ బీసీ బిల్లును తొమ్మిదో షెడ్యూల్లో చేర్చాలని డిమాండ్ చేశారు, తెలంగాణ రాష్ట్రంలో బీసీల వాటాను అమలు చేయాలని డిమాండ్ చేశారు. బీసీ ఆజాది ఫెడరేషన్ జాతీయ అధ్యక్షులు జక్కని సంజయ్ మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా కుల గణన జరిగే వరకు పోరాటం చేస్తామని, మే 5 నుంచి త్వరలో తెలంగాణలో బీసీల పల్లె బాట కార్యక్రమాన్ని చేపడుతామని, తెలంగాణలోని బిజెపి ఎంపీల ఇలాకాలో రిలే దీక్షలు చేపడుతామని ప్రకటించారు, త్వరలో దేశ వ్యాప్తంగా బీసీ ఆజాది యాత్ర చేపడుతామని రానున్న పార్లమెంటు సమయంలో మళ్ళీ పోరాడుతామని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ ఇంటెలెక్టువల్ ఫోరం కన్వీనర్ అల్ల రామకృష్ణ, నాయకులు చాపర్తి కుమార్ గాడ్గే, కొంగర నరహరి, బత్తుల రాంనర్సయ్య, చింతంకింది వెంకటస్వామి, విశ్వపతి, ఊరకొండ శివ, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## వక్ఫ్ బోర్డు చట్టాన్ని కాదు వక్ఫ్ బోర్డునే రద్దు చేయండి

విజయవాడ, బ్యూరో : వక్ఫ్ బోర్డు చట్టాన్ని కాదు వక్ఫ్ బోర్డు నే రద్దు చేయాలని, పేద ముస్లిం సమాజానికి ఉపయోగపడని వక్ఫ్ బోర్డు అవసరం లేదని కేంద్ర ప్రభుత్వానికి సూచించారు.ముస్లిం పర్సనల్ లా బోర్డు బోర్డ్ ఆఫ్ ఇండియా రాష్ట్ర అధ్యక్షులు అల్తాఫ్ రజా.వందల సంవత్సరాల నుండి మా పూర్వీకులకు సంబంధించిన భూములను 1958లో బలవంతంగా సర్వే చేసి 1962 గజిట్లో చేర్చి అప్పటి ప్రభు త్వం చేసిన తప్పుడు నిర్ణయాలతో మా భూములు రక్షిస్తామని మాయమాటలు చెప్పి దశలవారీగా చట్ట సవరణలు మాఫియాలకు అక్రమ దారులకు అనుకూలంగా ఉండే విధంగా చట్ట సవరణలు చేయటం వలన ముస్లిం సమాజం చాలా విధాలుగా నష్టపోయింది.రోజు రోజుకి పేదరికంతో ఇబ్బంది పడుతున్న ముస్లిం సమాజం. ....పేద ముస్లిం మైనార్టీలకు ఏమాత్రం లాభం చేయని వక్ఫ్ వ్యవస్థ రద్దు ఎందుకు చేయకూ డదు? అని అల్తాఫ్ రజా ప్రశ్నించారు. వక్ఫ్ బోర్డు పేద ముస్లిం ఆడపిల్లలకు పెళ్లిళ్ల కోసం కానీ పేద ముస్లింల చదువుల కోసం కానీ వారి సంక్షేమానికి ఉపయోగపడనప్పుడు అలాంటి వర్క్ బోర్డు వ్యవస్థ అవసరమా? అన్నారు.వక్ఫ్ బోర్డ్ అంటే ఏమిటి. ఎనామస్ బాడీ సూపర్ రేసింగ్ అథారిటీ.. రాజకీయంతో ఎటువంటి సంబం ధం లేని ముతవల్లీలు. న్యాయవాదులు మత గురువులు ప్రజలచే ఎన్నుకోబడిన ముస్లిం మైనార్టీ పార్లమెంట్ శాసన సభ్యులు కానీ మండలి సభ్యులు కానీ లేక మాజీలు గాని పార్టీలకు అతీతంగా ఎన్నుకోబడిన వ్యక్తుల మరియు ఐఏఎస్ ఐపీఎస్ మైనార్టీ వ్యక్తులు కమిటీ... ముస్లిం మైనార్టీలకు సంబంధించిన ఆస్తుల రక్షణ కొరకు నిర్ణయాలు తీసుకొటకు ఆక్రమణదారుల పై చర్యలు తీసుకొనుటకు మాత్రమే వక్ఫ్ బోర్డు వ్యవస్థను తీసుకురావడం జరిగిందని తెలిపారు. అలాంటి వ్యవస్థను రాజకీయ వ్యవస్థగా మార్చి రాజకీయ తొత్తులుగా అధికారులు కమిటీ వారు కలిసి వక్ఫ్ ఆస్తి అంటే పూర్తిగా హక్కుదారులు మేమే అన్నట్టు తప్పుడు వ్యవహారాలతో ఆక్రమ ణదా రులకు మాఫియాలకు తొత్తులుగా మార్చడం వలన ముస్లిం మైనార్టీలకు ఎంతగానో నష్టం కలిగించి..వక్ఫ్ బోర్డు రాజకీయ నాయకుల తొత్తులుగా మారటమే కాకుండా మసీదులు దర్గాల కమిటీల వ్యవహారాల్లో కూడా రాజకీయ నాయకుల పెత్తనం చేరడంతో వ్యవస్థ పూర్తిగా నాశనానికి కారణమైందన్నారు.

# డిస్కంల బలోపేతం, సుస్థిరాభివృద్ధి దిశగా విద్యుత్ రంగం

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆధ్వర్యంలో విజయవాడ నోవాటెల్ హోటల్లో విద్యుత్ రంగ సంస్కరణలపై వివిధ రాష్ట్రాలకు చెందిన విద్యుత్ శాఖ మంత్రుల 4 వ సమావేశం మంగళవారం నాడు జరిగింది. ఈ సమావేశానికి కేంద్ర విద్యుత్ శాఖ సహాయ మంత్రి శ్రీ పాద యస్సో నాయిక్ అధ్యక్షత వహించారు. ఉత్తరప్రదేశ్, రాజస్థాన్, తమిళనాడు, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల నుంచి విద్యుత్ శాఖ మంత్రులు, సీనియర్ అధికారులు హాజరయ్యారు. రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృఎత్వంలో ఆంధ్రప్రదేశ్ విద్యుత్ రంగాన్ని సమర్థవంతంగా ముందుకు తీసుకు వెళ్తున్నట్లు తెలిపారు. డిస్కంలను ఆర్థికంగా బలోపేతం చేయడంతో పాటు, సుస్థిరాభివృఎద్ధి దిశగా రాష్ట్ర ప్రభుత్వం అడుగులు వేస్తోందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి విద్యుత్ రంగంలో కీలక సంస్కరణల అమలుకు నాంది పలికినట్లు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా కేంద్ర విద్యుత్ శాఖ సహాయ మంత్రి శ్రీ పాద యస్సో నాయిక్ మాట్లాడుతూ విద్యుత్ పంపిణీ సంస్థల ఆర్థిక స్థితి, యాజమాన్య, నిర్వహణ సమస్యలను అధిగమించడానికి సమన్వయంతో సంస్కరణలు చేపట్టడం ఆవశ్యకమని అన్నారు. దీని కోసం రెగ్యులేటరీ సంస్కరణలు, రుణ పునఃరూపకల్పన, పునరుత్పాదక విద్యుత్ ఇంటిగ్రేషన్, విద్యుత్ స్టోరేజి పరిష్కారాలు, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వంటి ఆధునిక సాంకేతికతలను ఉపయోగించి విద్యుత్ పంపిణీ వ్యవస్థల బలోపేతానికి ప్రతీ ఒక్కరూ కృఎషి చేయాలని పిలుపునిచ్చారు. అదే విధంగా టారిఫ్ ల సమీక్ష తోపాటు ఏపీటిఈఎల్ లాంటి సంస్థలను శక్తివంతం చేయడం, టారిఫ్ ఆర్డర్లు, నెట్ మీటరింగ్ విధానాలను సరళీకృఎతం చేయడం లాంటి చర్యలను చేపట్టడం ద్వారా డిస్కంలను నష్టాల బారి నుంచి గట్టెక్కించవచ్చని సూచించారు. బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టమ్స్ విస్తరణకు రూపొందించాలని పేర్కొన్నారు.

స్పష్టమైన మార్గదర్శకాలను రూపొందించాలని పేర్కొన్నారు. రాజస్థాన్ విద్యుత్ శాఖ మంత్రి హీరా లాల్ నగర్ మాట్లాడుతూ రాజస్థాన్ లో పీఎం సూర్య ఘర్ ముఫ్త్ బిజిలీ యోజన ద్వారా 2025-26 నాటికి 36,700 మెగావాట్ల రూఫ్ టాప్ సోలార్ సామర్థ్యాన్ని ఏర్పాటు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. అలాగే 77 లక్షల మందికి పైగా వినియోగదారులకు నెలకు 150 యూనిట్ల వరకు ఉచితంగా విద్యుత్ అందించడానికి చర్యలు చేపడుతున్నామని వెల్లడించారు.

సూర్య
విజయవాడ
బుధవారం
23 ఏప్రియల్ 2025
4
సంపాదకీయం
editpage@suryaa.com

# ఇస్రో స్పేడెక్స్: నూతన చరిత్రకు నాంది

ఇస్రో ( భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ) ఇటీవల చేపట్టిన స్పేడెక్స్ మిషన్ ద్వారా భారతదేశం అంతరిక్ష పరిశోధనలో మరో గొప్ప మైలురాయిని చేరుకుంది. ఈ మిషన్లో భాగంగా రెండో డాకింగ్ ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేసింది. ఈ విషయాన్ని కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ ఏప్రిల్ 21 ఉదయం ఎక్స్ ద్వారా ప్రకటించారు. ఈ మిషన్ విజయవంతంగా రెండవ డాకింగ్ను పూర్తి చేసి, భారత అంతరిక్ష సామర్థ్యాలను ప్రపంచం ముందు ప్రదర్శించింది. స్పేడెక్స్ మిషన్ ప్రధానంగా అంతరిక్షంలోని రెండు ఉపగ్రహాలను ఒకదానితో ఒకటి డాకింగ్ చేయగల సామర్థ్యాన్ని పరీక్షించడమే లక్ష్యంగా నిర్వహించబడింది. ఈ మిషన్ విజయవంతం కావడం ద్వారా, భారత్ అమెరికా, రష్యా, చైనా వంటి దేశాల సరసన నిలిచింది, ఇవన్నీ ఈ టెక్నాలజీని ఇప్పటికే అభివృద్ధి చేశాయి. స్పేడెక్స్ మిషన్ పరిచయంగా చెప్పాలంటే, ఇది ఇస్రో అత్యంత ప్రతిష్ఠాత్మకంగా రూపొందించిన ప్రయోగం. ఇందులో SDX-01 అనే ఛేజర్ ఉపగ్రహం మరియు SDX-02 అనే టార్గెట్ ఉపగ్రహం ఉన్నాయి. ఈ రెండు ఉపగ్రహాలు 475 కిలోమీటర్ల ఎత్తులో ఒక వృత్తాకార కక్ష్యలోకి ప్రవేశించాయి. డాకింగ్ టెక్నాలజీ అనేది రెండు ఉపగ్రహాలను ఒకే విధంగా కలిపి, అవి మానవహితంగా లేదా స్వయం నియంత్రితంగా కలిసి పనిచేసేలా చేసే ఒక క్లిష్టమైన వ్యవస్థ. ఇది అంతరిక్ష ప్రయోగాల్లో అత్యంత కీలకమైన అంశం. అంతర్జాతీయ అంతరిక్ష స్థావరం (ఐఎస్ఎస్) వంటి ప్రాజెక్టులు డాకింగ్ టెక్నాలజీ ద్వారానే నిర్మించబడ్డాయి. ఇప్పుడు భారత్ కూడా స్వంత అంతరిక్ష స్థావరాన్ని నిర్మించేందుకు సిద్ధంగా ఉంది. ఈ మిషన్ 2024 డిసెంబర్ 30న ప్రారంభమైంది. మొదటిసారిగా రెండు ఉపగ్రహాలు వేర్వేరుగా కక్ష్యలో ప్రవేశించి, స్వయం నియంత్రణతో ముందుకు సాగాయి. డాకింగ్ ప్రక్రియను మొదట 2025 జనవరి 16న విజయవంతంగా పూర్తి చేశారు. రెండు ఉపగ్రహాలు ఒకదానిని మరొకటి కనిపెట్టి, సమాంతరంగా కదులుతూ, అవసరమైన కోణం, వేగం, దూరం లాంటి అంశాలను ఖచ్చితంగా సమన్వయం చేసుకొని డాకింగ్ చేయడంలో విజయం సాధించాయి. ఈ ప్రక్రియ అంతే తేలిక కాదు. డాకింగ్ సమయంలో మైక్రోమీటర్ల స్థాయిలో కదలికలను నియంత్రించాల్సి ఉంటుంది. చిన్న పొరపాటు కూడా కూడామొత్తం ప్రాజెక్ట్ నే అపాయంలోకి నెట్టేస్తుంది. . ఇస్రో శాస్త్రవేత్తలు అనేక సిమ్యులేషన్లు, గ్రౌండ్ ట్రయల్స్ ద్వారా ఈ పరిజ్ఞానాన్ని మెరుగుపరిచారు. ఈ ప్రయోగం ద్వారా, భారత్ డాకింగ్ వ్యవస్థల్లో కొత్త సామర్థ్యాలను పొందింది. ఇది భవిష్యత్తులో చేపట్టబోయే గగనయాన్ మిషన్, చంద్రయాన్-4 వంటి కీలక ప్రయోగాల్లో మరింత ఉపయోగపడుతుంది. మానవులను అంతరిక్షంలో పంపించాలంటే డాకింగ్ టెక్నాలజీ తప్పనిసరి. ఉదాహరణకు, ఒక క్యాప్సూల్ రాకెట్ నుండి విడిపోయిన తర్వాత, అంతరిక్ష స్థావరంతో కలవాల్సిన అవసరం ఉంటుంది. అలాంటి పరిస్థితుల్లో డాకింగ్ వ్యవస్థ కీలకమవుతుంది. అంతేకాకుండా, భవిష్యత్తులో చేపట్టే భారత అంతరిక్ష స్థావరాన్ని నిర్మించడంలో ఈ మిషన్ ద్వారా వచ్చిన పరిజ్ఞానం మార్గదర్శిగా నిలుస్తుంది. డాకింగ్ టెక్నాలజీని అభివృద్ధి చేయడం అనేది చాలా సవాలుతో కూడిన ప్రక్రియ. ఈ మిషన్ ప్రారంభంలో కొన్ని సాంకేతిక సమస్యలు ఎదురయ్యాయి. ఉదాహరణకు, రెండు ఉపగ్రహాల మధ్య వాంఛిత దూరాన్ని కల్పించడంలో కష్టా లు ఎదురయ్యాయి. అయినప్పటికీ, ఇస్రో శాస్త్రవేత్తలు అవి ఎదుర్కొని, పరిష్కరించి, డాకింగ్ను విజయవంతంగా నిర్వహించారు. ఈ సాంకేతిక విజయాలు ఈ రంగంలో భారతదేశ స్థానం పెంచాయి. అంతేకాక, ఇతర దేశాలతో సహకారం కలిగి, వాణిజ్యపరంగా కూడా ఈ టెక్నాలజీని వాడుకునే అవకాశాలు పెరిగాయి.

ఇస్రో స్పేడెక్స్ మిషన్ విజయవంతం కావడం ద్వారా, భారతదేశం అంతరిక్ష పరిశోధనలో అగ్రగామిగా ఎదుగుతోంది. ఈ మిషన్ ఫలితంగా భారతదేశానికి స్వతంత్రంగా అంతరిక్ష ఉపగ్రహాలను నిర్వహించే సామర్థ్యం లభించింది. ఇది కేవలం మానవ మిషన్లకే కాకుండా, ఉపగ్రహ మరమ్మత్తులు, ఇంధన భర్తీ, వ్యర్థాల తొలగింపు వంటి సేవల్లో కూడా కీలకంగా మారుతుంది. అంతరిక్ష వ్యర్థాల సమస్య, ప్రపంచ అంతరిక్ష పరిశోధనలో ఒక పెద్ద సమస్యగా మారుతోంది. డాకింగ్ టెక్నాలజీ ద్వారా వ్యర్థ ఉపగ్రహాలను పట్టుకుని, వాటిని కక్ష్య నుండి బయటకు తీసుకెళ్లే అవకాశాలు ఏర్పడతాయి.

భవిష్యత్తు దృష్టిలో ఈ మిషన్ అనేక ప్రయోజనాలను కలిగించనుంది. స్పేడెక్స్ టెక్నాలజీ ఆధారంగా భారతదేశం మిషన్ల యొక్క జీవితకాలాన్ని పొడిగించగలదు. ఉదాహరణకు, ఒక వృద్ధ ఉపగ్రహానికి ఇంధనం అందించడం, లేదా దాని భాగాలను మారుస్తూ మరల ఉపయోగించగల సామర్థ్యం స్పేడెక్స్ వల్ల సాధ్యమవుతుంది. అంతే కాకుండా, ఇది "ఆన్ ఆర్బిట్ సర్వీసింగ్ " అనే పద్ధతికి ఆరంభం కూడా. డాకింగ్ టెక్నాలజీని ప్రైవేట్ రంగం ద్వారా వాణిజ్య పరంగా అభివృద్ధి చేయాలన్న ఇస్రో ప్రణాళికలలో ఇది కీలకం. ఇదివరకు ఈ టెక్నాలజీ అమెరికా మరియు రష్యా వంటి కొన్ని దేశాలకు మాత్రమే పరిమితం అయ్యింది. ఇప్పుడు స్పేడెక్స్ విజయం కారణంగా, ఇలాంటి అధునాతన సాంకేతికత భారత శాస్త్రవేత్తల చేతుల్లోకి వచ్చింది. దీని ప్రయోజనాలు అమితంగా ఉంటాయి. ఒక ఉపగ్రహం కాలపరిమితి ముగిసిన తర్వాత తిరిగి భూమిపైకి తీసుకురాకుండా, లేదా కొత్త ఉపగ్రహం పంపకుండానే, కక్ష్యలోనే మరమ్మత్తులు చేసి వాడుకోవచ్చు. ప్రపంచవ్యాప్తంగా ప్రస్తుతం వేల సంఖ్యలో ఫంక్షన్ లేని ఉపగ్రహాలు, వ్యర్థ పరికరాలు కక్ష్యలో తిరుగుతున్నాయి. వీటిని అంతరిక్ష వ్యర్థాలు అంటారు. ఇవి క్రియాశీల ఉపగ్రహాలకు ప్రమాదం కలిగించే అవకాశం ఉంది. స్పేడెక్స్ మిషన్ ఆధారంగా, ఇస్రో వ్యర్థ ఉపగ్రహాలను డాకింగ్ చేసి, వాటిని భద్రంగా బయటకు తీసుకెళ్లే టెక్నాలజీపై కూడా దృష్టి పెడుతోంది. భవిష్యత్తులో, భారతదేశం అంతరిక్ష వ్యర్థాలను తొలగించే ప్రత్యేక మిషన్లు కూడా పంపే అవకాశముంది. ఇది అంతర్జాతీయ స్థాయిలో ఒక పెద్ద సేవగా మారుతుంది. గగనయాన్ మిషన్ ౼ భారత్ తొలిసారి మానవులను అంతరిక్షంలోకి పంపే ప్రయత్నం ౼ ఇప్పటికే ప్రజల్లో ఉత్సాహాన్ని రేకెత్తిస్తోంది. స్పేడెక్స్ మిషన్ విజయవంతం కావడం ద్వారా, మానవ అంతరిక్ష ప్రయోగాల్లో ఉపయోగించే అత్యంత కీలకమైన టెక్నాలజీ, అంటే డాకింగ్ టెక్నాలజీపై భారతదేశం నైపుణ్యం సాధించింది. భవిష్యత్తులో గగనయాత్రికులు అంతరిక్ష స్థావరంతో డాకింగ్ చేయాలన్నప్పుడు, స్పేడెక్స్ లో అభివృద్ధి చేసిన వ్యవస్థలు ఉపయుక్తమవుతాయి. ఇది గగనయాన్కు సాంకేతికంగా పునాది వేసింది.

ఈ మిషన్ ద్వారా సాధించిన విజయం భారత్ను అంతరిక్ష పరిశోధనలో కొత్త అధ్యాయానికి నడిపిస్తోంది. ఇస్రో ఇప్పటికే చంద్రయాన్, మార్స్ ఆర్బిటర్ మిషన్, ఆస్ట్ర మిషన్ల ద్వారా ప్రపంచంలో తన సత్తా చాటింది. ఇప్పుడు స్పేడెక్స్ మిషన్ ద్వారా అది సాంకేతికతలోను మరింత ముందుకు వెళ్లింది. ఇది కేవలం ఒక ప్రయోగం మాత్రమే కాదు, ఇది భవిష్యత్తు అంతరిక్ష మిషన్లకు ఒక పునాది. మొత్తంగా చెప్పాలంటే, స్పేడెక్స్ మిషన్ భారత అంతరిక్ష పరిశోధనకు ఒక గొప్ప విజయంగా నిలిచింది. ఇది దేశానికి ఒక కొత్త టెక్నాలజీని అందించడమే కాకుండా, భవిష్యత్తులో స్వతంత్రంగా గగనయాత్రలు చేయగల నైపుణ్యాన్ని ఇచ్చింది. ఈ ప్రయోగం ద్వారా ఇస్రో తన సాంకేతిక సామర్థ్యాన్ని మరోసారి నిరూపించుకుంది. స్పేడెక్స్ మిషన్ విజయవంతం కావడం ద్వారా భారతదేశం అంతరిక్ష రంగంలో మరింత శక్తివంతమైన దేశంగా ఎదగబోతున్నది.



# మరో ఉద్యమానికి సిద్ధం కావాలి..!

- ఇప్పటికీ కొనసాగుతున్న పోరాటాల పరంపర
- ప్రజాస్వామిక ఉద్యమాలకు ఊతం ఇచ్చిన మాదిగ దండోరా
- ప్రపంచ చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించ దగ్గ మూడు దశాబ్దాల ఉద్యమం
- శక్తి వంచన లేకుండా తన జీవితాన్ని ధార పోసిన మంద కృష్ణ మాదిగ
- ఎట్టకేలకు లభించిన ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ సమస్య పరిష్కారం

సయ్యద్ ఇస్మాయిల్,
9494451414

చేయాల్సింది చాలా ఉంది. చెప్పాల్సింది ఇంకా మిగిలే ఉంది. ఈ మాటలు ప్రఖ్యాత తెలుగు రచయితవి. ఆయన ఏ ఉద్దేశంతో అన్నారో అనే సంగతి అట్లా ఉంచితే. తెలుగు నాట దళిత, బహుజనులు ఐక్య ఉద్య మాలు బలంగా నిర్మించ బడాలి అని ప్రజలు కోరుకుంటున్న ఈ సందర్భానికి సరి పోతుంది. నాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో కంచికచర్ల కోటేశు నుండి మొదలు కారంచేడు, చుండూరు వరకు ఉన్న పోరాటాల పరంపర ఒకటి. ఆ తర్వాత జరిగిన ఘటనలు చాలానే ఉన్నాయి. అయితే 1994 ప్రాంతంలో ప్రారంభం అయిన మాదిగ హక్కుల దండోరా దళిత ఉద్యమాన్ని మరింత విస్తృతం చేసింది. ప్రజాస్వామిక ఉద్యమాలకు ఊతం ఇచ్చింది. అంతే కాదు అంబేద్కర్ ఆలోచనకు అనుగుణంగా ఉద్యమాలు ఎట్లా చేయాలో నిరూపించింది. ఈ ఉద్యమానికి నాయకత్వం మహించిన మందా కృష్ణ మాదిగ తిరుగులేని ప్రజాభిమానాన్ని సొంతం చేసుకున్నారు. ప్రధాన స్రవంతి రాజకీయాలను, ఆలోచనలను తీవ్రంగా ప్రభావితం చేయగలిగారు. మూడు దశాబ్దాల పాటు సాగిన మాదిగ దండోరా ఉద్యమం ప్రపంచ చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించ దగినది. అట్టడుగు వర్గాల ప్రజలు తమ హక్కుల కోసం ఏయే రూపాల్లో పోరాటాలు చేయాలో, చేస్తారో, చేసి విజయం సాధిస్తారో ఈ ఉద్యమం నిరూపించింది. మంద కృష్ణ మాదిగ నేతృత్వం లో ఎమ్మార్పీఎస్ కేవలం తన ఉద్యమం లక్ష్యం కోసం మాత్రమే పోరాటం చేయలేదు. నాటి సమకాలీన అంశాలను ఎజెండగా చేసుకుని పోరాటాలు చేసింది. ప్రజలకు విజయం సాధించి పెట్టింది. ఇదంతా కూడా విడివిడి అంశాలుగా ఉన్నాయి. అయితే నాయకత్వం మాత్రం ఒక్కటే. అనేక సామాజిక సమస్యలు తీసుకుని పరిష్కారం కోసం రాజీ లేని పోరు చేసింది , ప్రజా పోరాటాలు సాగించింది మహత్తర తెలంగాణ ఉద్యమంలో భాగస్వామి అయింది. క్రియా శీలక పాత్ర పోశించింది అమరుల కోసం పోరాడింది. ప్రత్యేక ప్రతిభావంతుల కోసం ఉద్యమించింది. వారి ఆత్మగౌరవాన్ని కాపాడింది. వారి హక్కులు సాధించింది. ఇట్లా విస్మరణకు గురైన వారి గోసను పట్టించుకున్నది. తానే ఉద్యమాలకు పట్టుగొమ్మ అయింది. తెలంగాణలో భూ సంస్కరణలపైన ఉద్యమించింది దండోరా. ఎస్సీ ఉపకులాలు, ఎస్టీలు, బీసీ లు, మైనార్టీ అగ్రవర్ణ పేదలపై ఎక్కడ దాడులు జరిగినా తానే ముందు ఉండి ఉద్యమాన్ని నడిపించారు మంద కృష్ణ మాదిగ. ఇదంతా ముప్పైయేళ్లుగా తెలుగు సమాజం చూస్తున్న విషయాలు. గమనంలో ఉంచుకున్న అంశాలు.

తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ లలో ఇప్పుడు ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ సమస్య పరిష్కారం అయింది. కాస్త అటు ఇటుగా మాదిగ హక్కుల దండోరా నాయకత్వం కోరుకున్నట్లుగానే ఫలితం వచ్చింది. ఉప కులాలకు అన్యాయం జరుగొద్దని కృష్ణ మాదిగ కొన్ని అంశాలను ప్రభుత్వాల ముందు ఉంచారు. ఏదో విధంగా సమస్య పరిష్కారం అయింది కాబట్టి దాని గురించి పట్టించుకోవద్దని చాలా మంది శ్రేయోభిలాషులు ఆయనకు సూచించారు. దానికి ఆయన సమ్మతించారు. ఈ ఉద్యమం మూడు దశాబ్దాలు సజీవంగా ఉంచడం లో రాజీ లేని పోరు సాగించడం లో మంద కృష్ణ మాదిగ శక్తి వంచన లేకుండా జీవితాన్ని ధార పోశారు,అదేవిధంగా అమరుల త్యాగాలు, ఎమ్మార్ పీఎస్ శ్రేణులు సప్పండ వర్గాల పాత్ర మరువ లేనిది ఎట్టకేల కు సుదీర్ఘ కాలం సాగిన పోరు ఫలించింది, మరిప్పుడేమిటీ.? ఉద్యమ నేత మంద కృష్ణ మాదిగ ఏ రకమైన నిర్ణయం తీసుకుంటారు ..? ఈ ప్రశ్న సమాజం నుంచి ఉత్పన్న మవుతోంది గతం లో 1997-98ల నాటి రాజకీయ సందర్భంలో నాటి మహాజన ఫ్రంట్ ఓ ప్రయో గం చేసింది. ఫలితాలు సంగతి ఎట్లా ఉన్నా బహుజన రాజకీయం, బహుజనుల హక్కుల గురించిన చర్చ బలంగా తీసుకురాగలిగింది. అందులో ఉ.సా. లాంటి వారితో పాటు మందకృష్ణ మాదిగ మరి కొంత మంది నాయకులతో ప్రజల్లోకి వెళ్ళారు నాడు ప్రధాన స్రవంతిలో దళిత బ హుజన ఉద్యమాలకు నాయకత్వం వహించిన వారూ ఉన్నారు. ఆ తర్వాత పరిస్థితులు మారిపోయాయి. చరిత్రలో నిలిచి పోయే సామాజిక ఉద్యమాలు మంద కృష్ణ మాదిగ నేతృత్వం లో అనేకం జరిగాయి గుండె జబ్బులతో బాధ పడుతున్న నిరుపేద పిల్లలకోసం పెద్ద ఎత్తున ఉద్యమించిన ఫలితం 2004లో ఆరోగ్య శ్రీ పథకం అమలు జరిగింది ఇది మందకృష్ణ విజయం,2002 రిజర్వేషన్ లో ప్రమోషన్ల ఉద్యమం కూడా హక్కును సాధించుకుంది, 2007 వికలాంగుల ఆత్మగౌరవం పోరాటం పెన్షన్లు సాధించింది,2012 ౼ 13 నిరుపేదవృద్ధులు,వితంతులు గౌరవ ప్రధానంగా జీవించడానికి పెన్షల కోసం చేసిన పోరాట ఫలితం ఇవ్వాల్టికి అందుతున్న పెన్షన్ లు ఆ తర్వాత 2013'-14 తెల్ల రేషన్ కార్డుల పై బియ్యం కోటా పెంపు, 4నుంచి 6కిలోలకు పెంపు, అమలయ్యేదాకా పోరాటం చేసి సాధించారు, ఇక తెలంగాణ ఉద్యమం లో కీలక పాత్ర పోశించింది ఎమ్మార్పీఎస్ కేసీయార్ దీక్ష సమయం లో కుట్రలు పసిగట్టి వ్యూహాత్మ క ఎత్తు గడలతో ఉద్యమం సజీవంగా నిలబ డేటట్టు ప్రత్యక్షంగా ఉద్యమ నాయకత్వం తో నిలబడింది , కేసీఆర్ దీక్ష పూర్తి చేయించడం, రాష్ట్ర ప్రకటన దాకా కంటికి రెప్పలా మంద కృష్ణ మాదిగ కాపాడుకున్న మాట వాస్తవం, ఒకదశలో యూటీ అంటే యుద్ధమే అని నిలబడి ఉద్యమం బలంగా నిర్మించింది కూడా మందకృష్ణ భాగస్వామ్యంతోనే ఇట్లా అనేక సందర్భాల్లో సామాజిక శక్తులతో ఉద్యమించిన ఫలితమే తెలంగాణ రాష్ట్రం ఏర్పడింది. అయినా ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఉద్యమాలు సాగించారు మందకృష్ణ దళిత,గిరిజనుల పై హత్యాచారాలు, హత్యలు జరినప్పుడు సత్వరమే న్యాయం చేయాలని దోషులను శిక్షించేందుకు ఫాస్ట్ ట్రాక్ న్యాయ వ్యవస్థ అమలుకోసం చేసిన పోరాటం ఫలించింది, అలాగే అమరుల త్యాగాలు గుర్తించాలని, అమరుల కుటుంబాల ను ఆదుకోవాలని,2014లో కడుపుకోత మహాసభ నిర్వహించి మంద కృష్ణ మరోమారు తన బాధ్యతాయుత ఉద్యమ స్ఫూర్తి చాటారు, అనాథ పిల్లలకు, బిడ్డలు వదిలేసిన వృద్ధ తల్లి,దండ్రులను ఆదుకోవడం ప్రభుత్వాల బాధ్యత అని ఉద్యమ రూపం తీసుకుంది, ఎస్సీ, ఎస్టీ ల కోసం రూపొందించ బడిన హక్కుల కు భంగం కలిగిన ప్రతీ సారి పోరాడి తిరిగి హక్కులను కాపాడుకుంది, ఇట్లా దేశం లో ఏరాజకీయ శక్తి చేయలేనన్నీ పోరాటాలు సాగించి విజయాలు సాధించడం లో మంద కృష్ణ మాదిగ తిరుగులేని నేతగా చరిత్రలో కెక్కారు, ఇన్ని రకాల ఉద్యమాలు జరిగినప్పటికీ దేశంలో దళితబహుజన రాజకీయ ఎజెండా అట్లాగే మిగిలి పోయింది. దేశ రాజకీయాలను ప్రభావితం చేసిన రెండు సమకాలీన ఉద్యమాలనీ చెప్పొచ్చు అందులో ప్రత్యేక తెలంగాణ ఒకటికాగా రండోది మాదిగ హక్కుల దండోరా. ఈ దండోరా ఉద్యమాన్ని విజయ తీరాలకు చేర్చిన నాయకుడు మంద కృష్ణ మాదిగ ఇప్పుడు అంతే స్థాయిలో దాని కంటే రెట్టించిన శక్తితో దళిత, బహుజన ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లాల్సిన చారిత్రక అనివార్యత ఉన్నది. మన రాష్ట్రంలో బీసీలకు రాజ్యాధికారం గురించి మాట్లాడుతున్నారు. అయితే అందులో పార్టీలు మారిన వచ్చిన వారే ఎక్కువున్నారనే చర్చ ఉంది. రాజకీయ పార్టీలకు వంత పాడకుండా అంబేద్కర్ ఆలోచనా విధానంతో ముందుకెళ్లే నాయకుడు ఇప్పుడు కావాలి. ఇన్నాళ్లు విడివిడిగా ఉద్యమాలు చేసిన సామాజిక ఉద్యమ శ్రేణులన్నీ ఏకం కావాలి. అన్ని కులాలకు సంఘాలున్నాయి. నాయకులున్నారు. వీరికి ప్రేరణనిచ్చిన నాయకుడు కృష్ణ మాదిగ. ఆయనే ఇప్పుడు ముందు వరుసలో ఉండి ఈ సామాజకోద్యమ శ్రేణులకు దిశా నిర్ధేశనం చేయాల్సి ఉంది. వర్గీకరణ ఉద్యమం విజయవంతం అయింది... ఇప్పుడెం చేస్తారనే మీడియా అడిగిన ప్రశ్నకు సమాధానంగా ప్రజా సమస్యలపై మరింతగాపోరాటం చేస్తానని తాను ఎప్పుడూ ప్రజాక్షమేనని చెప్తున్న మంద కృష్ణ మాదిగ కీలక నిర్ణయం తీసుకుంటారని చర్చ ఇప్పుడు ప్రజల్లో ఉంది. గతం గత: అనే దాన్ని గుర్తుంచుకుని అంబేద్కర్ ఆలోచనా పరులు అంతా ఏకం కావాల్సిన అవసరం ఉంది. దేశంలో రాజకీయాలు మారుతున్నాయి. పార్టీలు వేరైనా దళితులు, ఆదివాసీ, గిరిజన, మైనార్టీ ల విషయంలో వాళ్లు అనుసరిస్తున్న ఆలోచనంతా ఒక్కటే. ఈ మర్మాన్ని గుర్తించాలి. మాన్యవర్ కాన్సీరాం చెప్పిన రాజకీయల దారిలో ముందుకు నడవాల్సిన అనివార్యత ఉంది. 1986ల నాటి దళితోద్యమ సామాజిక చైతన్యాన్ని మరో సారి పునరుజ్జీవింప చేసుకోవాల్సిన ఆశ్యకత ఎంతైనా ఉంది. సామాజిక వివక్ష, ఆర్థిక అసమానతలపై సీరియస్ గా ప్రజా పోరాటాలు చేయాల్సిన తరుణం కూడా ఇది తన సామాజికోద్యమ జీవితంతా ఉద్యమాలతోనే ముడిపడి ఉన్నది కాబట్టి కృష్ణమాదిగ లాంటి నాయకుడు ఈ శ్రేణులకు సారథ్యం వహించడం అవసరంగా కనిపిస్తున్నది, లక్ష్యంపై గురి పెట్టి అస్త్రాన్ని సంధించిన వాడే విజయాన్ని సాధిస్తాడనే వివేకానంద చెప్పారు. ఈ పని సరిగ్గా చేయగలిగే నాయకుడు కృష్ణ మాదిగే. ఈ విషయం చరిత్ర రుజువు చేస్తున్నది. ఇక ఆలోచించుకోవాల్సింది ప్రజలు గా మనమే.

# కాలుష్య విష వలయంలో స్వర్ణాంధ్ర విలవిల

- స్వప్రయోజనాల కోసం ప్రజారోగ్యం పణంగా పెడుతున్న వైనం
- క్యాన్సర్ కారక రసాయనాలు వాడే పరిశ్రమకు అనుమతివ్వడం ఆందోళన కరం
- ప్రజలకూ, పర్యావరణానికీ ఎంతటి హాని చేయడానికైనా కంపెనీలు సిద్ధం
- హానిని నివారించడంలో పూర్తిగా విఫలమవుతున్న నిపుణుల కమిటీ లు
- కాలుష్య కారకమైన పిఎఫ్ఓఏ లను నిలువరించడం సాధ్యమయ్యేనా?



డా. ముచ్చుకోట. సురేష్ బాబు
9989988912

లాభాల కోసం, స్వప్రయోజనాల కోసం ప్రజారోగ్యం పణంగా పెట్టి శాశ్వత కాలుష్యంతో భవిష్యత్తు ప్రమాదకరంగా తయారయ్యింది. ఆంధ్రప్రదేశ్ ఇప్పటికే ఫార్మా పరిశ్రమల కాలుష్యం, ప్రమాదాలతో విలవిలలాడుతోంది. గత నెలలో బలభద్రపురంలో వెల్లడైన కాన్సర్ విజృంభణ దీనికి ఒక భయంకరమైన ఉదాహరణ. అక్కడ క్యాన్సర్ కారక రసాయనాలు వాడే పరిశ్రమకు అనుమతివ్వడం దిగ్భ్రాంతి కలిగిస్తోంది. ఇప్పుడు, మరింత ఆందోళనకరంగా, నియంత్రణ సాధ్యంకాని ప్రమాదకర రసాయనాలు వాడుకకు మరో చోట కొత్త ప్రతిపాదన తెరపైకి వచ్చింది. మే 14న జరుగనున్న ప్రజాభిప్రాయ సేకరణ కేవలం ఒక తూతూ మంత్రంగా కనిపిస్తుంది. శాస్త్రీయ దక్పథం లేని అభివృద్ధి కోసం ఆరాటం, ప్రజల అవసరాలను విస్మరించి లాభాల కోసం పనిచేసే కంపెనీ ప్రోత్సాహం కారణంగా ఆంధ్రప్రదేశ్ శాపగ్రసుమవుతోంది. ప్రపంచం తిరసకరించిన హానికర రసాయనాలను తాత్కలిక లాభాల కోసం వాడటం మన భవిష్యత్తును శాశ్వత నష్టాల్లోకి నెట్టింది. ఇదే తరహా రసాయనాలతో ఐరోపా దేశాలు పడిన ఆర్థిక భారం అంచనా ప్రకారం 2 లక్షల కోట్ల డాలర్ల. ప్రభుత్వ వైఫల్యం స్పష్టంగా కనిపిస్తోంది. ప్రజలను, పర్యావరణాన్ని కాపాడాల్సిన ప్రభుత్వం, దాని సంస్థలు మరియు నిపుణుల కమిటీ ఈ హానిని నివారించడంలో పూర్తిగా విఫలమవుతున్నాయి. శాస్త్రీయ విశ్లేషణ, ప్రజారోగ్య రక్షణ మరియు పర్యావరణ పరిరక్షణను విస్మరించి వ్యాపార ప్రయోజనాలకు ప్రాధాన్యత ఇస్తుంది. విచక్షణ లేకుండా హానికర పరిశ్రమలకు పర్యావరణ అనుమతులు ఇస్తున్నారు. ఉత్పత్తి పెంచుకోవడానికి ప్రజలకు హాని కలిగించే చర్యలకు వెనుకాడటం లేదు. కాస్టిక్ సోడా తయారీలో వెలువడే క్లోరిన్ ఉప ఉత్పత్తి . క్లోరిన్ వాడుక సామర్థ్యం కాస్టిక్ సోడా ఉత్పత్తికి ప్రతిబంధకం. క్లోరిన్ వాడుక పెంచడానికి చేసే ప్రయత్నాలలో అడ్డదారులు తొక్కడానికి వెనుకాడని కంపెనీలు ప్రజలకూ, పర్యావరణానికీ ఎంతటి హాని చేయడానికి వెరవక ప్రపంచం తిరస్కరించిన పిఎఫ్ఓఏ రసాయనాలను వాడే ఉత్పత్తులు ప్రారంభిస్తున్నారు. ఒకరు పిఎఫ్ఓఏఅనే శాశ్వత రసాయనాన్ని వాడతారని చెప్పగా, మరొకరు ఆ విషయాన్ని దాచి పెట్టి మే 14 నాడు ప్రజాభిప్రాయ సేకరణకు ప్రయత్నం చేస్తున్నారు. ముందుగా ఇక్కడ వాడతామంటున్న పెర్ ఫ్లోరోఆక్టోనేయేట్ అనే పిఎఫ్ఓఏ రసాయనం ప్రపంచానికి ఇప్పటికే చేసిన కీడు గురించి లభించే వివరాలు తెలుసుకోవడం అత్యవసరం. ప్రపంచవ్యాప్తంగా రసాయన కాలుష్యం, భూమి ఎదుర్కొంటున్న తొమ్మిది కీలక పర్యావరణ సమస్యల్లో రసాయన కాలుష్యం ప్రధానమైనది. మనం ఇప్పటికే ప్రమాదకర స్థాయిని దాటేశాము. శాశ్వత రసాయనాల కాలుష్యం హద్దులు దాటింది 2022 నాటి పరిశోధన (కజిన్స్ తదితరులు) స్పష్టం చేస్తుంది. ఇది ప్రపంచానికి పెను సమస్య. శాశ్వత రసాయనాలు మానవ నాగరికత అంతరించి భూమిపై మిగిలి ఉండే రసాయనాలు. వాటి ప్రత్యేక భౌతిక రసాయన గుణాల వల్ల వాటి వినియోగం విస్తృతమైంది. ఉత్పత్తి చేసే కంపెనీలు వాటి ప్రమాదాలను గుర్తించినప్పటికీ దాచిపెట్టారు. విల్బర్ టెనానంట్ ఉదంతం మరియు రాబర్ట్ బిలోట్ న్యాయ పోరాటం పిఎఫ్ఓఏ కాలుష్యం యొక్క భయంకరమైన వాస్తవాలు ప్రపంచానికి చాటిచెప్పాయి. పిఎఫ్ఓఏ వినియోగంపై పరిమితులు విధించబడినపుటికీ, భారతదేశం వంటి దేశాలలో దీని వినియోగం కొనసాగడం ఆందోళన కలిగిస్తోంది. బిలోట్ కోర్టు ద్వారా పొందిన సమాచారాన్ని ఈపిఏతో పంచుకున్నారు. దీని ఫలితంగా 2006లో కంపెనీలు పిఎఫ్ఓఏ వాడకాన్ని దశలవారీగా తగ్గించడానికి మరియు 2015 నాటికి పూర్తిగా మానుకోవడానికి అంగీకరించాయి. కాలుష్య బాధితులు వేసిన క్లాస్ యాక్షన్ సూట్ ద్వారా 1961-2006 మధ్య డ్యూపాంట్ మరియు 3ఎం కంపెనీ అంతర్గత అధ్యయనాల సమాచారం బయటపడింది. 2020లో ప్రొఫెసర్ వుడ్ రఫ్ మరియు ఇతరులు జరిపిన అధ్యయనంలో కంపెనీలకు 1970 నాటికే పిఎఫ్ఓఏ వల్ల కలిగే ఆరోగ్య నష్టాలు తెలుసు అని తేలింది, కానీ వారు దానిని దాచిపెట్టారు. 2000 సంవత్సరానికి ముందే శాశ్వత రసాయనాలు ప్రపంచవ్యాప్తంగా వ్యాపించాయని పరిశోధనలు చెబుతున్నాయి. 1990 దశకం చివర్లో డ్యూపాంట్ ఫ్యాక్టరీ ఉద్యోగుల ఆరోగ్యం పై అధ్యయనానికి రక్త నమూనాలు సేకరించారు. ఆరోగ్యాన్ని పోల్చడానికి పిఎఫ్ఓఏ లేని రక్త నమూనాల కోసం వెతుకులాట మొదలు పెట్టారు. మారుమూల పారిశ్రామిక ప్రపంచానికి దూరంగా బ్రతుకుతున్న ప్రజలలో కూడా ఈ రసాయనాలు లేని రక్తం దొరకలేదు. చివరికి ఈ రసాయనాల ఉత్పత్తి ప్రారంభం కాకముందే, కొరియా యుద్ధానికి సైనికులను ఎంపిక చేసే ప్రక్రియలో సేకరించిన రక్త నమూనాలను పోలికకు తీసుకున్నారు. అంటే 2000 కు పూర్వం ఈ రసాయనాలు ప్రపంచమంత వ్యాపించాయి. ఇప్పుడు ప్రపంచంలో ఎక్కడ వర్షం కురిసిన వాటిలో ఈ రసాయనాలు ఉంటున్నాయి. న్యాయ పోరాటంలో భాగంగా ఏర్పాటు చేసిన సి8 సైన్స్ పానెల్ పిఎఫ్ఓఏ వల్ల ఆరు రకాల వ్యాధులు వస్తాయి అని నిర్ధారించింది. అధిక కొలెస్ట్రాల్, అల్సరేటివ్ కొలిటిస్, థైరాయిడ్ వ్యాధి, వృషణాల క్యాన్సర్, మూత్రపిండాల క్యాన్సర్ మరియు నిర్ధారణ ప్రేరిత రక్తపోటు. 2019లో స్టాక్ హెూమ్ కన్వెన్షన్ ద్వారా 180 దేశాలు శాశ్వత రసాయనాల వాడకం మానుకోవడానికి ఒప్పందం చేసుకున్నాయి. భారతదేశం ఈ ఒప్పందంలో భాగం కాకపోవడం వలన కంపెనీలు పిఎఫ్ఓఏ వాడే ఉత్పత్తులతో పర్యావరణ అనుమతులు పొందుతున్నాయి. ఈ విస్తరణ ప్రజల పాలిట శాపం కానుంది. ఇంతవరకు పిఎఫ్ఓఏలతో జరిగిన విధ్వంసం యొక్క భయానకమైన వాస్తవాలను మనం చూశాం. ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ కు పొంచి ఉన్న ప్రమాదం మరింత స్పష్టంగా కనిపిస్తోంది. గ్రాసిం, బలభద్రపురం తమ కాస్టిక్ సోడా ప్రాజెక్టు విస్తరణలో క్లోరిన్ వినియోగం పెంచేందుకు రకరకాల క్లోరిను రసాయనాల ఉత్పత్తులు ప్రతిపాదించి ఫిబ్రవరి 2024 లో పర్యావరణ అనుమతి పొందింది. ప్రజాభిప్రాయ సేకరణ (ఫిబ్రవరి 2023) సందర్భంలో మానవ హక్కుల వేదిక కార్యదర్శి పాల్గొని, రాతపూర్వకంగా అభ్యంతరాలను తెలిపారు. ప్రజల కోసం శాస్త్రవేత్తలు ప్రతిపాదనలను అంతర్జాతీయ ఒప్పందం (మాంట్రియల్ 1987, కిగాలి సవరణ 2016) ఉల్లంఘనలను ఓజోను విభాగానికి వివరంగా తెలియ పరుస్తూ లేఖ రాశారు. ఓజోను పొరకు హాని కలిగించే కార్బన్ టెట్రా క్లోరైడ్ రోజుకు 70 టన్నుల ఉత్పత్తి చేసే ఇన్సిన రేటర్ లో తగులబెడుతారు . తగులబెట్టే క్రమంలో అత్యంత ప్రమాదకర డయాక్సిన్ , ప్యూరన్ల ఉత్పత్తి అయి గాలిలో కలుస్తాయి. ఇవి క్యాన్సర్ కారకాలు. అవి గాలిలో వేయికోట్లలో ఒక భాగమున్నా ప్రమాదకరం. అలాగే %=%22 రసాయనాన్ని ఉత్పత్తి చేసేటప్పుడు %=%23 కూడా విధిగా ఉత్పత్తవుతుంది. దానిని 2030 నాటికి పూర్తిగా తొలగించడానికి ప్రపంచం అంగీకరించింది. పర్యావరణ ప్రభావ అంచనా నివేదికలో %=%23 ఉత్పత్తి దాచి పెట్టారు . ఇవేవీ పరిగణనలోకి తీసుకోకుండా, ప్రజల అభ్యంతరాలను పరిశీలించకుండానే పర్యావరణ అనుమతి ఇచ్చారు. ప్రజాభిప్రాయ సేకరణ 28 ఫిబ్రవరి 2023 న జరగ్గా, గ్రాసిమ్ పర్యావరణ అనుమతి ప్రతిపాదనను 20 డిసెంబర్ 2023 నాడు సమర్పించింది. జనవరి 16, 2024 నాటి నిపుణుల కమిటీ సమావేశంలో పర్యావరణ అనుమతి సిఫార్సు చేశారు. ఆ సమావేశం మినిట్స్ నిపుణుల పిఎఫ్ఓఏ వాడుక గురించి చర్చించిన దాఖలాలు లేవు. వాటి నుంచి రక్షణ పై ఎలాంటి షరత్తులు లేవు. పిటిఈఈ తయారీలో వాడే పిఎఫ్ఓఏ రసాయన చర్యలో పాల్గొనవు. వాడిన మె- ౼త్తం వ్యర్థంగా బయటకు వస్తుంది. దానిని నియంత్రించడం, నిర్మూలించడం సాధ్యం కాదు అందుకే వాడకాన్ని నిషేధించాయి సంపన్న దేశాలు. అంతర్జాతీయ ఒప్పందం కూడా వాడుక మానడం గురించి. ప్రస్తుతం గ్రాసిమ్ ప్లాంట్ విస్తరణ జరుగుతుంది. మరో ప్రమాదం టిజివి ఎస్ ఆర్ ఎ ఎ సి ఎల్, గొందిపర్ల ఆవిష్కరిస్తున్నది. వీరు కూడా క్లోరిన్ వినియోగం పెంచుకోవడానికి క్లోరిన్ రసాయనాల తయారీ ప్రతిపాదనకు టిఓఆర్ పొందారు ప్రజాభిప్రాయ సేకరణ తేదీ ప్రకటించారు. వీరు రోజుకు 40 టన్నుల పిటిఈఈ తయారు చేస్తారట, అలాగే రోజుకి మొత్తం 25 కార్బన్ టెట్రా క్లోరైడ్ ఉత్పత్తి చేయనున్నారు. వీరి పర్యావరణ ప్రభావ అంచనా నివేదికలో పిఎఫ్ఓఏ , ఆర్23 సమాచారం ఇవ్వలేదు. హాని సమాచారాన్ని దాచే కంపెనీ ఎంత బాధ్యత వ్యవహరిస్తుందో గుర్తించడం కష్టం కాదు. ప్రజల పట్ల, పర్యావరణం పట్ల కాలుష్య నియంత్రణ మండలి ఎలా వ్యవహరిస్తుందో తెలియని విషయం కాదు. దానికి సమర్థత లేదు చిత్తశుద్ధి లేదు. పిఎఫ్ఓఏ లపై ప్రమాణం లేదు. నీటిలో, గాలిలో ఎంత మోతాదులో ఉంది పరిశీలించగల వ్యవస్థ లేదు. నైపుణ్యం లేదు. ప్రజలను ఎవరు కాపాడతారు. అక్కడ నీటిలో ప్రస్తుతం ఎంత పిఎఫ్ఓఏ వుందో ప్రాథమిక సమాచారం సేకరించలేదు. పరిసర ప్రజల, ప్రత్యేకించి ఆ కంపెనీలో పని చేసే కార్మికుల, ఉద్యోగుల రక్త నమూనాలలో పిఎఫ్ఓఏ ఎంత వుందో పరిశీలించాలి. కనీస సామర్థ్యాలు లేకుండా శాశ్వత రసాయనాల వాడుక రాష్ట్ర ప్రజలకు మరణ శాసనం. ఐఐటీ మద్రాస్ చెన్నై లో 14 నీటి నమూనాలు, అందులో 3 భూగర్భ జలాల, తీసుకుని పరిశీలించారు. శాశ్వత రసాయనాలు లేని నీటి నమూనా లేదు. ఒక బడి లోని బోర్ వెల్ నుండి సేకరించిన నీరు అత్యధికంగా 77.61 నానోగ్రాముల %ూఖీూా% లీటరు కు చూపింది. అది అమెరికాలో త్రాగు నీటి ప్రమాణం కంటే 93 వేల రెట్లు ఎక్కువ. ఫలితాలు ద హిందూ దినపత్రిక వెల్లడించగానే ఎన్ జిటి తనే కేసు నమోదు చేసి విచారిస్తున్నారు. గంగ, పెరియాల్, నోయల్, కువం నదులలో ఈ రసాయనాలను గుర్తించారు. పరిశీలిస్తే కృష్ణ గోదావరిలోనూ వుంటయి. కంపెనీ పక్కనే కృష్ణ నది వుంది. డ్యూపాంట్ ప్లాంట్ తో ఇది సమానం. అక్కడ ఒహాయో నది. దీని పరీవాహక ప్రాంతం వాసులు అనారోగ్యం పాలయ్యారు. కొందరు కోర్టుకు వెళ్లి పరిహారం పొందారు. ఇక్కడ బాధితుల గోడెవరు పట్టించుకోవట్లేదు. ఇంతవరకు పిఎఫ్ఓఏ లతో జరిగిన విధ్వంసం యొక్క భయానకమైన వాస్తవాలను మనం చూశాం. ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ కు పొంచి ఉన్న ప్రమాదం మరింత స్పష్టంగా కనిపిస్తోంది. గ్రాసిం మరియు టిజివి వంటి కంపెనీలు కేవలం లాభాల కోసం ప్రజల ఆరోగ్యం పర్యావరణంతో చెలగాటమాడుతున్నాయి. కాలుష్య నియంత్రణ మండలి తన బాధ్యతను నిర్వహించడంలో పూర్తిగా విఫలమైంది. కనీస సామర్థ్యాలు లేకుండా శాశ్వత రసాయనాల వాడుక రాష్ట్ర ప్రజలకు ఒక మరణ శాసనం లాంటిది. కృష్ణా నది ఒడ్డున ఉన్న ఈ పరిశ్రమ భవిష్యత్తులో ఒహాయో నది తరహా విష్టదానికి దారితీయవచ్చు. హైదరబాదు, అమరావతి ప్రజలు అదే నీరు తాగుతారు. లక్ష కోట్లలో 4 భాగాలు పిఎఫ్ఓఏ ఉన్న నీరు తాగడానికి పనికి రాదు. ప్రస్తుత నీటి శుద్ధి వ్యవస్థ పిఎఫ్ఓఏ లను తొలగించ లేవు. బాధితుల గోడు వినేదెవరు? ఆంధ్రప్రదేశ్ ప్రజలారా, మేల్కోండి! మన ఆరోగ్యం, మన పర్యావరణం మరియు మన భవిష్యత్తు కోసం గట్టిగా నిలబడాల్సిన సమయం ఇది. శాస్త్రీయ దృక్పథం తో కూడిన అభివృద్ధి మనం డిమాండ్ చేయాలి, లాభాపేక్ష తో కూడిన విషపూరితమైన పరిశ్రమలను కాదు.

# ముర్షిదాబాద్ అల్లర్లకు బయటి వ్యక్తులే కారణం: మమతా బెనర్జీ



కోల్‌కతా: వక్ఫ్ (సవరణ) చట్టం అమలుకు వ్యతిరేకంగా పశ్చిమబెంగాల్‌లో నిరసనలు ఉద్రిక్తంగా మారిన విషయం తెలిసిందే. దీనిపై రాష్ట్ర ముఖ్యమంత్రి మమత బెనర్జీ మాట్లాడుతూ.. ముర్షిదాబాద్ అల్లర్లకు బయటి నుంచి వచ్చిన వ్యక్తులే కారణమని మండిపడ్డారు. బెంగాల్ సరిహద్దుల నుంచి అక్రమంగా రాష్ట్రంలోకి ప్రవేశించిన కొందరు గూండాలు యువకులను రెచ్చగొట్టి ఉద్రిక్తతలకు కారణమయ్యారని ఆమె అన్నారు.
ఈ హింసాకాండ వెనుక ఉన్న కుట్రదారులను త్వరలోనే ప్రజలముందుకు తీసుకువస్తానని అన్నారు. హింసలో మరణించిన వారి కుటుంబాలకు ప్రభుత్వం తరపున చెరో రూ.10 లక్షలు పరిహారం ఇస్తామని ప్రకటించారు. మే నెల మొదటి వారంలో అల్లర్లు జరిగిన ప్రాంతాల్లో పర్యటించి పరిస్థితిని సమీక్షిస్తానని వెల్లడించారు.
తమ ప్రభుత్వం అమలు చేస్తున్న బంగ్లార్ బారి పథకం కింద వారి ఇళ్లను కూడా పునర్నిమిస్తామని హామీ ఇచ్చారు. శనివారం బెంగాల్ గవర్నర్ సీవీ ఆనంద్ బోస్ అల్లర్ల బాధితులను, మృతుల కుటుంబాలను పరామర్శించారు.
వక్ఫ్ సవరణ చట్టం 2025కు వ్యతిరేకంగా ఇటీవల ముర్షిదాబాద్‌లో చేపట్టిన ఆందోళనలు హింసాత్మకంగా మారాయి. బెంగాల్‌లోని మాల్దా, ముర్షిదాబాద్, సౌత్ 24 పరగణాలు, హుగ్లీ జిల్లాల్లో నిరసనకారులు పెద్దఎత్తున ఆందోళనకు దిగి.. రోడ్లను దిగ్బంధించారు. ఘర్షణల్లో ముగ్గురు మృతిచెందగా.. ఈ కేసులో ఇప్పటి వరకు 280 మందిని అరెస్టు చేశారు. అల్లర్లలో ఇళ్లు ధ్వంసం అవ్వడంతో వందలమంది నిరాశ్రయులుగా మారారు. అయితే ఈ హింసలో ఉగ్రసంస్థల హస్తం ఉందని..వారే యువకులను రెచ్చగొట్టి దాడులకు పాల్పడేలా చేస్తున్నారని ఇంటెలిజెన్స్ వర్గాలు పేర్కొంటున్నాయి.

# ప్రధాని మోడీకి సౌదీ అరుదైన స్వాగతం

- ఫైటర్ జెట్స్ యుద్ధ విమానాలతో సాదరాహ్వానం
- విన్యాసంలో పాల్గొన్న రాయల్ సౌదీ ఎయిర్‌ఫోర్స్‌కు చెందిన ఎఫ్-15 విమానాలు
- మూడు రోజుల పాటు సాగనున్న భారత ప్రధాని సౌదీ పర్యటన
- ఇప్పటికే ఇరు దేశాల నడుమ బలమైన వ్యూహాత్మక భాగస్వామ్యం
- ప్రాంతీయ శాంతి, శ్రేయస్సు, భద్రత మరియు స్థిరత్వాన్ని పాగిస్తామన్న మోదీ



న్యూఢిల్లీ : ప్రధాని నరేంద్రమోదీ మంగళవారం సౌదీ అరేబియా పర్యటనకు వెళ్లారు. ఈ సందర్భంగా అరుదైన సందర్భం చోటుచేసుకుంది. ఎన్నడూ లేనివిధంగా ఆ దేశం మోదీని ప్రత్యేకంగా స్వాగతించింది. మోదీ ప్రయాణిస్తున్న విమానం సౌదీ అరేబియా గగనతలంలోకి ప్రవేశించగానే.. రాయల్ సౌదీ ఎయిర్‌ఫోర్స్‌కు చెందిన ఎఫ్-15 విమానాలు దానిని అనుసరించి, సగౌరవంగా స్వాగతించాయి. దీనికి సంబంధించిన వీడియోను విదేశాంగశాఖ షేర్ చేసింది. రెండు దేశాల మధ్య రక్షణ సహకారాన్ని మరింత బలోపేతం చేసుకునే దిశగా అడుగులు పడతాయని ఈ ఆత్మీయ స్వాగతం చాటుతోంది.
ప్రధాని రెండు రోజుల పర్యటనలో భాగంగా ఈ రోజు సౌదీ వెళ్లారు. ఇంధనం, వాణిజ్యం, రక్షణ వంటి పలు కీలక రంగాల్లో పరస్పర సహకారాన్ని మరింత బలోపేతం చేసుకోవడం లక్ష్యంగా ఈ పర్యటన సాగనుంది. మోదీ, సౌదీ అరేబియా యువరాజు మొహమ్మద్ బిన్ సల్మాన్ల నడుమ ఇటీవల జరిగిన చర్చల తర్వాత ఇరుపక్షాల మధ్య పలు ఒప్పందాలు కుదిరాయి. భారత్, సౌదీ అరేబియాల మధ్య ఇప్పటికే బలమైన వ్యూహాత్మక భాగస్వామ్యం ఉంది.

**సౌదీలో ల్యాండ్ అయిన వెంటనే మోదీ పోస్టు..**

సౌదీ అరేబియా యువరాజు మొహమ్మద్ బిన్ సల్మాన్ ఆహ్వానం మేరకు ప్రధాని మోదీ జెడ్డాలో ల్యాండ్ అయ్యారు. దీనిపై ప్రధాని ఎక్స్ వేదికగా స్పందించారు.ఈ రోజు, నేను క్రౌన్ ప్రిన్స్ మరియు ప్రధాన మంత్రి, హిస్ రాయల్ హైనెస్ ప్రిన్స్ మొహమ్మద్ బిన్ సల్మాన్ ఆహ్వానం మేరకు సౌదీ రాజ్యానికి రెండు రోజుల రాష్ట్ర పర్యటనను ప్రారంభించాను. "ఈ పర్యటన రెండు దేశాల మధ్య స్నేహాన్ని మరింత బలోపేతం చేయనుంది. పలు కార్యక్రమాల్లో పాల్గొనేందుకు ఎదురుచూస్తున్నాను" అని చెప్పారు. ఇటీవలి సంవత్సరాలలో వ్యూహాత్మక లోతు మరియు ఊపందుకున్న సౌదీ అరేబియాతో సుదీర్ఘమైన మరియు చారిత్రాత్మకమైన సంబంధాలను భారతదేశం ఎంతో విలువైనదిగా పరిగణిస్తుంది. కలిసి, మేము రక్షణ, వాణిజ్యం, పెట్టుబడి, ఇంధనం మరియు ప్రజలతో ప్రజల సంబంధాల డొమైన్లతో సహా పరస్పర ప్రయోజనకరమైన మరియు ముఖ్యమైన భాగస్వామ్యాన్ని అభివృద్ధి చేసాము. ప్రాంతీయ శాంతి, శ్రేయస్సు, భద్రత మరియు స్థిరత్వాన్ని ప్రోత్సహించడానికి మేము ఆసక్తి మరియు నిబద్ధతను పంచుకున్నాము.
గత దశాబ్ద కాలంలో సౌదీ అరేబియాకు ఇది నా మూడవ సందర్శన మరియు చారిత్రాత్మక నగరమైన జెద్దాకు ఇది మొదటిది. స్ట్రాటజిక్ పార్టనర్ షిప్ కౌన్సిల్ యొక్క 2వ సమావేశంలో పాల్గొనేందుకు నేను ఎదురుచూస్తున్నాను మరియు 2023లో నా సోదరుడు హిజ్ రాయల్ హైనెస్ ప్రిన్స్ మొహమ్మద్ బిన్ సల్మాన్ భారతదేశానికి అత్యంత విజయవంతమైన రాష్ట్ర పర్యటనను నిర్మించాలని ఎదురుచూస్తున్నాను.
మన దేశాల మధ్య సజీవ వారధిగా సేవలందిస్తూ, సాంస్కృతిక మరియు మానవ సంబంధాలను బలోపేతం చేయడంలో అపారమైన సహకారం అందిస్తున్న సౌదీ అరేబియాలోని శక్తివంతమైన భారతీయ కమ్యూనిటీతో కనెక్ట్ అవ్వడానికి కూడా నేను ఆసక్తిగా ఉన్నాను. అన్నారు.







## అంబర్ కోటను సందర్శించిన జేడీ వాన్స్ దంపతులు



నాలుగు రోజుల పర్యటనలో భాగంగా అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ కుటుంబంతో సహా సోమవారం భారత్‌కు విచ్చేసిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా మంగళవారం వాన్స్ దంపతులు తమ కుమారులు ఇవాన్, వివేక్, కుమార్తె మీరాబెల్‌లతో జయపుర్ అంబర్ కోటను సందర్శించారు. రాజస్థాన్ ముఖ్యమంత్రి భజన్‌లాల్ శర్మ, డిప్యూటీ సీఎం దియాకుమార్ వారికి స్వాగతం పలికారు. చంద, పుష్ప అనే ఏనుగులతో వారికి ప్రత్యేక ఆహ్వానాన్ని ఏర్పాటుచేశారు. కోటలో ప్రదర్శించిన పలు రాజస్థానీ సాంస్కృతిక, నృత్య ప్రదర్శనలను వీక్షిస్తూ.. వాన్స్ కుటుంబం కోటను సందర్శించారు.
అనంతరం ఆయన రాష్ట్ర గవర్నర్ హరిభావు కిషన్‌రావ్ బగాడేతో సమావేశం, మధ్యాహ్నం రాజస్థాన్ ఇంటర్నేషనల్ సెంటర్‌లో ప్రసంగించనున్నట్లు సమాచారం. సోమవారం దిల్లీ చేరుకున్న వాన్స్ కుటుంబం ప్రధాని నరేంద్రమోదీని కలిశారు. ఆయనతో విందు అనంతరం సోమవారం రాత్రికే జయపురలోని విలాసవంతమైన రాంబాగ్ ప్యాలెస్ హోటల్‌కు చేరుకున్నారు. 23వ తేదీ ఉదయం వాన్స్ కుటుంబం ఆగ్రాకు వెళ్లనుంది. అక్కడ తాజ్‌మహల్‌ను, భారతీయ కళలకు సంబంధించిన శిల్పాగ్రామ్‌ను సందర్శిస్తారు. అదేరోజు మధ్యాహ్నం తర్వాత మళ్లీ వారు జయపురకు వెళ్తారు. 24వ తేదీన జయపుర నుంచి బయలుదేరి అమెరికా వెళ్తారు.

## బీజాపూర్‌లో ఎన్‌కౌంటర్.. మావోయిస్టు మృతి



మావోయిస్టులను ఏరివేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తోంది. భద్రతా బలగాలు మావోలపై ఉక్కుపాదం మోపుతున్నాయి. తాజాగా బీజాపూర్ జిల్లా బేధారే పోలీస్ స్టేషన్ పరిధిలోని కేర్పె-తొడ్సంపార అటవీ ప్రాంతంలో మావోయిస్టులకు భద్రతా బలగాలకు మధ్య జరిగిన ఎన్కౌంటర్లో గుండిపురి RPC మిలిషియా ప్లాటూన్ కమాండర్ వెల్లా వాచమ్ అనే మావోయిస్టు మృతి చెందాడు ఇతనిపై మూడు లక్షల రివార్డు ఉన్నది. ఛత్తీస్‌గఢ్ సాయుధ దళాల 7వ బెటాలియన్, E కంపెనీ క్యాంప్ నూగూర్ తోడ్సంపార అటవీ ప్రాంతంలో మావోయిస్టులు ఉన్నారని సమాచారం మేరకు భద్రతాబలగాలు కూంబింగ్ నిర్వహించాయి. ఈ సమయంలో మావోయిస్టులు ఎదురుపడడంతో ఇరు వర్గాల మధ్య ఎదురు కాల్పులు జరిగాయి. కాల్పులు అనంతరం ఆ ప్రాంతంలో గాలిస్తుండగా మావోయిస్టు మృతదేహం లభించింది. సంఘటన స్థలంలో 303 రైఫిల్‌తో పాటు భారీ ఎత్తున మందు గుండు సామాగ్రినీ స్వాధీన పరుచుకున్నారు.

# పార్లమెంటే సుప్రీం: ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్




రాష్ట్రపతిని సుప్రీం కోర్టు ఆదేశించలేదంటూ ఉప రాష్ట్రపతి, రాజ్యసభ ఛైర్మన్ జగదీప్ ధన్‌ఖడ్ చేసిన వ్యాఖ్యలు తీవ్ర చర్చకు దారితీసిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో తాజాగా ఆయన మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. రాజ్యాంగపరమైన అంశాల్లో ఎన్నికైన ప్రజాప్రతినిధులే 'అల్టిమేట్ మాస్టర్స్' అని ధన్‌ఖడ్ పేర్కొన్నారు. మంగళవారం ఒక కార్యక్రమంలో పాల్గొన్న ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. 'ఎన్నికైన ప్రజాప్రతినిధులు జవాబుదారీతనంగా ఉండాలి. ఎమర్జెన్సీ విధించిన ప్రధాని అయినా సరే. ప్రజలకు రక్షణ కల్పించేందుకే ప్రజాస్వామ్యం. రాజ్యాంగపరమైన అంశాల్లో ప్రజాప్రతినిధులే అల్టిమేట్ మాస్టర్స్. పార్లమెంట్ కంటే అత్యుత్తమమైనది ఉందని రాజ్యాంగంలో ఎక్కడా లేదు. పార్లమెంటే సుప్రీం' అని ధన్‌ఖడ్ వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా మాజీ ప్రధానమంత్రి ఇందిరాగాంధీ విధించిన ఎమర్జెన్సీ సమయం గురించి కూడా ధన్‌ఖడ్ ప్రస్తావించారు. ఎమర్జెన్సీ సమయంలో ప్రాథమిక హక్కుల ఉల్లంఘన జరిగిందన్నారు.
రాష్ట్ర గవర్నర్ పంపిన బిల్లులకు రాష్ట్రపతి నిర్ణీత గడువులోపు సమ్మతి తెలపాలని సుప్రీంకోర్టు గడువు నిర్ణయిస్తూ ఇటీవల తీర్పునిచ్చింది. దీనిపై ధన్‌ఖడ్ మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. "రాష్ట్రపతికి గడువు నిర్దేశించేలా న్యాయవ్యవస్థ వ్యవహరించడం తగదు. ప్రజాస్వామ్యశక్తులపై అణుక్షిపణిని సుప్రీంకోర్టు ప్రయోగించరాదు.
ఇప్పుడు.. శాసనాలు చేయగలిగే జడ్జీలు మనకు ఉన్నారు! కార్యనిర్వాహక విధులూ వారే నిర్వర్తించేస్తారు. సూపర్ పార్లమెంటులా వ్యవహరిస్తారు. వారికి మాత్రం ఎలాంటి జవాబుదారీతనం ఉండదు. ఎందుకంటే దేశ చట్టాలు వారికి వర్తించవు" అని అన్నారు. ఇదే అంశంపై భాజపా ఎంపీ నిషికాంత్ దూబే చేసిన వ్యాఖ్యలు మరింత చర్చనీయాంశంగా మారిన సంగతి తెలిసిందే. "ఒకవేళ సుప్రీంకోర్టు చట్టాలు చేస్తే గనుక.. పార్లమెంట్ భవనాన్ని మూసివేయాలి" అని ఎంపీ వ్యాఖ్యానించారు. అయితే భాజపా నేతల వ్యాఖ్యలను ప్రతిపక్షాలు తప్పుబడుతున్నాయి.

## సివిల్ సర్వీసెస్ తుది ఫలితాలు విడుదల

### శక్తి దూబేకు ఫస్ట్ ర్యాంక్

దేశంలో ప్రతిష్టాత్మక సర్వీసులైన ఐఏఎస్, ఐపీఎస్, ఐఎఫ్ఎస్ సివిల్ సర్వీసులు సాధించాలని యువత కలలుకంటుంటారు. ప్రతీయేటా వేలాది మంది సివిల్స్ కోసం పోటీపడుతుంటారు. గత సంవత్సరం సివిల్స్ పరీక్షలకు హాజరై ఫలితాల కోసం ఎదురుచూస్తున్నవారికి యూపీఎస్సీ గుడ్ న్యూస్ అందించింది. యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ సివిల్ సర్వీసెస్ పరీక్షల తుది ఫలితాలను ప్రకటించింది. ఇండియన్ అడ్మినిస్ట్రేటివ్ సర్వీస్ (IAS), ఇండియన్ ఫారిన్ సర్వీస్ (IFS), ఇండియన్ పోలీస్ సర్వీస్ (IPS), వివిధ గ్రూప్ 'A', గ్రూప్ 'B' సెంట్రల్ సర్వీసెస్‌లకు నియామకాలకు మొత్తం 1,009 మంది అభ్యర్థులను ఎంపిక చేశారు. ఇందులో జనరల్ కేటగిరీ నుంచి 335 మంది, EWS కేటగిరీ నుంచి 109 మంది, OBC నుంచి 318 మంది, SC నుంచి 160 మంది, ST కేటగిరీ నుంచి 87 మంది అభ్యర్థులు ఎంపికయ్యారు. శక్తి దూబే ప్రథమ ర్యాంకుతో సత్తా చాటగా.. హర్షిత గోయల్ 2, అర్చిత్ పరాగ్ 3, షా మార్గి చిరాగ్ 4, ఆకాశ్ గార్గ్ 5, కోమల్ పునియా 6, ఆయుషీ బన్సల్ 7, రాజ్‌కృష్ణ ఝా 8, ఆదిత్య విక్రమ్ అగర్వాల్ 9, మయాంక్ త్రిపాఠి 10 ర్యాంకుల్లో మెరిశారు. తెలుగు రాష్ట్రాల నుంచి.., సాయి శివాని 11, బన్నా వెంకటేశ్ 15, అభిషేక్ శర్మ 38, రావుల జయసింహారెడ్డి 46, శ్రవణ్ కుమార్ రెడ్డి 62, సాయి చైతన్య జాదవ్ 68, ఎన్ చేతన్ రెడ్డి 110, చెన్నం రెడ్డి శివగణేష్ రెడ్డి 119వ ర్యాంకులతో సత్తా చాటారు.UPSC సివిల్ సర్వీసెస్ ప్రిలిమినరీ పరీక్ష 2024 జూన్16న జరిగిం ది. ఆ తర్వాత మెయిన్ పరీక్ష సెప్టెంబర్ 20, సెప్టెంబర్ 29, 2024 మధ్య నిర్వహించారు. చివరి దశ, ఇంటర్వ్యూ రౌండ్, జనవరి 7 నుంచి ఏప్రిల్ 17, 2025 వరకు జరిగింది.UPSC సివిల్ సర్వీసెస్ పరీక్ష (CSE) 2024 రాసిన వారు అధికారిక వెబ్‌సైట్‌ను సందర్శించి తుది ఫలితాలను చూసుకోవచ్చు.

# శనివారం పోప్ ఫ్రాన్సిస్ అంత్యక్రియలు: వెల్లడించిన వాటికన్ వర్గాలు



పోప్ ఫ్రాన్సిస్ అంత్యక్రియలు ఇటలీకాలమానం ప్రకారం శనివారం ఉదయం 10 గంటలకు నిర్వహించనున్నట్లు వాటికన్ సిటీ ప్రకటించింది. వాస్తవానికి ఈ ప్రక్రియ ఎప్పుడు నిర్వహించాలనే అంశంపై నేడు కీలక కార్డినళ్ల సమావేశం జరిగింది. ఇటలీ కాలమానం ప్రకారం ఉదయం 9 గంటలకు ఇది మొదలైంది. రోమ్‌లో అందుబాటులో ఉన్న కార్డినళ్లు మొత్తాన్ని ఈ సమావేశానికి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పోప్ ఫ్రాన్సిస్ భౌతిక కాయాన్ని బుధవారం సెయింట్ పీటర్స్ బసిలికాకు తరలించి ప్రజల సందర్శనార్థం ఉంచాలని నిర్ణయించారు. ప్రస్తుతం 9 రోజులపాటు సంతాపదినాలు పాటిస్తున్నారు. వీటిని నవెండియలెస్ అంటారు. సాధారణంగా పోప్ అంత్యక్రియలు, ఖననం ప్రక్రియ మృతి చెందిన నాటినుంచి నాలుగు నుంచి ఆరో రోజు మధ్యలో పూర్తి చేయాల్సి ఉంది. ఈ క్రమంలోనే శనివారం అంత్యక్రియల రోజుగా నిర్ణయించారు. పోప్ భౌతికకాయం ఫొటోలను కూడా తొలిసారి వాటికన్ విడుదల చేసింది.

**ఇప్పటివరకు పోప్ మరణంపై స్పందించని చైనా :** కేథలిక్‌లో పవిత్ర గురువు అయిన పోప్ ఫ్రాన్సిస్ మరణంపై ప్రపంచ దేశాలు, అధినేతలు స్పందిస్తుండగా.. మరోవైపు బీజింగ్ నుంచి ఎటువంటి అధికారిక ప్రకటనా వెలువడలేదు. వాటికన్-చైనా కొన్నేళ్లుగా సరైన సంబంధాలు లేకపోవడమే ఇందుకు కారణంగా భావిస్తున్నారు. చైనాలో బిషప్‌లను ఎవరు నియమించాలనే అంశంపై వివాదంతో 1951లో బీజింగ్ దౌత్య సంబంధాలను తెగదెంపులు చేసుకొంది. తమ దేశంలోని కేథలిక్ చర్చిల్లో బిషప్‌ల నియామకాలు పూర్తిగా తమ కనుసన్నల్లో చేయాలని పట్టుబడుతోంది. 2018లో బిషప్‌ల నియామకంలో ప్రభుత్వం పాత్ర విషయమై ఓ ఒప్పందం జరిగింది. దీనిని గత నవంబర్‌లో పొడిగించారు. ఇక నేషనల్ సెక్యూరిటీ చట్టాన్ని 2022లో హాంకాంగ్‌పై రుద్దిన వేళ.. కార్డినల్ జోసఫ్ జెన్ అరెస్టు మరోసారి వివాదానికి కారణమైంది.

**అంతిమ సంస్కారాలకు ట్రంప్ :** పోప్ ఫ్రాన్సిస్ అంతిమ సంస్కారాలకు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్వయంగా హాజరుకానున్నారు. ఈ విషయాన్ని ఆయన సోషల్ మీడియాలో వెల్లడించారు. అమెరికా ప్రథమ మహిళ మెలానియా కూడా అక్కడికొళ్లనున్నారు. శ్వేత సౌధంలో సంప్రదాయ ఈస్టర్ ఎగ్ రోల్ వేడుక ముగియగానే.. పోప్ మృతి వార్తను అధ్యక్షుడికి చేరవేశారు.

**భారతీయులు కూడా ఓటింగ్ :** పోప్ ఫ్రాన్సిస్ తర్వాత ఆ స్థానంలోకి వచ్చే కొత్త వారిని ఎన్నుకోవడంలో భారత్ కూడా కీలక పాత్ర పోషించనుంది. దాదాపు 135 మంది కార్డినళ్లు కలిసి నూతన పోప్‌ను ఎన్నుకోనున్నారు. వీరిలో భారతీయులు కూడా ఉన్నారు. తొలుత ప్రపంచవ్యాప్తంగా ఉన్న కార్డినళ్లు పోప్ అంత్యక్రియలకు హాజరుకానున్నారు. ఆ తర్వాత సిస్టీన్ ఛాపెల్‌లో పాపల్ కాంక్లేవ్ నిర్వహించనున్నారు. ఈ ఎన్నికలో భారత్ తరఫున కార్డినళ్లు ఫిలిప్ నెరి ఫెర్రావ్, క్లీమిస్ బసెలియోస్, ఆంథోనీ పూల, జార్జ్ జాకబ్ కూవకాడ్ పాల్గొనున్నారు.

## ఉగ్రవాదుల పాశవిక చర్య

### 27 మంది పర్యటకులు మృతి



జమ్మూకశ్మీర్‌లో ఉగ్రవాదులు మరోసారి పేట్రేగిపోయారు. అనంత్‌నాగ్ జిల్లా పహల్గాంలో పర్యటకులే లక్ష్యంగా దాడులకు తెగబడ్డారు. మినీ స్విట్జర్లాండ్‌గా పేరొందిన బైసరన్ ప్రాంతంలో విహారానికి వచ్చిన వారిపై పాశవిక దాడికి పాల్పడ్డారు.ఈ ఘటనలో 27మంది పర్యటకులు ప్రాణాలు కోల్పోగా.. మరో 20 మంది పరిస్థితి విషమంగా ఉన్నట్లుతెలుస్తోంది.ఇటీవల కాలంలో జమ్మూకశ్మీర్‌లో అతిపెద్ద ఉగ్ర ఘటన ఇదేనని ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా పేర్కొన్నారు. మంగళ వారం మధ్యాహ్నం 3 గంటల ప్రాంతంలో బైసరన్ ప్రాంతంలో ఉన్న దాదాపు40మంది పర్యటకులను అటవీప్రాంతం నుంచివచ్చిన ఉగ్రవాదులు ఒక్కసారిగా చుట్టుముట్టారు. అనంతరం విచక్షణా రహితంగా కాల్పులకు తెగబడ్డారు. దీంతో కొంతమంది అక్కడికక్కడే కుప్పకూలగా.. అనేక మంది తీవ్ర గాయాలపాలయ్యారు. రక్తపు మడుగులో పడి ఉన్న మృతదేహాలతో స్థానికంగా భీతావహ వాతావరణం నెలకొంది.తమ వారిని కాపాడాలంటూ పలువురు విజ్ఞప్తి చేస్తున్న దృశ్యాలు బయటకు వచ్చాయి. ఈ ప్రాంతానికి కేవలం కాలినడకన లేదా గుర్రాలపై మాత్రమే చేరుకునే అవకాశం ఉండటంతో బాధితులను తరలించడం కష్టమైంది. బైసరన్‌లో కాల్పుల శబ్దం వినిపించడంతో వెంటనే అప్రమత్తమైన భద్రతా బలగాలు హుటాహుటిన ఘటనా ప్రాంతానికి తరలివెళ్లాయి.గాయపడిన వారిని హెలికాప్టర్ ద్వారా ఆస్పత్రికి తరలించారు. అప్పటికే స్థానికులు గుర్రాల సాయంతో పలువురిని తీసుకెళ్లినట్లు సమాచారం. తొలుత మృతుల సంఖ్య తక్కువగానే ఉన్నట్లు పేర్కొన్నప్పటికీ..ప్రస్తుతం 27కి చేరినట్లు తెలుస్తోంది. గాయపడిన వారిలో మరికొందరి పరిస్థితి కూడా విషమంగా ఉన్నట్లు సమాచారం. మరోవైపు..కాల్పుల ఘటనతో పహల్గాంవీధులు నిర్మానుష్యంగా మారాయి. పర్యటకులు సైతం సురక్షిత ప్రాంతాలకు తరలివెళ్లినట్లు తెలిసింది.


**అమర్‌నాథ్ యాత్ర వేళ.. :** 38 రోజుల పాటు కొనసాగే అమర్‌నాథ్ యాత్ర జులై 3 నుంచి ప్రారంభం కానుంది. దేశవ్యాప్తంగా లక్షల మంది యాత్రికులు రెండు మార్గాల్లో ఇక్కడకు చేరుకుంటారు. అనంత్‌నాగ్ జిల్లాలో పహల్గాం మార్గంలోనే 48 కి.మీ మేర ఉండగా.. 14కి.మీ మార్గం గండేర్బల్‌జిల్లా నుంచిఉంటుంది.

## నిరాధార ఆరోపణలు సహించము: వింగ్ కమాండర్ కేసుపై సిద్ధరామయ్య



బెంగళూరు: తనపై కొందరు వ్యక్తులు దాడి చేశారని భారత వైమానిక దళానికి చెందిన వింగ్ కమాండర్ ఆరోపించిన విషయం తెలిసిందే. అయితే ఈ కేసులో దర్యాప్తు చేస్తున్న పోలీసులు.. ఫుట్‌పాత్‌పై నిల్చొని ఉన్న వికాస్ కుమార్‌పై తొలుత బోస్ దాడికి దిగినట్లు పేర్కొంటూ.. వీడియో రిలీజ్ చేశారు. ఈ విషయంపై కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య స్పందించారు. అధికారి నిరాధార ఆరోపణలు చేయడం సరైన చర్య కాదని అన్నారు. భాష విషయంలో ఇతరులపై దాడి చేసే స్వభావం తమకు లేదన్నారు. దేశంలోని వివిధ రాష్ట్రాల నుంచి ఎందరో ప్రజలు తమ రాష్ట్రంలో స్థిరపడ్డారని..వారిని తాము గౌరవంగానే చూస్తామని పేర్కొన్నారు.
తప్పెవరిది అయినా నిందితులపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ విధంగా నిరాధార ఆరోపణలు చేస్తూ..భాషా వివాదాలను సృష్టిస్తే..చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. వీడియోలో రికార్డ్ అయిన దృశ్యాల ఆధారంగా కమాండర్‌పై వికాస్ హత్యాయత్నం కేసు నమోదు చేశారు. దీనిపై పోలీసులు బోస్‌ను త్వరలోనే విచారించనున్నారు.
కాగా..సోమవారం డీఆర్‌డీఓకు చెందినఅధికారి బోస్ ఒకవీడియోను విడుదల చేశారు.తమ కారుపై ఉన్న డీఆర్‌డీఓ స్టిక్కర్‌ను చూసి బెంగళూరులో కొందరు వ్యక్తులు తమ వాహనాన్ని అడ్డగించారని తెలిపారు. కన్నడ భాషలో తమను దూషిస్తూ..తనపై దాడిచేసి తీవ్రంగా గాయపరిచారని ఆరోపించారు. ఫిర్యాదు చేద్దామని వెళ్తే అక్కడ ఎలాంటి స్పందనా రాలేదని.. కర్ణాటకలో ఇలాంటి పరిస్థితులు చూస్తే ఆశ్చర్యంగా అనిపిస్తుందని వీడియోలో పేర్కొన్నారు.

## పీట్ హెగ్సెత్ పని తీరును హూతీలనే అడగండి: ట్రంప్



వాషింగ్టన్: యెమెన్‌పై దాడికి ముందే ఆ యుద్ధానికి సంబంధించిన అత్యంత రహస్య అంశాలను అమెరికా రక్షణశాఖ మంత్రి పీట్ హెగ్సెత్ తన కుటుంబసభ్యులతో పంచుకున్నట్లు అంతర్జాతీయ మీడియా సంస్థలు వెల్లడించిన విషయంతెలిసిందే.ఈ విషయంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మాట్లాడుతూ.. హెగ్సెత్‌పై వస్తున్న ఆరోపణలను తోసిపుచ్చారు. హెగ్సెత్ అద్భుతంగా పని చేస్తున్నారని, కావాలంటే ఆ విషయం హూతీలనే అడిగి నిర్ధరించుకోవాలని మీడియాకు సూచించారు. అసంతృప్త ఉద్యోగులు హెగ్సెత్‌ను లక్ష్యంగా చేసుకొని.. ఇటువంటి తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. రక్షణశాఖ కార్యాలయం పెంటగాన్‌లో ఉన్న చెడు స్వభావం గల కొందరు వ్యక్తులను విధుల నుంచి తొలగించడానికి హెగ్సెత్ చర్యలు తీసుకుంటుండడంతో అలాంటివారు అతడిపై ఇటువంటి వదంతులు సృష్టిస్తున్నారని ట్రంప్ అన్నారు. అమెరికా అధ్యక్ష కార్యాలయం వైట్ హౌస్ కూడా హెగ్సెత్‌కు మద్దతుగా నిలిచింది. ఈ ఆరోపణలపై హెగ్సెత్ స్పందిస్తూ.. పెంటగాన్ మాజీ ఉద్యోగులు తనపై తప్పుడు ఆరోపణలు సృష్టించి, తనను పదవి నుంచి తొలగించేలా చేయాలని ప్రయత్నిస్తున్నారని అన్నారు. రక్షణశాఖకు సంబంధిం చిన విషయాలు లీక్ చేస్తున్న పలువురు ఉద్యోగులను తొలగించిన వెంటనే ఇటువంటి కథనాలు రావడంతో ఆశ్చర్యపోయానన్నారు. ఇటువంటివారినుంచి రుజువులు లేని సమాచారం తీసుకొని ప్రచురించడం మీడియా సంస్థలకు అలవాటుగా మారిందని ఆగ్రహం వ్యక్తంచేశారు. ఈ ఏడాది మార్చి 15న యెమెన్‌పై అమెరికా అధ్యక్షుడు ట్రంప్ దాడులను ప్రకటించారు. అయితే, అంతకంటే ముందే సిగ్నల్‌లోని గ్రూప్‌చాట్ ద్వారా ఈ యుద్ధ ప్రణాళిక బయటికి వచ్చింది. ఇతర దేశాల ఉన్నతాధికారులతో జరిగే రహస్య సమావేశాలకు హెగ్సెత్ తన సతీమణిని తీసుకువెళ్తున్నారని దీనివల్ల సున్నిత మైన సమాచారం బయటకు వెళ్లే ప్రమాదం ఉందని పలు ఆరోపణలు వచ్చాయి . అదే సమయంలో రక్షణ మంత్రి హెగ్సెత్ కూడా రెండో సిగ్నల్ చాట్‌ను ఉపయోగించి ఈ విషయాన్ని తమ కుటుంబసభ్యులు చెప్పినట్లు తాజా కథనం వెల్లడించింది. తన భార్య జెన్నిఫర్, సోదరుడు ఫిల్ హెగ్సెత్‌తో ఈ యుద్ధ ప్రణాళిక వివరాలను పంచుకున్నట్లు పేర్కొంది.

## అమెజాన్, వాల్‌మార్ట్‌కి పూర్తి మార్కెట్ యాక్సెస్

### భారత్‌పై అమెరికా ఒత్తిడి




అమెరికా, భారత్ మధ్య వాణిజ్య ఒప్పందం కోసం ఇరు దేశాల అధికారులు విస్తృతంగా పనిచేస్తున్నారు. ట్రంప్ "పరస్పర సుంకాల" నిర్ణయంతో భారత్ అమెరికాతో ట్రేడ్ డీల్‌కి ప్రాధాన్యత ఇస్తోంది. ఇదిలా ఉంటే.. అమెజాన్, వాల్‌మార్ట్ వంటి ఆన్లైన్ రిటైలర్లకు భారత మార్కెట్‌లో పూర్తి ప్రవేశాన్ని ఇవ్వాలని మన దేశంపై అమెరికా ఒత్తిడి చేస్తున్నట్లు తెలుస్తోంది. డొనాల్డ్ ట్రంప్ ఇండస్ట్రీ ఎగ్జిక్యూటివ్స్, లాబీయిస్టులు, యూఎస్ ప్రభుత్వ అధికారుల్ని ఉటంకిస్తూ ఫైనాన్షియల్ టైమ్స్ మంగళవారం నివేదించింది. అమెజాన్, వాల్ మార్ట్ యాజమాన్యంలోని ఫ్లిప్‌కార్ట్ భారతదేశంలో అతిపెద్ద రిటైలర్ అయిన ముఖేష్ అంబానీ రిలయన్స్ గ్రూప్ వంటి భారతీయ పోటీదారులతో సమాన స్థాయి కోసం పోటీ పడుతున్నాయి. భారతదేశంలో $125 బిలియన్ ఈ-కామర్స్ మార్కెట్‌లోకి ఎక్కువయాక్సెస్ కావాలని వాషింగ్టన్, న్యూఢిల్లీపై ఒత్తిడి చేస్తుంది. ప్రస్తుతం భారతదేశం విదేశీ యాజమాన్యంలోని ఆన్లైన్ రిటైలర్లపై ఆంక్షలు విధిస్తోంది. ఇన్వెంటరీ కలిగి ఉండటంతో పాటు, వినియోగదారులకు నేరుగా అమ్మడంపై నిషేధాలు ఉన్నాయి. దీనికి విరుద్ధంగా, రిలయన్స్ వంటి దేశీయ కీ ప్లేయర్లకు ఇలాంటి రూల్స్ ఏమీ ఉండవు. ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ రిటైల్ రెంటింటిలోనూ వీరికి అనుమతి ఉంది. ప్రస్తుతం భారత్, అమెరికా మధ్య వాణిజ్య ఒప్పందం ఆహారం,ఆటోమొబైల్స్ నుంచి డిజిటల్ ట్రేడ్ వంటి విస్తృత శ్రేణి రంగాలను కవర్ చేస్తుందని భావిస్తున్నారు. అయితే, ప్రస్తుత పరిణామాలపై అమెజాన్, వాల్ మార్ట్ స్పందించలేదు.

# పోలవరం సందర్శించండి



### కేంద్ర జలశక్తి మంత్రికి సీఎం ఆహ్వానం

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : కేంద్ర జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్తో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నేడు ఢిల్లీలోని ఆయన మంత్రిత్వ కార్యాలయంలో భేటి అయ్యారు. ఈ సందర్భంగా పలు కీలక అంశాలపై చర్చించారు.. ఈ సమావేశంలో కేంద్రమంత్రులు రామ్మోహన్ నాయుడు, పెమ్మసాని చంద్ర శేఖర్, టీడీపీ ఎంపీలు లావు శ్రీకృష్ణదేవరాయలు, వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, కృష్ణ ప్రసాద్, అప్పలనాయుడు, హరీష్ బాలయోగి, సానా సతీష్ తదితరులు పాల్గొన్నారు.. అయితే, పోలవరం ప్రాజెక్ట్కు నిధులతో పాటు, బనకచర్ల ప్రాజెక్ట్ కు అనుమతులపై ఈ సమావేశంలో చర్చించారు.. బనకచర్ల ప్రాజెక్ట్ ద్వారా నీటి ఎద్దడిని ఎదుర్కొనే రాయలసీమ ప్రాంతానికి జలాలు అందించాలనే లక్ష్యంతో ఏపీ ప్రభుత్వం ఉంది.. గోదావరి, పెన్నా నదులను అనుసంధానం చేస్తూ బనకచర్ల ప్రాజెక్టును నిర్మించాలని ఏపీ ప్రభుత్వం ప్రతిపాదిస్తోంది.. గోదావరి వరద జలాలను పోలవరం ప్రాజెక్ట్ ద్వారా రాయలసీమకు తరలించాలని ఏపీ ప్రభుత్వం ఆలోచనగా ఉంది.. అయితే, దీనిపై తెలంగాణ ప్రభుత్వం అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్న వేళ.. బనకచర్ల ప్రాజెక్టుకు కేంద్రం అనుమతులు, ఆర్థిక సహకారాన్ని కోరుతున్నారు చంద్రబాబు నాయుడు.. దానిలో భాగంగా ఈ రోజు కేంద్ర జలశక్తి మంత్రిని కలిశారు.. మరోవైపు.. పోలవరం ప్రాజెక్ట్ పురోగతి, 2027 నాటికి పోలవరం ప్రాజెక్టు తొలి దశ పూర్తయ్యేలా సహకారం అందించాలని కూడా కేంద్రమంత్రిని కోరారు చంద్రబాబు.. ఇక, పోలవరం ప్రాజెక్టను సందర్శించాలని కేంద్రమంత్రిని ఆహ్వానించారు చంద్రబాబు నాయుడు.

# ప్రభుత్వ ఆలోచనలకు అనుగుణంగా కలెక్టర్లు పనిచేయాలి

- నాలుగు మండలాల్లో 5,905 దరఖాస్తులు
- మే మొదటివారంలో మరో 28 మండలాల్లో భూభారతి పైలట్
- యుద్ధప్రాతిపదికన ఇందిరమ్మ లబ్దిదారుల ఎంపిక
- ప్రతిసోమవారం బిల్లుల చెల్లింపు
- 200 దరఖాస్తులకు ఒక గెజిటెడ్ అధికారి పర్యవేక్షణ
- ఎల్ఆర్ఎస్ గడువు పెంచబోం
- రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: ప్రభుత్వ ఆలోచనలు, ప్రాధాన్యతలకు అనుగుణంగా పనిచేయాలని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వానికి ప్రతిష్టాత్మకమైన ఇందిరమ్మ ఇండ్లు, భూభారతి చట్టం అమలుపై కలెక్టర్లు మరింత ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. తెలంగాణ రాష్ట్ర సచివాలయం నుంచి మంగళవారం నాడు చీఫ్ సెక్రటరీ శ్రీమతి శాంతికుమారితో కలిసి భూభారతి , ఇందిరమ్మ ఇండ్లు, ఎల్ఆర్ఎస్ తదితరఅంశాలపై కలెక్టర్లతోవీడియోకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి గారు మాట్లాడుతూ ప్రజలకు అవసరమైన చిరస్మరణీ యమైన భూభారతి చట్టాన్ని తీసుకువచ్చామని ఈ చట్టాన్ని అమలుచేయవలసిన బాధ్యత కలెక్టర్లదేనని స్పష్టం చేశారు. భూభారతి చట్టంపై పైపైనే కాకుండా లోతుగా అధ్యయనం చేసి ప్రజల్లోకి వెళ్లాలని కలెక్టర్లకు సూచించారు.

భూభారతి పైలట్ ప్రాజెక్ట్ అమలుచేస్తున్న నాలుగు మండలాల్లోని 56 రెవెన్యూ గ్రామాలకు గాను 16 గ్రామాల్లో ఈనెల 17వ తేదీ నుంచి రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరిగిందని, ఇప్పటివరకు ఈసదస్సుల్లో భూ సమస్యలకు సంబంధించి ఖమ్మం జిల్లా నేలకొండపల్లిలో 1076, నారాయణపేట జిల్లా మద్దూర్లో 233, కామారెడ్డి జిల్లా లింగంపేట 810 ,ములుగు జిల్లా వెంకటాపురంలో 3786 మొత్తం 5,905 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. ఈనెల 30వ తేదీలోగా పైలట్ మండలాల్లో రెవెన్యూ సదస్సులను పూర్తిచేయాలని కలెక్టర్లకు సూచించారు. ఈ నాలుగు పైలట్ మండలాల్లో వచ్చిన అనుభవాలను దృష్టిలో పెట్టుకొని మే మొదటి వారంలో హైదరాబాద్ మినహా మిగిలిన 28 జిల్లాల్లోని ఒక్కో మండలాన్ని పైలట్ మండలంగా తీసుకొని 28 మండలాల్లో భూభారతి చట్టాన్ని అమలు చేస్తామని తెలిపారు. దీనికిముందు ఆ నాలుగు మండలాల్లోని తహశీల్దార్ నేతృత్వంలోని అధికారుల బృందం, ఈ 28 మండలాల్లోని తహశీల్దార్, డిప్యూటీ తహశీల్దార్, మరో ఇద్దరు అధికారులకు భూభారతి చట్టంపై వర్క్ షాపు నిర్వహించడం జరుగుతుందన్నారు.రాష్ట్రంలో 605 మండలాలకు గాను 159 మండలాల్లో భూభారతిపై అవగాహనా సదస్సులు నిర్వహించడం జరిగిందన్నారు. సిసిఎల్ఎ స్థాయిలో పెండింగ్లో ఉన్న ధరణి దరఖాస్తులను కూడా పైలట్ మండలాల్లోని రెవెన్యూ సదస్సులలో చేర్చాలని సూచించారు.

**యుద్ధప్రాతిపదికన ఇందిరమ్మ లబ్దిదారుల ఎంపిక**

వర్షా కాలాన్ని దృష్టిలో పెట్టుకొని యుద్ధప్రాతిపదికన ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారుల ఎంపిక ప్రక్రియను మే మొదటివారంలోగా పూర్తిచేసి నిర్మాణాలను వేగవంతం చేయాలని మంత్రిగారు కలెక్టర్లను ఆదేశించారు. నియోజకవర్గానికి 3500 ఇండ్ల చొప్పున లబ్దిదారులను ఎంపిక చేయాలని, 200 దరఖాస్తులకు ఒక గెజిటెడ్ అధికారిని నియమించి అర్హులకే ఇందిరమ్మ ఇండ్లు అందేలా చూడాలని, అనర్హులను ఎంపిక చేస్తే ఆ గెజిటెడ్ అధికారిదే బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు. ఇందిరమ్మ ఇండ్లను 400 చదరపు అడుగులకు తగ్గకుండా 600 చదరపు అడుగులకు మించకుండా నిర్మాణం జరిగితేనే డబ్బులు విడుదల చేయాలని సూచించారు. నిర్మాణదశలను బట్టి లబ్దిదారులకు ప్రతిసోమవారం నాడు వారి ఖాతాలోనే



నేరుగా డబ్బులను జమచేయాలని సూచించారు. లబ్దిదారులకు తక్కువ ధరకు స్టీల్ సిమెంట్ ఇచ్చేవిధంగా త్వరలో పరిశ్రమల శాఖామంత్రి శ్రీధర్బాబుతో కలిసి ఆయా పరిశ్రమల యాజమాన్యాలతో సమావేశం నిర్వహిస్తామని వెల్లడించారు. ఆదిలాబాద్, జగిత్యాల, నిజామాబాద్ వనపర్తి మంచిర్యాల గద్వాల మొత్తం 11 జిల్లాల్లో ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారుల ఎంపిక ఆశించిన స్థాయిలో లేదని మంత్రి గారు అసంతృప్తి వ్యక్తం చేశారు. ఎల్ఆర్ఎస్కు గడువు ఈనెల 30 వ తేదీతో ముగుస్తుందని మరో సారి గడువు పెంచే ఆలోచన ప్రభుత్వానికి లేదని మంత్రిగారు స్పష్టం చేశారు. మరో వారంరోజుల వ్యవధి మాత్రమే ఉందని ప్రభుత్వం కల్పించిన 25 శాతం రాయితీని ఉపయోగించుకోవాలన్నారు.

ఎల్.ఆర్.ఎస్ అమలులో కలెక్టర్ల పనితీరు అభినందనీయమన్నారు. ఈసమావేశంలో స్టాంప్స్&రిజిస్ట్రేషన్ ఐజీ జ్యోతి బుద్ధప్రకాష్, ఎమ్ఎయూడీ మున్సిపల్ శాఖ ముఖ్యకార్యదర్శి దానకిశోర్ ,హౌసింగ్కార్పోరేషన్ ఎండీ విపి గౌతమ్, సిసిఎల్ ఎ డైరెక్టర్ మకరంద్, తదితరులు పాల్గొన్నారు.

# దేశవ్యాప్త కులగనకై చేపట్టిన చేపట్టిన ఆమరణ దీక్ష విరమణ

- కార్యక్రమంలో పాల్గొన్న విపక్ష నేతలు
- విరమింప చేసిన బీపీ మండల్ మనవడు సూరజ్ మండల్
- హాజరైన కాంగ్రెస్ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న
- కుల గణన సాధించే వరకు పోరాడుతాం
- బీసీ ఆజాది ఫెడరేషన్ అధ్యక్షుడు జక్కుని సంజయ్ బత్తుల సిద్దేశ్వర్ పటేల్




తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: దేశవ్యాప్తంగా కుల గణన చేపట్టాలని, తెలంగాణ బీసీ బిల్లును తొమ్మిదో షెడ్యూల్లో చేర్చాలని డిమాండ్ చేస్తూ గత 22 రోజులుగా ఢిల్లీలో బీసీ ఆజాది ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్న బత్తుల సిద్దేశ్వర్ ఆరోగ్యం క్షీణించింది, మంగళవారం తెలంగాణ భవన్ వద్ద బీసీ అజాది ఫెడరేషన్ జాతీయ అధ్యక్షులు జక్కుని సంజయ్ కుమార్ అధ్యక్షతన దీక్ష విరామ సదస్సు జరిగింది, దీక్షపరుడు బత్తుల సిద్దేశ్వర్ కు ఆమ్ ఆద్మీ పార్టీ పార్లమెంటరీ నేత సంజయ్ సింగ్, ఏఐసిసి ఓబీసీ సెల్ చైర్మన్ అనిల్ జైహింద్, బీపీ మండల్ మనవడు ప్రొఫెసర్ సూరజ్ మండల్, యంఎల్సి తీన్మార్ మల్లన్న, సుప్రీంకోర్టు న్యాయవాదులు డాక్టర్ కే.ఎస్ చౌహన్, ఎక్కా, బీసీ ఇంటలెక్చువల్ ఫోరం జాతీయ అధ్యక్షులు ఆళ్ల రామకృష్ణ, బీసీ ఆజాది ఫెడరేషన్ జాతీయ అధ్యక్షులు జక్కని సంజయ్ కుమార్ లు నిమ్మరసం తాగించి దీక్ష విరమింప చేశారు.

ఈ సందర్భంగా సంజయ్ సింగ్ మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా కుల గణన చేయాలని గత 2018 నుంచి పోరాటం చేస్తున్నామని, 2018లో పార్లమెంట్లో రాజ్నాథ్ సింగ్ 2021 జనాభా గణనలో కుల గణన చేస్తామని హామీ ఇచ్చారని కానీ నేటికీ జన గణననే చేయలేదని ప్రభుత్వం వెంటనే జన గణన ప్రక్రియ చేపట్టాలని జన గణనలో కుల గణన చేయాలని డిమాండ్ చేశారు.

ఏఐసిసి ఓబిసి సెల్ చైర్మన్ అనిల్ జైహింద్ యాదవ్ మాట్లాడుతూ కుల గణనకు కాంగ్రెస్ పార్టీ మద్దతు తెలుపుతుం దని ప్రభుత్వం కుల గణన విషయంలో వారి వైఖరిని స్పష్టం చేయాలని కోరారు, కేంద్ర ప్రభుత్వంలో బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు, మహిళా బిల్లో బీసీ కోటాను ప్రకటించాలని డిమాండ్ చేశారు, ప్రభుత్వానికి బిసిలపై చిత్త శుద్ధి ఉంటే బీసీలకు బడ్జెట్ కేటాయింపులు చేయాలని డిమాండ్ చేశారు.

బీపీ మండల్ మనవడు ప్రొఫెసర్ సూరజ్ మండల్ మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా బీసీల పోరాటాన్ని బలోపేతం చేస్తామని, మెమెంతో మాకంత వాటా కోసం దేశ వ్యాప్తంగా బీసీ ఆజాది పోరాటం చేస్తామని అన్నారు, ఈ పోరాటంతో బీసీల హక్కులను సాధిస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు.

యంఎల్ ఎల్సి తీన్మార్ మల్లన్న మాట్లాడుతూ తెలంగాణ బీసీ బిల్లును తొమ్మిదో షెడ్యూల్లో చేర్చాలని డిమాండ్ చేశారు, తెలంగాణ రాష్ట్రంలో బీసీల వాటాను అమలు చేయాలని డిమాండ్ చేశారు.

బీసీ ఆజాది ఫెడరేషన్ జాతీయ అధ్యక్షులు జక్కని సంజయ్ మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా కుల గణన జరిగే వరకు పోరాటం చేస్తామని, మే 5 నుంచి త్వరలో తెలంగాణలో బీసీల పల్లె బాట కార్యక్రమాన్ని చేపడుతామని, తెలంగాణలోని బిజెపి ఎంపీల ఇలాకాలో రిలే దీక్షలు చేపడుతామని ప్రకటించారు.

త్వరలో దేశ వ్యాప్తంగా బీసీ ఆజాది యాత్ర చేపడుతామని రానున్న పార్లమెంటు సమయంలో మళ్ళీ పోరాడుతామని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ ఇంటెలెక్టువల్ ఫోరం కన్వీనర్ అల్ల రామకృష్ణ, నాయకులు చాపర్తి కుమార్ గాడ్గే, కొంగర నరహరి, బత్తుల రాంనర్సయ్య, చింతంకింది వెంకటస్వామి, విశ్వపతి, ఊరకొండ శివ, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

### 11వ ఆర్థిక వ్యవస్థ నుండి 5వ స్థానంకు ఎదిగింది

# యువ శక్తిగల దేశం భారత్

### కాపిటల్ ఎక్స్పెండేచర్తో అనేక మౌలికవసతులు కల్పించిన ఘనత మోడీది : కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: వరల్డ్ బ్యాంకు, ఏషియన్ బ్యాంకు మీద ఆధారపడ్డ దేశం ఇప్పుడు సొంతకాళ్లమీద నిలబడింది. కేంద్రమంత్రి జితేంద్ర సింగ్తో కలిసి సిఎస్ఐఆర్ ఏర్పాటు చేసిన "స్టార్టప్ కాంక్లేవ్"ను సందర్శించిన మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్.

కేంద్రమంత్రివర్యులు జితేందర్ సింగ్, ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి, డైరెక్టర్స్ శ్రీనివాస రెడ్డి, వినయ్, ప్రకాష్ యువ శాస్త్రవేత్తలను అభినందించారు..ఈ సందర్భంగా ఈటల మాట్లాడుతూ హైదరాబాద్ ఐటీ ఫార్మా హబ్. కరోనాకు వాక్సిన్ హైదరాబాద్లోనే తయారయ్యింది. సీసీఎంబీ ఐఐసీటీ తన పార్లమెంట్ ఉండడం, ఈ జీనోమ్, సైన్స్ అండ్ టెక్నాలజీ యుగంలో వాటికి హైదరాబాద్ కేంద్రం కావడం గర్వకారణం అని అన్నారు..ఐటీతో పాటు రక్షణరంగ సంస్థలకు నిలయం హైదరాబాద్. ఇక్కడ మాన్ పవర్కి కొదువలేదు. కేంద్రప్రభుత్వ అండతో మరింత గొప్పగా ముందుకు పోవాలని కోరారు. మోడీ ప్రధాని అయ్యాక అనేక రకాల ఆవిష్కరణలకు భారత్ వేదిక అయ్యిందన్నారు. ఒకప్పుడు భారత్ థర్డ్ వరల్డ్ కంట్రీ కానీ ఇప్పుడు అతి వేగంగా అభివృద్ధి చెందుతున్న దేశం. అగ్రి, ఫార్మా రంగంలో ఒకప్పుడు అమెరికాలో వచ్చిన తరువత పదేళ్లకు కానీ మనదగ్గర ఆ మందులు వచ్చేవి కావు.. కానీ ప్రపంచంలో ఎక్కడ ఏ మందు వచ్చినా వెంటనే మనం తయారు చేయగలుగుతున్నాం అని అన్నారు. ఐఐటీ, నిట్ మెడికల్ కాలేజీలు స్వతంత్రం వచ్చినప్పటినుండి ఎన్ని ఉన్నాయో ఈ 10 ఏళ్లలో అన్ని ఏర్పాటుచేసుకున్నాం. 2024 -25, 25 -26 బడ్జెట్లో యువశక్తికి ఫైనాన్సియల్ సపోర్ట్ కోసం నాలుగు లక్షల కోట్లు బడ్జెట్లో పెట్టి కొత్త ఆవిష్కర్తలకు వడ్డీలేకుండా, తిరిగి కట్టనవసరం లేకుండా రుణాలు అందిస్తున్నారు.

రీసెర్చ్ చేసేవారికి ప్రోత్సాహం అందిస్తున్నారు. మానవశక్తి క్వాలిటీ, నాలెడ్జ్, క్రియేటివ్గా ఉండాలని మోదీ ప్రయత్నం. వారికి ఆర్థిక ఇబ్బందులు లేకుండా చూసేలా అనేక పథకాలు తీసుకువచ్చారు. కొత్త ఆవిష్కరణల కోసం మీకు అన్నివిధాలుగా ప్రోత్సాహం ఉంటుంది. కరోనా సమయంలో ప్రపంచం వణికి పోతుంటే ప్రజలకి భరోసా ఇచ్చి దేశాన్ని కాపాడిన బిడ్డ మోదీ. కోట్ల రూపాయల ఖర్చు చేసి వాక్సిన్ ఉత్పత్తి చేయించారు. మొదటి సారి మనదేశంలో వాక్సిన్ ఎగుమతి చేసి మానవాళికి మందులు




అందించిన ఘనత మోదీగారిది. వ్యవసాయంలో కూడా అద్భుతమైన ఆవిష్కరణలు వచ్చాయి.

మక్కలు, వరీ దిగుబడి పెంచిన ఘనత మన అగిర్కల్చర్ యూనివర్సిటీది. భారతదేశం ఒకప్పుడు పేదదేశం, అమెరికాలాంటి దేశాలమీద ఆధారపడ్డ దేశం కానీ ఈనాడు అన్ని రంగాల్లో స్వయంప్రతిపత్తి సాధించిన దేశం మనది. హైదరాబాద్లో ఉన్న అన్ని రైల్వే స్టేషన్లను 2500 కోట్లతో మోదీ అభివృద్ధి చేపిస్తున్నారు. మనం చిన్నవాళ్లం కాదు.. అన్నీ ఉన్నాయి.. ఆకాశమే హద్దుగా ఎదగండి. మీ మేధస్సు వికసిస్తే, మీరు గొప్పగా ఎదిగితే దేశం ఎదుగుతుంది అని నమ్మే వ్యక్తి మన ప్రధాని. దేశ అభివృద్ధి మీచేతుల్లో ఉంది. ఆకలి కేకలులేని దేశం కావలను కలలు కన్నారు మన రాజ్యాంగనిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్. ఆ శక్తి నా యువకులకే ఉందన్నారు.

# రైలు కార్యకలాపాల్లో పాల్గొనే ఫ్రంట్లైన్ రన్నింగ్ సిబ్బందికి అత్యధిక ప్రాధాన్యత



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: హైదరాబాద్ డివిజన్ కాచిగూడ రైల్వే స్టేషన్లోని క్రూ బుకింగ్ లాబీ రన్నింగ్ రూమ్లో రన్నింగ్ స్టాఫ్ లోకో పైలట్లు, అసిస్టెంట్లోకో పైలట్లు, రైలు మేనేజర్లు (రన్నింగ్ స్టాఫ్) కు అందిస్తున్న సౌకర్యాలు, వసతులు, అందుబాటు లోనున్న సౌకర్యాలపై దక్షిణ మధ్య రైల్వే గైడెడ్ మీడియా టూర్ను నిర్వహించింది. ఈ మీడియా టూర్లో హైదరాబాద్ డివిజన్ డివిజనల్ రైల్వే మేనేజర్ లోకేష్ విష్ణోయ్, సీనియర్ డివిజనల్ మెకానికల్ ఇంజనీర్ కమల్ కాంత్, సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్ డాక్టర్ అనిరుధ్ పామర్, సీనియర్ డివిజనల్ ఇంజనీర్/కో-ఆర్డినేషన్ పిటివి దుర్గ ప్రసాద్, సీనియర్ డివిజనల్ ఆపరేషన్స్ మేనేజర్ వి. విద్యాధర్, సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీర్/మెయింటెనెన్స్ కె. కిరణ్ కుమార్, సీనియర్ డివిజనల్ సిగ్నల్ టెలికమ్యూనికేషన్స్ ఇంజనీర్ టి. నీలా పావని, డివిజనల్ ఇంజనీర్/ఎస్టేట్స్ విష్ణు చౌదరి పాల్గొన్నారు. మీడియా ప్రతినిధులను ఉద్దేశించి డిఆర్ఎం/హైదరాబాద్ లోకేష్ విష్ణోయ్ మాట్లాడుతూ దక్షిణ మధ్య రైల్వే డివిజన్, హైదరాబాద్ డివిజన్, రైలు కార్యకలాపాలలో పాల్గొనే ఫ్రంట్లైన్ రన్నింగ్ సిబ్బంది బాగోగులపై దక్షిణ మధ్య రైల్వే అత్యధిక ప్రాధాన్యతనిస్తుందని పేర్కొన్నారు. సమయపాలన, రైళ్లను సురక్షితంగా నడపడంలో వారు కీలక పాత్ర పోషిస్తారు. రన్నింగ్ రూమ్ లోకో పైలట్లకు అనుకూలమైన, మానసిక ప్రశాంత వాతావరణం రైళ్లు సజావుగా నడపడానికి వారి శ్రేయస్సు, చురుకుదనాన్ని కాపాడుకోవడంలో సహాయపడుతుందని ఆయన పేర్కొన్నారు. కాచిగూడ క్రూ బుకింగ్ లాబీ అత్యంత రద్దీగా ఉండే పని ప్రదేశాలలో ఒకటి అని ఆయన పేర్కొన్నారు. ప్రతిరోజూ దాదాపు 300 మంది సిబ్బంది విధులకు వెళ్ళే ముందు సంతకం చేస్తారు/విధులను పూర్తిచేసిన తరువాత కూడా సంతకం చేయడం వంటివి జరుగుతాయని, కాచిగూడ ప్రాంతం నుండి నాందేడ్, బోధన్, మెదక్, సిద్దిపేట , డోన్, రాయచూర్ మొదలైన ప్రాంతాలకు అనేక దిశలలో రైళ్లను నడిపే పనిలో వారు పాల్గొంటున్నారని ఆయన చెప్పారు.లోకో పైలట్ల ఉద్యోగానికి అధిక స్థాయి ఏకాగ్రత, నైపుణ్యం అవసరం కాబట్టి, రైల్వే వారికి సరైన వసతి, వారి షిఫ్టుల మధ్య విరామం కల్పించేలా చూస్తుందని, తద్వారా వారు పూర్తి విశ్రాంతిని తీసుకుని తదుపరి పర్యటనకు సిద్ధమవుతారని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా హైదరాబాద్ డివిజన్ సీనియర్ డి.ఓ.ఎం వి.విద్యాధర్, హైదరాబాద్ డివిజన్ సీనియర్ డి.ఎస్. టి. ఈ టి . నీలా పావని, హైదరాబాద్ డివిజన్ సీనియర్ డి.సి.ఎం డాక్టర్ అనిరుధ్ పామర్ కూడా మాట్లాడారు.

# యంయస్యంఈల అభివృద్ధికి తమిళనాడు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు బాగున్నాయి

### ఆంధ్రప్రదేశ్ మంత్రి కొండపల్లి శ్రీనివాస్

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : చెన్నైలోని తమిళనాడు ఎంటర్ప్రెన్యూర్షిప్ డెవలప్మెంట్ఇన్నోవేషన్ ఇన్స్టిట్యూట్ను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సూక్ష్మ, చిన్న,మధ్యతరహా పరిశ్రమలు, గ్రామీణ పేదరిక నిర్మూలన శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ సందర్శించారు.సూక్ష్మ, చిన్న సంస్థలకు వ్యవస్థాపక అభివృద్ధి కార్యక్రమాలను అందించడంలో ఇన్స్టిట్యూట్ అవలంబించిన ఉత్తమ పద్ధతులను అధ్యయనం చేయడానికి మరియు రాష్ట్రవ్యాప్తంగా రంగానికి సంబంధించిన ఇంక్యుబేషన్ కేంద్రాలను అభివృద్ధి చేయడంలో ఇన్స్టిట్యూట్ ఇన్ ఇన్నోవేషన్ వోచర్ ప్రోగ్రామ్ తీసుకున్న చొరవలను తెలుసుకోవడానికి తమిళనాడు డైరెక్టర్ ఇడిఐఐ తమిళనాడు మరియు సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల శాఖ అధికారులతో సమావేశమయ్యారు.రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మెదస్సు నుంచి ఉద్భవించిన ప్రధాన కార్యక్రమం "ఒక కుటుంబం మరియు ఒక వ్యవస్థాపకుడు"ను ముందుకు తీసుకెళ్లాలనే లక్ష్యంలో భాగంగా తమిళనాడు ప్రభుత్వం యంయస్యంఈల అభివృద్ధి కోసం తీసుకున్న చొరవను అధ్యయనం చేసేందుకు మంత్రి చెన్నైకి వచ్చారు.ఈ సందర్బంగా మంత్రి మాట్లాడుతూ తమిళనాడు ప్రభుత్వం సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలను భాగా ప్రోతవహిస్తూ నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి అవకాశాలు పెంచటమే కాక నిరుద్యోగ సమస్యకు సరియైన రీతిలో పరిష్కారం చూపుతుందని అన్నారు.ఇందుకోసం ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు ఎంతో బాగున్నాయని కొనియాడారు.ఈ అధ్యయనం ద్వారా తెలుసుకున్న అంశాలకు, మరికొన్ని ఉత్తమ పద్దతులను జోడించి ఆంధ్రప్రదేశ్ లో యం యస్ యం ఈల ప్రమోషన్ కోసం తగిన కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమం తాము నిర్దేశించుకున్న లక్ష్యసాధనకు దోహదపడుతుందని మంత్రి శ్రీనివాస్ తెలియజేశారు.

## ఉపాధి హామీ పని దినాల్లో కేంద్ర ప్రభుత్వం భారీ కోత

- రాష్ట్ర కూలీలకు గుండె కోత
- ఒక కోటి 50 లక్షల పని దినాలను తగ్గించిన కేంద్ర ప్రభుత్వం
- రాష్ట్రానికి 10 కోట్ల పని దినాలు కల్పించాలి
- రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ జీ. చిన్నారెడ్డి



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పని దినాల్లో కేంద్ర ప్రభుత్వం ఒక కోటి 50 లక్షల పని దినాల కోత విధించి కూలీ పనులు చేసే వారికి గుండె కోతకు గురిచేస్తోందని ఉమ్మడి రాష్ట్ర గ్రామీణాభివృద్ధి శాఖ మాజీ మంత్రి, రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జీ. చిన్నారెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. ఉపాధి హామీ పథకం ద్వారా పూట గడుపుకునే కూలీలకు కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం శరాఘాతంగా మారిందని చిన్నారెడ్డి అన్నారు.

రాష్ట్రానికి 12 కోట్ల పని దినాలు కల్పించాలని కేంద్ర ప్రభుత్వానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదనలు పంపగా.. కేవలం 6.5 కోట్ల కొన్ని దినాలు మాత్రమే కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసి కూలీ పనులు చేసుకునే వారి కుటుంబాలకు తీరని అన్యాయం చేసిందని చిన్నారెడ్డి ఆరోపించారు.కేంద్ర ప్రభుత్వం కక్ష పూరిత విధానాలతో రాష్ట్ర ప్రభుత్వంపై అక్కసు వెళ్ళగక్కుతోందని, అందుకు తాజా నిదర్శనం ఉపాధి హామీ పథకంలో ఒక కోటి 50 లక్షల పని దినాలు కుదించడమేనని చిన్నారెడ్డి పేర్కొన్నారు.

గత నాలుగు సంవత్సరాల నుంచి రాష్ట్రంలో వరుసగా ప్రతిఏటా 10 కోట్ల ఉపాధి హామీ పని దినాలు జరుగుతు న్నాయని రాష్ట్రంలో ఉపాధి హామీ పథకం పనులు విజయవంతంగా కొనసాగుతు న్నాయని చిన్నారెడ్డి వివరించారు. కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పని దినాలలో కోత విధించడం వల్ల కూలీలకు పనులు లభించగా వలస వెళ్లాల్సిన దుస్థితి కలుగుతోందని చిన్నారెడ్డి అన్నారు.

2004లో కాంగ్రెస్ పార్టీ నేతృత్వంలోని అప్పటి యు.పీ.ఏ. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఉపాధి హామీ పథకాన్ని అమలులోకి తెచ్చిందని, వర్షాభావ పరిస్థితులు ఉన్న ఉమ్మడి రాష్ట్రం అనంతపురం జిల్లాలో అప్పట్లో ఉపాధి హామీ పనులకు తాను మంత్రిగా ఉన్న హయాంలో వైఎస్సార్ ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని చిన్నారెడ్డి గుర్తు చేశారు.

రాష్ట్రానికి చెందిన కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ వెంటనే కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడాలని, ఉపాధి హామీ పనుల్లో రాష్ట్రానికి జరుగుతున్న అన్యాయంపై నోరు విప్పాలని చిన్నారెడ్డి డిమాండ్ చేశారు. ఉపాధి హామీ పథకం కింద పది కోట్ల పని దినాలు కల్పించాలని చిన్నారెడ్డి ఒక ప్రకటనలో కేంద్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు.

## రైతులను పట్టించుకోని కాంగ్రెస్ ప్రభుత్వం

### బిజెపి రాష్ట్ర అధికార పరిధినిధి ఎన్వి సుభాష్



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: రాష్ట్రంలో రైతులు వడగళ్ల వానితో ఇబ్బందులు పడుతుంటే పట్టించుకోకుండా కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తుందని బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి ఎన్వి సుభాష్ ఆరోపించారు. మంగళవారం భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో బిజెపి రాష్ట్ర ప్రధాన అధికార ప్రతినిధి, మీడియా ఇంచార్జ్ ఎన్.వి. సుభాష్ మాట్లాడారు.

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి "తెలంగాణ రైజింగ్" అంటూ నినాదం ప్రకటించారు. కానీ, అది నిజానికి "తెలంగాణ రైజింగ్" కాదు "తెలంగాణ సింకింగ్", "తెలంగాణ రేసింగ్ ఫర్ ఫండ్స్" మాత్రమే! గత 15 నెలల పాలనలో పెట్టుబడుల కోసం విదేశాలకు వెళ్లినప్పటికీ ఇప్పటివరకు పెట్టుబడులు తీసుకురాలేకపోయారు, ఉద్యోగాలు కల్పించలేకపోయారు. రైతుల చేతిలో ఒక్క రూపాయి పడలేదు.

ఊరూరా ఫ్లెక్సీలతో ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారు. ఒక్కో గ్రామానికి మూడు ఫ్లెక్సీలు పెట్టాలని, ఒక్కో ఫ్లెక్సీకి రూ.350 ఖర్చు చేయాలని చూస్తున్నారు. ఈ ప్రచారం కోసం వ్యవసాయ శాఖ ద్వారా రూ.28.35 కోట్లు విడుదల చేయడం కాంగ్రెస్ ప్రభుత్వ పబ్లిసిటీ స్టంటుకే నిదర్శనం. అదే డబ్బుతో సుమారు 15,000 మంది రైతులకు బడ్జెట్ కేటాయించే అవకాశం ఉంది. రాష్ట్రంలో ఇటీవల వర్షాభావం, వడగండ్ల వానల వల్ల పంటలు నష్టపోయినా రేవంత్ ప్రభుత్వం పట్టించుకున్న పాపానపోలేదు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ రైతులకు రూ.15,000 రైతుభరోసా, రెండు లక్షల రుణ మాఫీ హామీలు ఇచ్చినా, అధికారంలోకి వచ్చాక అమలు చేయకుండా.. కేవలం ప్రచార ఆర్భాటంతో ఇప్పుడు ఫ్లెక్సీల రూపంలో మరోసారి మోసం చేస్తున్నారు.

లక్షల మంది రైతులకు రుణమాఫీ జరిగిందని చెబుతున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏ బ్యాంకులో, ఏ ఖాతాలో, ఏ తేదీన మాఫీ జరిగిందో ప్రజల ముందుకు లెక్కలు చూపగలరా? 20 రోజులుగా ఐకెపి సెంటర్లలో కొనుగోలు జరగక, లారీలు రాకపోవడంతో వడ్లకు నిప్పు పెట్టాల్సిన దుస్థితి ఏర్పడింది. సూర్యాపేట రైతులు రోడ్డెక్కి నిరసన తెలిపారు.

100 రోజుల్లో హామీలన్నీ నెరవేరుస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం, అధికారంలోకి వచ్చాక ప్రజలను మోసం చేసింది. పేదింటి ఆడబిడ్డలకు రూ.1,00,116 నగదు, ఒక తులం బంగారం ఇస్తామని హామీ ఇచ్చినా, తులం బంగారం ఇచ్చింది లేదు. ఆ పైసలన్నీ ఢిల్లీతో పాటు కాంగ్రెస్ అధికారంలో ఉన్న ఇతర రాష్ట్రాలకు తరలిస్తున్నారు. ఒకాయన బంగారు తెలంగాణ అన్నాడు ఈయన తులం బంగారం అన్నాడు.

చివరికి తెలంగాణ బ్రతుకు ఆగం ఆగం చేశారు. గతంలో లఘచర్ల ఫార్మా సిటీ కోసం భూసేకరణలో రైతులను కొట్టారని, జాతీయ మానవ హక్కుల కమిషన్ దర్యాప్తు నివేదికలో స్పష్టం చేసి, రాష్ట్ర ప్రభుత్వానికి మొట్టికాయలు వేసింది. అయినా రాష్ట్ర ప్రభుత్వ వైఖరిలో మార్పు రాలేదు, బుద్ధిరాలేదు. లఘచర్ల ఘటన, మూసీ-హైడ్రా అంశాల్లో పేదల ఇండ్ల కూల్చివేతలు, హెచ్సీయూ పరిధిలో వన్యప్రాణుల ఉనికి హాని వంటి అంశాల్లో బీజేపీ ప్రజల పక్షాన నిలబడి పోరాడుతోంది.

రైతుల సమస్యలపైనా, మహిళల రక్షణలో ప్రభుత్వ వైఫల్యంపైనా బీజేపీ నిరంతరం పోరాడుతోందన్నారు.

సూర్య
suryachitramagazine@gmail.com
విజయవాడ
బుధవారం
23 ఏప్రిల్ 2025
సూర్య సినిమా


## సినీ పరిశ్రమ నిరాదరణకు గురైంది

## గద్దర్ అవార్డుల జ్యూరీ సమావేశంలో డిప్యూటీ సీఎం



గద్దర్ సినిమా అవార్డుల ఫంక్షన్ కార్యక్రమాన్ని నభూతో నా భవిష్యత్తు అన్నట్టుగా జరపాలని, అందుకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి సంపూర్ణ సహకారం ఉంటుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క భరోసా ఇచ్చారు. మంగళవారం ఎల్వీ ప్రసాద్ సినీ ల్యాబ్ లో నిర్వహించిన గద్దర్ అవార్డుల జ్యూరీ సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రపంచ స్థాయిలో సినిమా అవార్డుల ఫంక్షన్ ఏ విధంగా నిర్వహిస్తారో అందుకు ఏమాత్రం తగ్గకుండా గద్దర్ సినిమా అవార్డుల కార్యక్రమం నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలిపారు. హైదరాబాదులో నిర్వహించబోయే గద్దర్ చలనచిత్ర అవార్డుల ఫంక్షన్ గురించి ప్రపంచవ్యాప్తంగా మాట్లాడుకునేలా కార్యక్రమాన్ని నిర్వహించాలని కమిటీ సభ్యులు, అధికారులకు డిప్యూటీ సీఎం సూచించారు. గత పది సంవత్సరాలు రాష్ట్రంలో చలనచిత్ర పరిశ్రమ నిరాదరణకు గురైందని, 2011లో చలనచిత్ర అవార్డుల పంపిణీ కార్యక్రమం నిలిచిపోయి ప్రోత్సాహం కరువైందని అన్నారు. కాగా, తెలంగాణ రాష్ట్రంలో గద్దర్ పుట్టడం మన అదృష్టం అని, దశాబ్దానికి ఒకరు అలాంటి మహానుభావులు పుడతారు అని కీర్తించారు. తెలంగాణ సంస్కృతి, గుండె చప్పుడును విశ్వవ్యాప్తం చేసిన మహానుభావుడు గద్దర్ అని కొనియాడారు. తెలంగాణ సంస్కృతి భావజాలాన్ని రాష్ట్రానికి దేశానికి ప్రపంచానికి స్పష్టమైన మార్గంలో గద్దర్ ప్రచారం చేశారని వివరించారు. ఆయన బానిని చిన్నపిల్లలు నుంచి ముసలి వాడి వరకు అనుకరించారని తెలిపారు. సింగరేణి ప్రాంతంలో తెలంగాణ రాష్ట్ర సాధన డిమాండ్‌తో గద్దర్ పాదయాత్ర చేసి ప్రత్యేక రాష్ట్రానికి నాంది పలికారని వివరించారు. ఎక్కడో ఉన్న చిత్ర పరిశ్రమను కాంగ్రెస్ ప్రభుత్వం హైదరాబాద్‌కు తరలించి ప్రోత్సహించిందని అన్నారు. చిత్ర పరిశ్రమను తరలించి ప్రోత్సాహకాలు అందించడమే కాదు, సినీ పరిశ్రమలో పనిచేసే వారికి ఇళ్ల స్థలాలను సైతం కేటాయించామని అన్నారు. సమాజంలో అభివృద్ధి, విలువలను ప్రోత్సహించేది మీడియానే, మీడియాను కాపాడుకునే బాధ్యత పాలకులపై ఉంది అన్నారు. ప్రజల జీవన ప్రమాణాల పెరుగుదలకు బాధ్యత గల ప్రభుత్వాలు బలమైన సినిమా రంగం ద్వారానే సమా జానికి సందేశం ఇవ్వాలని, ముఖ్యమంత్రితో పాటు యావత్ క్యాబినెట్ నిర్ణయించి దశబ్ద కాలంగా ప్రోత్సాహకానికి నోచుకోని సినీ రంగానికి చేయూతనివ్వాలని సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు.

## సోదరా లో నా రియల్‌లైఫ్‌కు దగ్గరగా ఉండే పాత్ర చేశాను

సంపూర్ణేష్ బాబు, సంజోష్‌లు హీరోలుగా నటిస్తున్న చిత్రం 'సోదరా'. అన్నదమ్ముల అనుబంధం నేపథ్యంలో, అన్నద మ్ముల అనుబంధాన్ని ఆవిష్కరిస్తున్న 'సోదరా' చిత్రానికి మన్ మోహన్ మేనం పల్లి దర్శకుడు. క్యాన్ ఎంటర్‌టైన్ మెంట్స్ పతాకంపై చంద్ర చగంలా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఆరతి గుప్తా కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రం ఈ నెల 25న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా మంగళవారం ఆరతి గుప్తా విలేకరులతో ముచ్చటించారు ఆ విశేషాలివి.



**మీనేపథ్యం ఏమిటి?**

చండీగడ్ పుట్టి పెరిగిన నేను ముంబయ్‌లో స్థిరపడ్డాను. ఇంతకు ముందు బాలీవుడ్‌లో పలు చిత్రాల్లో నటించాను. కానీ తెలుగులో నా తొలచిత్రం 'సోదరా'

**ఈ సినిమాలో పార్ట్ కావడానికి మిమ్ములను ఆకట్టుకున్న అంశం ఏమిటి?**

కథ నచ్చి ఒప్పుకున్నాను. బ్యూటీ ఆఫ్ దస్క్రిప్ట్. లైట్ హార్టెడ్ ఫ్యామిలీ డ్రామా ఇది. ఈ సినిమా మీ స్నేహితులు, ఫ్రెండ్స్, ఫ్యామిలీ ఎవరితోనైనా చూడొచ్చు. ఈ సినిమాలో నా పాత్ర కూడా బాగా నచ్చింది. అమాయకమైన పల్లెటూరి అమ్మాయిగా కనిపిస్తాను. సింపుల్ విలేజ్ గర్ల్. చదువున్న అమ్మాయి. ఇన్నోసెంట్, అండ్ డిగ్నిఫైడ్. పాత్ర అది.

**సంపూ, సంజోష్‌లతో కలిసి నటించడం మీకెలా వుంది?**

ఇద్దరూ ఎంతో స్వీట్ పర్సన్. ఎంతో కో ఆపరేటివ్. ఇద్దరూ సెట్‌లో ఉంటే ఎంతో ఎనర్జీ ఉంటుంది.

**మీరు తెలుగు నేర్చుకుంటున్నానని ఇన్‌స్టాలో పోస్ట్ పెట్టారు ఎందుకని?**



ఈ చిత్రం ట్రైలర్ లాంచ్‌లో నిర్మాత ఎస్‌కేఎన్ చెప్పిన మాటలను ప్రేరణగా తీసుకుని తెలుగు నేర్చుకుంటున్నాను. తెలుగు ఎంతో బ్యూటీఫుల్‌గా ఉంది. ఇక్కడ స్థిరపడాలంటే తెలుగు నేర్చుకోవాలి. అప్పుడే నాకు కంఫర్ట్‌గా ఉంటుంది.

**హైదరాబాద్‌లో ఎలా వుంది?**

హైదరాబాద్‌లో ఏదో తెలియని ఎనర్జీ ఉంది. కామ్‌గా ఉంది. వెరీ మచ్ హోప్ ఫుల్ ఇక్కడ నేను బిజీ అవుతుందని నమ్మకం ఉంది.

**దర్శకుడు మోహన్ గురించి?**

దర్శకుడు మోహన్ ఎంతో కోఆపరేటివ్, ఎంతో సపోర్ట్ చేస్తారు. పర్‌ఫార్మ్ చేయడానికి స్కోప్ వున్ పాత్రను ఇచ్చారు. ఆయన వల్లే బాగా నటించగలిగాను.

# హిట్ ఇచ్చినా నమ్మడం లేదా?

నా సామిరంగ సినిమా తర్వాత నాగార్జున నెక్స్ట్ సినిమా అనౌన్స్ చేయలేదు. ధనుష్ తో కుబేర సినిమాలో ఇంపార్టెంట్ రోల్ చేస్తున్నా అది ఆయన ఖాతాలో అయితే పడదు. మరోపక్క కోలీవుడ్ లో సూపర్ స్టార్ రజినీకాంత్ కూలీలో కూడా నటిస్తున్నాడు నాగార్జున. అంతా బాగుంది కానీ నాగార్జున నెక్స్ట్ సినిమా ఎప్పుడు అంటూ అక్కినేని ఫ్యాన్స్ ఎదురుచూస్తున్నారు. నా సామిరంగ సినిమాతో సక్సెస్ అందుకున్న నాగార్జున ఇక మీదట ప్రతి సంక్రాంతికి ఒక సినిమాతో వస్తానని ఫ్యాన్స్ కి చెప్పాడు. కానీ ఈ సంక్రాంతి మిస్ అయ్యాడు. నెక్స్ట్ సంక్రాంతికి అయినా వస్తాడా లేడా అన్న క్లారిటీ లేదు. నా సామిరంగ తర్వాత ఇంతవరకు ఏ కథను ఓకే చేయలేదు. ఐతే ఆ సినిమా డైరెక్టర్ విజయ్ బిన్ని మరో కథ చెప్పినా నాగ్ సార్ సాటిస్ఫై అవ్వలేదని టాక్. విజయ్ బిన్ని నా సామిరంగ కన్నా ముందే తన సొంత కథతోనే నాగార్జునతో సినిమా చేయాలని అనుకున్నారు. కానీ నా సామిరంగ కథ చేతిలో పెట్టి ఇది తీసి చూపించమని చెప్పగానే అతను అదే చేశాడు. ఐతే హిట్ ఇచ్చాడు కాబట్టి ఈసారి అతని సొంత కథతో సినిమా చేయాలని అనుకోగా అది మాత్రం ఇప్పుడు అప్పుడు అంటూ లేట్ చేస్తున్నారట. త్వరలోనే 100 సినిమా చేయబోతున్న నాగార్జున తన సినిమాల కథల విషయంలో చాలా జాగ్రత్త వహిస్తున్నారు. విజయ్ బిన్ని కథ నచ్చినా స్క్రీన్ ప్లే విషయంలో కాస్త అసంతృప్తిగా ఉన్నట్టు తెలుస్తుంది.



## కామన్ మ్యాన్ కథే 'సారంగపాణి జాతకం'

వరుస విజయాలతో ప్రియదర్శి మంచి ఊపు మీద ఉన్నారు. ఆయన హీరోగా ప్రముఖ నిర్మాణ సంస్థ శ్రీదేవీ మూవీస్ పతాకంపై శివలెంక కృష్ణ ప్రసాద్ నిర్మాణంలో మోహనకృష్ణ ఇంద్రగంటి తెరకెక్కించిన చిత్రం 'సారంగపాణి జాతకం'. ఈ సినిమా ఏప్రిల్ 25న రిలీజ్ కానుంది. ఈ సందర్భంగా ప్రియదర్శి మీడియాతో ముచ్చటించారు. ఆయన సినిమా గురించి చెప్పిన సంగతులివే..



**'కోర్ట్' లాంటి హిట్ తరువాత మళ్లీ 'సారంగపాణి జాతకం'తో రాబోతున్నారు? ఈ చిత్రం ఎలా ఉండబోతుంది?**

'సారంగపాణి జాతకం' కథ లాస్ట్ ఇయర్ విన్నాను. ఈ చిత్రం గత ఏడాది చివర్లో రావాల్సింది. కానీ కాస్త ఆలస్యంగా ఇప్పుడు ఏప్రిల్ 25న వస్తున్నాం. కోర్ట్ లాంటి హిట్ తరువాత మళ్లీ వెంటనే 'సారం గపాణి జాతకం' అని వస్తుండటం ఆనందంగా ఉంది. నాకు కాన్ఫిడెన్స్ ఉంది. ఎలాంటి ఒత్తిడి లేదు.

**సారంగపాణి జాతకం'లో మాదిరిగా మీరు నిజ జీవితంలో జాతకాలు నమ్ముతారా?**

'సారంగపాణి జాతకం' చిత్రంలో చూపించినట్టుగా కాదు కానీ.. నేను కొంత నమ్ముతాను. ఇండస్ట్రీలో ఏదీ మన కంట్రోల్‌లో ఉండదు. మంచి సినిమాను చేయాలని ప్రయత్నిస్తాం. ఫలితం మన చేతుల్లో ఉండదు. ఈ మూవీని ఎప్పుడో రిలీజ్ చేద్దామని అనుకున్నాం. కానీ బిజినెస్ పరంగా, థియేటర్ల పరంగా అన్నీ లెక్కేసుకుని ఇప్పుడు ఏప్రిల్ 25న వస్తున్నాం.

**'సారంగపాణి జాతకం'లో మీరు ఏం చెప్పబోతున్నారు?**

జాతకాలు నమ్మాలి అని కానీ నమ్మకూడదు అని కానీ మేం చెప్పం. కానీ ఒకరి నమ్మకాల్ని ఇంకొకరి మీద రుద్దితే ఎలాంటి పరిణామాలు ఎదురవు తాయో చూపిస్తాం. ఏ సైడ్ తీసుకుని మాత్రం కథను చెప్పలేదు.

**మీరు ఎక్కువగా ఎమోషనల్ స్టోరీలను ఎంచుకుంటున్నారు. అవే ఎక్కువగా విజయాన్ని సాధిస్తుండటం గురించి చెప్పండి?**

కామన్ మేన్ పాత్రల్ని పోషిస్తే ఎక్కువ మందికి రీచ్ అవుతుందని నా నమ్మకం. 'మల్లేశం' అయినా, 'సారంగపాణి' అయినా మన చుట్టు పక్కనే చూస్తాం. వారి జర్నీ చాలా పెయిన్ ఫుల్‌గా ఉంటుంది. 'మల్లేశం, బలగం, కోర్ట్, సారంగపాణి' ఇలా అన్నీ కూడా మన చుట్టూనే చూస్తుంటాం. ఇందులో జాతకాల్ని నమ్మే ఓ కుర్రాడి పాత్రను పోషించాను.

**ప్రారంభంలో కామెడీ రోల్స్ చేసిన మీరు ఇప్పుడు ఫుల్ లెంగ్త్ కామెడీ ఎంటర్‌టైనర్‌లు చేస్తుండటం గురించి చెప్పండి?**


ప్రస్తుతం నవ్వించడం అనేది చాలా కష్టమైన పని. ఇంద్రగంటి కామెడీ టైమింగ్ చాలా బాగుంటుంది. ఇలాంటి ఓ పాత్రను ఇంత వరకు నేను చేయలేద నిపిస్తోంది. ఇది చాలా కొత్తగా ఉండబోతోంది. ఈ చిత్రం, అందులోని నా పాత్ర అందరికీ నచ్చుతుం దని భావిస్తున్నాను.

**'సారంగపాణి జాతకం' చిత్రంలో మీ పాత్ర, యాస ఎలా ఉండబోతోంది?**

ఇంత వరకు నేను ఎక్కువగా తెలంగాణ మాండలికంలోనే ఎక్కువగా మాట్లాడాను. కానీ ఈ సారి మాత్రం ఆంధ్ర యాసలో మాట్లాడతాను. ఇంద్రగంటి గారి స్టైల్‌లోనే మాట్లాడేందుకు ప్రయత్నించాను. ఆయన నా కోసం ఇందులో సపరేట్ ట్రాక్, టైమింగ్‌ను సెట్ చేశారు. అది అందరికీ నచ్చుతుందని భావిస్తున్నా.

## శివానీ శివాజీ రాయ్‌గా రాణి ముఖర్జీ

యష్ రాజ్ ఫిల్మ్స్ నిర్మాణంలో వచ్చిన 'మర్దానీ' ఫ్రాంచైజీ ఎంతగా విజయం సాధించిందో అందరికీ తెలిసిందే. ఈ పదేళ్లలో వచ్చిన రెండు సీజన్లకు ఆడియెన్స్‌కు మంచి ఆదరణ లభించింది. భారతదేశంలో అతిపెద్ద, ఏకైక మహిళా కాప్ ఫ్రాంచైజీగా మర్దానీ రికార్డులు క్రియేట్ చేసింది. ప్రస్తుతం మర్దానీ మూడో సీజన్‌కు సంబంధించిన అప్‌డేట్ వచ్చింది. మర్దానీ 3లోనూ రాణి ముఖర్జీ న్యాయం కోసం నిస్వార్థంగా పోరాడే డేర్‌డెవిల్ కాప్ శివానీ శివాజీ రాయ్ పాత్రను తిరిగి పోషించనున్నారు. మర్దానీ 3 విడుదల తేదీని ప్రకటించారు. మర్దానీ 3 వచ్చే ఏడాది ఫిబ్రవరి 27న రిలీజ్ కానుందిహోలీ పండుగ సందర్భంగా మర్దానీ 3ని రిలీజ్ చేయబోతున్నారు. మార్చి 4న వచ్చే హోలీ సందర్భంగా చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా మర్దానీ 3ని విడుదల చేయబోతూతోన్నారు. ఈ మేరకు రిలీజ్ చేసిన ఫస్ట్ లుక్ పోస్టర్ అందరినీ ఆకట్టుకుంటోంది.



## ఏప్రిల్ 25న 'హలో బేబీ'

ఇటీవల సోలో క్యారెక్టర్ తో సినిమాలు బాగానే వస్తున్నాయి. సోలో క్యారెక్టర్ తో హలో బేబీ సినిమా ఏప్రిల్ 25న థియేటర్స్ లో విడుదల కాబోతోంది. కాండ్రేగుల ఆదినారాయణ నిర్మాణంలో రామ్ గోపాల్ రత్నం దర్శకత్వంలో కావ్య కీర్తి సోలో క్యారెక్టర్ గా హలో బేబీ అనే సినిమా తెరకెక్కింది. ఒక్క క్యారెక్టర్ తో హ్యాకింగ్ కథ ఆధారంగా ఈ సినిమా తెరకెక్కింది. రమణ కె సినిమాటోగ్రఫీ అందించిన ఈ సినిమాకు సుకుమార్.పి సంగీతం అందించారు. సాయిరాం తాటిపల్లి ఈ సినిమాకు ఎడిటర్. సరికొత్త కాన్సెప్ట్ తో హలో బేబీ సినిమా ఏప్రిల్ 25న ప్రపంచవ్యాప్తంగా విడుదల కాబోతోంది. ఇటీవల విడుదలైన ఈ సినిమా మోషన్ పోస్టర్, సాంగ్స్, ట్రైలర్ కు మంచి స్పందన లభించింది. సినిమా కూడా ప్రేక్షకులను అలరిస్తుందని చిత్ర యూనిట్ సభ్యులు చెబుతున్నారు. తాజాగా హైదరాబాద్ లో జరిగిన పురస్కార్ నంది అవార్డ్స్ వేడుకల్లో హలో బేబీ సినిమాలో నటించిన కావ్య కీర్తి నటనకు గాను పురస్కార్ నంది అవార్డు దక్కింది. ఫిలిం చాంబర్ ఆఫ్ కామర్స్ చైర్మన్ రాజేంద్ర, మహర్షి రాఘవ.. పలువురు ప్రముఖుల చేతుల మీదుగా కీర్తి కావ్య ఈ అవార్డు అందుకుంది.

## 'తుడరుమ్' ఎమోషన్స్ అండ్ ఎంటర్‌టైన్‌మెంట్ రోలర్ కోస్టర్

మలయాళ సూపర్ స్టార్ మోహన్ లాల్ మోస్ట్ ఎవైటెడ్ మూవీ 'తుడరుమ్'. వెటరన్ హీరోయిన్ శోభన మోహన్ లాల్ కి జోడిగా నటించారు. తరుణ్ మూర్తి దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని ఎం. రంజిత్ నిర్మించారు. ఈ సినిమా తెలుగు వెర్షన్ థియేట్రికల్ ట్రైలర్‌ని రిలీజ్ చేశారు. ఎమోషన్స్ అండ్ ఎంటర్‌టైన్‌మెంట్ రోలర్ కోస్టర్ రైడ్‌గా ట్రైలర్ కట్టిపడేసింది. మోహన్ లాల్ ట్యాక్సీ డ్రైవర్‌గా ఫ్యామిలీ మ్యాన్‌గా కనిపించిన తీరు ఆకట్టుకుంది. ఓ కారు, ఫ్యామిలీ చుట్టూ ఆసక్తికరంగా నడిచిన ట్రైలర్ సినిమాపై కథపై చాలా క్యూరియాసిటీని పెంచింది. మోహన్ లాల్ నేచురల్ అండ్ ఇంటెన్స్ పెర్ఫార్మెన్స్ హైలెట్‌గా నిలిచింది. మోహన్ లాల్, శోభన అన్ స్క్రీన్ కెమిస్ట్రీ బ్యూటీఫుల్ గా వుంది. దర్శకుడు తరుణ్ మూర్తి కథని చాలా ఆసక్తికరంగా ప్రజెంట్ చేశాడు. జేక్స్ బిజోయ్ నేపథ్య సంగీతం ఎక్సయిటింగా వుంది. షాజీ కుమార్ సినిమాటోగ్రఫీ టాప్ క్లాస్ లో వుంది.



## 'అర్జున్ S/O వైజయంతి'

### జీవితంలో మంచి సినిమా చేశాననే తృప్తి



నందమూరి కళ్యాణ్ రామ్ ఎమోషనల్ బ్లాక్ బస్టర్ అర్జున్ S/O వైజయంతి. ఈ చిత్రంలో లేడీ సూపర్ స్టార్ విజయశాంతి పవర్ ఫుల్ పాత్రలో నటించారు. ప్రదీప్ చిలుకూరి దర్శకత్వం వహించి ఈ చిత్రాన్ని అశోక క్రియేషన్స్, ఎన్టీఆర్ ఆర్ట్స్ బ్యానర్లపై అశోక్ వర్ధన్ ముప్పా, సునీల్ బలుసు నిర్మించారు. ఏప్రిల్ 18న ప్రపంచ వ్యాప్తంగా గ్రాండ్ విడుదలైన ఈ మూవీ అన్ని వర్గాల ప్రేక్షకులని అలరించి బ్లాక్ బస్టర్ విజయాన్ని సాధించి సక్సెస్ ఫుల్‌గా రన్ అవుతోంది. ఈ సందర్భంగా విజయశాంతి విలేకరుల సమావేశంలో సినిమా విశేషాల్ని పంచుకున్నారు.

**అర్జున్ S/O వైజయంతి సక్సెస్‌ని ఎలా ఎంజాయ్ చేస్తున్నారు ?**

జీవితంలో మంచి సినిమా చేశామనే తృప్తి వుంది. కాప్, మదర్‌గా చాలా విరామం తర్వాత ఒక పవర్ ఫుల్ పాత్ర చేయ ఎడం జరిగింది. ప్రజలు రాములమ్మని విజయశాంతిని ఎలాంటి పాత్రలో చూడాలని అనుకున్నారో ఈ సినిమాతో అది ఫుల్ ఫిల్ అయ్యింది. ఇప్పుడు యాక్షన్ అనేది ఒకరకంగా నాకు ఛాలెంజ్. కాని నేను చేశాను. యాక్షన్ పెర్ఫార్మెన్స్ ని అందరూ అప్రిషియేట్ చేస్తున్నారు. అందరూ వారి పాత్రలని అద్భుతంగా చేశారు. అందుకే సినిమాకి అద్భుతమైన రిజల్ట్ వచ్చింది.

ఈ సినిమాతో తల్లితండ్రులు కొడుకుల బంధాన్ని వారికి ఇవ్వాల్సిన గౌరవాన్ని బలంగా చూపిండం జరిగింది. ఈ కథని దర్శకుడు పర్ఫెక్ట్‌గా హ్యాండిల్ చేశారు. మంచి సినిమా చేశామనే తృప్తి వందశాతం వుంది. చాలా మహిళలు ఫోన్ చేసి సినిమా అద్భుతంగా వుంది, మదర్ అండ్ సన్ ఎమోషన్ కట్టిపడేసిందని చెబుతుంటే చాలా ఆనందంగా అనిపించింది. పరీక్షల వలన కొందరు చూడలేకపోయారని నాకున్న సమాచారం. రేపటి నుంచి అందరం వెళ్తామని చెబుతున్నారు. రేపటి నుంచి ప్రేక్షకాదరణ ఇంకా అద్భుతంగా వుండబోతోంది.

**అఫ్ స్క్రీన్‌లో కూడా కళ్యాణ్ రామ్, మీకు మధ్య మదర్ అండ్ సన్ ఎమోషన్ కనిపించింది?**

కళ్యాణ్ బాబు చాలా మంచోడు. సినిమాలో మాకు మంచి బాండ్ ఏర్పడింది. ఇది చాలా అరుదుగా జరుగుతుంది. తనకి నాపై చాలా ఆప్యాయత. గత జన్మలో తను నాకు బిడ్డ ఏమో నాకు తెలీదు. ఈ సినిమాకి అన్నీ అద్భుతంగా కుదిరాయి.

**చాలామంది రీఎంట్రీ ఇస్తున్నారు? కానీ మీకోసమే రాసుకుంటున్న క్యారెక్టర్స్ రావడం ఎలా అనిపిస్తుంది?**

బిగినింగ్ నుంచి నా ట్రాకే సపరేటు. ప్రతిఘటన, నేటి భారతం, కర్తవ్యం, ఒసేయ్ రాములమ్మ, మొండి మొగుడు పెంకి పెళ్ళాం.. ఇలా ఎన్నో వైవిధ్యమైన చిత్రాలు చేశాను. ఇన్ని రకాల పాత్రలు చేయడం నాకు కుదిరింది. ఇది గాడ్ గిఫ్ట్ అని భావిస్తాను. ఈ సినిమా కథ కూడా రాసుకున్నప్పుడు నా పాత్ర ఇలా ఉండాలని ముందే డిజైన్ చేసుకున్నారు డైరెక్టర్. పోలీస్ పాత్రలకు నేనైతే బాగుంటుందని ప్రజలు కూడా బలంగా ఫిక్స్ అయిపోయారు. నేను చేస్తే బాగుంటుందని డైరెక్టర్ ఆ రకంగా పాత్రని మలిచారు. ఇన్నాళ్లు ప్రజలు ఎంతో గొప్పగా మమ్మల్ని ఆదరించారు. దీవించారు. నా కెరీర్ బిగినింగ్ నుంచి ఒక డెడికేషన్ క్రమశిక్షణతో వర్క్ చేయడం అలవర్చుకున్నాను. నిరంతరం ఏదో కొత్తదనం ఇవ్వడానికి ప్రయత్నించాను. ప్రజలు ఆశీర్వదించి సింహాసనం పై కూర్చోబెట్టారు. ప్రతిఘటన తర్వాత లేడీస్ సూపర్ స్టార్ అనే ట్యాగ్ ప్రజల నుంచే వచ్చింది. అలాగే లేడి జాకీ చాన్ పిలిచారు. ఇదంతా ప్రజల ప్రేమ.

**ఈ సినిమాలో ఇంట్రడక్షన్ బురద యాక్షన్ సీక్వెన్స్‌కి చాలా మంచి అప్లోజ్ వచ్చింది.. అది చెప్పినప్పుడు ఎలా అనిపించింది?**

అది చాలా చలికాలంలో తీసిన సీక్వెన్స్. చలికి వణికిపోయాను. ఆ సీక్వెన్స్‌ని నైట్‌లో తీశారు. చాలా చాలెంజింగ్‌గా అనిపించింది. ప్రజల నుంచి ఆ సీక్వెన్స్‌కి మంచి అప్లోజ్ రావడం ఆనందంగా ఉంది. ఈ సినిమా కోసం ఏడాది పాటు డైట్ పాటించాను.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044